సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
visit us @ https://www.suryaepaper.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం | 30 జనవరి 2026 విజయవాడ్

సంపుటి 19 | సంచిక 100
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర ఋతువు, మాఘ మాసం శుక్ల పక్షం ద్వాదశి ఉ.9.52, ఆరుద్ర తె.3.04, వర్జ్యం మ.12.25 నుంచి 1.55 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.46 నుంచి 9.30 వరకు తిరిగి మ.12.25 నుంచి 1.09 వరకు

## వికసిత భారత్ దిశగా
# చారిత్రక అడుగు..



- ఇప్పటికే ప్రభుత్వం రోడ్ మ్యాప్ ఆవిష్కరణ
- దేశ ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించేలా ఈ సమావేశాలు సాగాలి
- రాబోయే 25 ఏళ్ల అభివృద్ధికి బలమైన పునాది
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ఒక ఆశాకిరణం కానుంది
- సంస్కరణల వేగం ఏమాత్రం తగ్గకుండా 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' పరుగులు
- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో ప్రధాని మోడీ

ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా చేసిన ప్రసంగం.. భారతదేశం 2047 నాటికి 'వికసిత భారత్'గా ఎదగడానికి అవసరమైన రోడ్ మ్యాప్‌ను ఆవిష్కరించింది.

6 లో

## 'దాదా'కు కన్నీటి వీడ్కోలు

- అశ్రునయనాల మధ్య అజిత్ పవార్ అంత్యక్రియలు
- ప్రభుత్వ లాంఛనాలతో అజిత్‌కు అంతిమ సంస్కారాలు
- వేలాది మంది మధ్య మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి
- అంత్యక్రియలకు హాజరైన కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ
- ఏపీ నుంచి విద్య, ఐటి మంత్రి నారా లోకేష్ హాజరు
- ప్రజలతో కిక్కిరిసి పోయిన విద్యా ప్రతిష్టాన్ పరిసరాలు



6 లో



6 లో

## 'సమాజాన్ని చీల్చే ప్రమాదం'

- యుజిసి కొత్త నిబంధనలపై సుప్రీంకోర్టు స్టే
- కొత్త నిబంధనలపై సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు తదుపరి ఆదేశాలు వచ్చే వరకు కొత్త నిబంధనలను నిలిపివేయాలి



5 లో

## భారీ నష్టాల్లో సూచీలు

- కేంద్ర బడ్జెట్‌కు ముందు మార్కెట్ పతనం
- కనిష్ట స్థాయికి పడిపోయిన రూపాయి విలువ
- బడ్జెట్ సమయంలోనైనా బలపడుతుందా

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## రవాణా వ్యయం తగ్గించేలా
# రహదారి ప్రాజెక్టులు

- 2027 నాటికి బెంగుళూరు-విజయవాడ ఎకనామిక్ కారిడార్
- 2029 నాటికి రూ.1.4 లక్షల కోట్ల ఎన్హెచ్ పనులు పూర్తి లక్ష్యం
- ఓడరేవు లు, ముఖ్యమైన ప్రాంతాలను అనుసంధానిస్తూ రోడ్ల నిర్మాణం
- రాష్ట్రం లో జాతీయ రహదారు లు, ఆర్ అండ్ బీశాఖ పై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



2 లో

*:రాష్ట్రంలో ప్రస్తుతం చేపట్టిన రూ.1.40 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులు 2029 నాటికి పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారుల సంస్థ, కేంద్ర ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖ చేపట్టిన వివిధ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా కార్యాచరణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. క్యాంపు కార్యాలయంలో గురువారం జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారి ప్రాజెక్టులపై సీఎం సమీక్ష నిర్వహించారు.*

## ట్రాన్స్‌కో ప్రాజెక్టుల
# వేగం పెంచాలి

- రూ.6 వేల కోట్ల పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలి
- వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ లక్ష్యం
- ఏప్రిల్‌లో మరో 6 సబ్ స్టేషన్‌లు పూర్తి
- సచివాలయంలో ట్రాన్స్‌కో అధికారులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమీక్ష



2 లో

*రాష్ట్రంలో విద్యుత్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ట్రాన్స్మిషన్ రంగంలో ఉన్న లోపాలను సరిదిద్దుతూ, ఆధునిక మౌలిక సదుపాయాల నిర్మాణానికి ట్రాన్స్కో ప్రాజెక్టులు వేగం పుంజుకున్నాయి. రూ.6 వేల కోట్ల వ్యయంతో అమలవుతున్న ఈ ప్రాజెక్టులు రాష్ట్ర విద్యుత్ భవిష్యత్తును కొత్త దిశగా తీసుకెళు తున్నాయి. సచివాలయంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నిర్వహించిన ట్రాన్స్కో సమీక్ష సమావేశం ఈ రంగానికి కీలక మైలురాయిగా నిలిచింది.*

## అంతా ఇంతే!




మన కోసమా, మనం వేసే ఓట్ల కోసమా మావా!

## 'మేమంతా ఒక్కటే'

- రాహుల్, ఖర్గేలతో శశి థరూర్ భేటీ సక్సెస్
- గంటకు పైగా సాగిన సమావేశం
- సీఎం రేసులో లేనని థరూర్ స్పష్టీకరణ
- కొచ్చి సభలో అవమానం, కేరళ పాలిటిక్స్‌పై చర్చ



6 లో

గత కొద్ది రోజులుగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై, ముఖ్యంగా అగ్రనేత రాహుల్ గాంధీ తీరుపై అసంతృప్తితో ఉన్నారనే వార్తల మధ్య సీనియర్ నేత, ఎంపీ శశి థరూర్ ఎట్టకేలకు స్పందించారు.

## ఏపీ గురించి తెలియని
# వైసీపీ అధినేత

- సీఎం చంద్రబాబు నాయకత్వంలో అన్ని రంగాలు అభివృద్ధి
- ప్రపంచ స్థాయిలో ఉండేలా అమరావతి నిర్మాణం జరుగుతోంది
- జగన్‌పై టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్ర విమర్శలు



3 లో

ఏపీలో జగన్ పాలనను తిరస్కరించి ప్రజలు బుద్ధి చెప్పారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. గత ఐదేళ్లలో తిరుమలను ఆదాయంగా మార్చి రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీశారని ఎంపీ ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు.

## పామ్ ఆయిల్ రైతులకు
# లాభదాయక ధరలు

- ఆ దిశగా కూటమి ప్రభుత్వ చర్యలు తీసుకుంటోంది
- 24 జిల్లాలు, 371 మండలాల్లో విస్తరణ
- ధరల నిర్ధారణ కమిటీ సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు



2 లో

పామ్ ఆయిల్ సాగు చేస్తున్న రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా వడ్డేశ్వరంలో ఏర్పాటు చేసిన ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ సంచాలక కార్యాలయ నూతన భవనాన్ని గురువారం మంత్రి ప్రారంభించారు. ఈ కార్యాలయ ప్రారంభంతో ఉద్యాన శాఖ పరిపాలనా కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా మారి, రైతులకు మెరుగైన సేవలు అందుతాయని మంత్రి తెలిపారు.

# రవాణా వ్యయం తగ్గించేలా రాష్ట్రంలో రహదారి ప్రాజెక్టులు



● 2027 నాటికి బెంగుళూరు- విజయవాడ ఎకనామిక్ కారిడార్
● ఏపీలో 2029 నాటికి రూ.1.4 లక్షల కోట్ల ఎన్హెచ్ పనులు పూర్తి లక్ష్యం ● ఓడరేవు లు, ముఖ్యమైన ప్రాంతాలను అనుసంధానిస్తూ రోడ్ల నిర్మాణం ● రాష్ట్రం లో జాతీయ రహదారు లు, ఆర్ అండ్ బీశాఖ పై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

అమరావతి, జనవరి 29:రాష్ట్రంలో ప్రస్తుతం చేపట్టిన రూ.1.40 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులు 2029 నాటికి పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారుల సంస్థ, కేంద్ర ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖ చేపట్టిన వివిధ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా కార్యాచరణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. క్యాంపు కార్యాలయంలో గురువారం జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారి ప్రాజెక్టులపై సీఎం సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారుల నెట్వర్క్ విస్తరణ, రాష్ట్ర రహదారులు, రోడ్ డెన్సిటీ పెంపు, ప్రస్తుతం ఏపీలో చేపట్టిన ఎన్హెచ్ ప్రాజెక్టుల పురోగతి, కొత్త రహదారుల నిర్మాణం తదితర అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. సరుకు రవాణా వ్యయాన్ని గణనీయంగా తగ్గించటమే లక్ష్యంగా రాష్ట్రంలో రహదారి ప్రాజెక్టులు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. శ్రీకాకుళం జిల్లాలోని మూలపేట, విశాఖ, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం ఓడరేవులను ఈ జాతీయ రహదారులతో అనుసంధానించాలని సూచనలు జారీ చేశారు. ఈ పోర్టులకు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా సరుకు రవాణా చేసేలా హింటర్ ల్యాండ్ను కనెక్టు చేసేలా రోడ్లు నిర్మించాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టులను పూర్తి చేసే విషయంలో దేశంలోనే ఏపీ బెంచ్ మార్క్ గా ఉండాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం రెండు లేన్లుగా ఉన్న జాతీయ రహదారులను 4 లేన్లుగా, 6 లేన్లుగా మార్చేందుకు ప్రణాళికలు చేపట్టాలని సీఎం సూచించారు. ప్రస్తుతం రూ.42,194 కోట్ల విలువైన జాతీయ రహదారుల నిర్మాణం పురోగతిలో ఉన్నాయని వచ్చే ఏడాది డిసెంబరు నాటికి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాజధాని అమరావతిని అనుసంధానించే బెంగుళూరు-కడప- విజయవాడ ఎకనామిక్ కారిడార్ పనులు 2027 కల్లా పూర్తి కావాలని సూచించారు. ఖరగ్ పూర్- అమరావతి గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ వే కూడా త్వరలోనే డీపీఆర్ లు సిద్ధం చేయాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి అయితే ప్రజలకు తక్షణం ప్రయోజనం కలుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాల్సిన వివిధ రోడ్డు ప్రాజెక్టులకు కూడా అనుమతులు తీసుకుని వేగంగా పనులు చేపట్టాలని సూచించారు. కేంద్రానికి ఇవ్వాల్సిన ప్రతిపాదనల్ని కూడా తక్షణమే సమర్పించాలని స్పష్టం చేశారు. మహారాష్ట్రలోని నాగ్ పూర్ నుంచి విజయవాడ మీదుగా మచిలీపట్నం, రాయపూర్- అమరావతి, మూలపేట పోర్టు జగదల్ పూర్, రాయపూర్లను కూడా అనుసంధానించేలా రహదారుల నిర్మాణం జరగాలని సీఎం నిర్దేశించారు. లిరాష్ట్రంలో రహదారి నెట్వర్క్ విస్తరణలి ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న రహదారి నెట్వర్క్ ను మరింత విస్తరించేలా ప్రణాళికలు చేయాలని ముఖ్యమంత్రి రహదారులు భవనాల శాఖను ఆదేశించారు. రూ.2500 కోట్లతో 6,054 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం చేపట్టేందుకు కార్యాచరణ చేపట్టామని అధికారులు తెలిపారు. ఆధునిక టెక్నాలజీ ద్వారా రహదారుల నిర్మాణం కోసం ప్రయత్నాలు చేస్తున్నట్టు వివరించారు. డేనిష్ ఫైబర్, వేస్ట్ ప్లాస్టిక్ బిటుమిన్, తిరుపతి ఐఐటీ రూపొందించిన నానో కాంక్రీట్ టెక్నాలజీ ద్వారా ప్రయోగాత్మకంగా రోడ్లను వేస్తున్నామని తెలిపారు. 45 వేల కిలోమీటర్ల రాష్ట్ర, జిల్లా రహదారుల్లో ఎక్కడా గుంతలు లేకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. రహదారుల నిర్వహణకు అవసరమైన నిధులను సమకూర్చుకోవాలని సూచించారు. రామ్స్ టెక్నాలజీ ద్వారా రోడ్ల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

# కల్తీకి కేరాఫ్ అడ్రస్ జగన్

● తిరుపతి లడ్డూ కల్తీ జరిగిందని తేల్చిన సుప్రీంకోర్టు సిట్ ● పామాయిల్, ఇతర కెమికల్స్ వాడినట్లు తేల్చిన సిట్
● చేసిన తప్పు కప్పిపుచ్చుకోడానికి జగన్ బ్యాచ్ బుకాయింపు ● మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గానికి 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ● నేతన్నలకు ఆర్థిక భరోసా కల్పనే కూటమి లక్ష్యం
● రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత మండిపాటు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి నేతన్నలకు ఎన్నికల్లో ఇచ్చిన మరో కీలక హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పిందని, ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఉచిత విద్యుత్ పథకం అమలు చేయనున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లను ఉచితంగా అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ పథకం అమలులో భాగంగా ఏడాదికి రూ.85 కోట్ల మేర ప్రభుత్వ ఖజానాపై భారం పడనున్నట్లు తెలిపారు. తిరుపతి లడ్డూ కల్తీ జరిగిందని సుప్రీం కోర్టు సిట్ తేల్చిందని, ఆ తప్పులను కప్పిపుచ్చుకోడానికి జగన్ బ్యాక్ బుకాయిస్తోందని మండిపడ్డారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆనాడు అన్న ఎన్టీఆర్, నేడు సీఎం చంద్రబాబునాయుడు నేతలన్నలకు అండగా ఉంటున్నారన్నారు. 2014-19 టీడీపీ పాలన నేతన్నలకు స్వర్ణయుగమన్నారు. గత ఎన్నికలకు ముందు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, కూటమి ప్రభుత్వం హామీలను నెరవేర్చుతోందన్నారు. దీనిలో భాగంగా నేతన్నలకు ఇచ్చిన కీలక హామీ ఉచిత విద్యుత్ పథకం అమలుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వచ్చే ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఈ పథకం అమలు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. మగ్గం కలిగిన నేతన్నలకు 200 యూనిట్లు, మరమగ్గం ఉన్న చేనేతలకు 500 యూనిట్లు ఉచితంగా అందజేయనున్నామన్నారు. మగ్గం కలిగిన 93 వేల కుటుంబాలు, మర మగ్గాలు వాడుతున్న 10,534 కుటుంబాలు మొత్తం 1,03,534 కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకంతో లబ్ది కలుగనుందన్నారు. ఈ పథకం అమలుతో ప్రభుత్వంపై ఏడాదికి రూ.85 కోట్లకుపైగా భారం పడనున్నట్లు వెల్లడించారు. మగ్గం వాడే నేతన్నకు నెలకు రూ.720లు, ఏడాదికి రూ.8,640లు ఆదా కానున్నట్లు తెలిపారు. మర మగ్గం లబ్దిదారులకు నెలకు రూ.1800లు, ఏడాదికి రూ.21,600లు ఆర్థికంగా లబ్ధికలుగుతున్నట్లు వెల్లడించారు.

నేతన్నలకు ఆర్థిక భరోసా రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని, ఆర్థిక భరోసా కలిగించేలా నిర్ణయాలు తీసుకుంటున్నామని మంత్రి సవిత తెలిపారు. ఇందులో భాగంగా అధికారంలోకి రాగానే 50 ఏళ్ల నిండిన నేతన్నలకు నాలువేల రూపాయల పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. ఇలా రాష్ట్రంలో 87,280 మందికి నేతన్నలకు పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెన్షన్లు పెంచడం వల్ల నేతన్నకు నెలకు రూ.1000 చొప్పున్న ఏడాదికి రూ.12 వేల మేర ఆర్థిక లబ్ధి కలుగుతోందన్నారు. గడిచిన రెండు నెలల్లో ఆప్కో ద్వారా చేనేత సహకార సంఘాలకు రూ.7 కోట్ల మేర బకాయిలు చెల్లించామన్నారు. ఈ ఏడాది మొదటి విడత థ్రిఫ్ట్ ఫండ్ నిధుల్లో భాగంగా రూ.1.67 కోట్లు మంజూరు చేశామన్నారు. ఎన్ హెచ్డీసీ ద్వారా నూలుపై 15 శాతం రాయితీ అందజేస్తున్నామన్నారు. నేతన్నలకు ఇచ్చే ప్రాసెసింగ్ ఛార్జీలు పెంచామని మంత్రి సవిత వెల్లడించారు.

నేతన్నలకు గౌరవప్రదమైన జీవనమే లక్ష్యం నేతన్నలకు 365 రోజుల పాటు ఉపాధి కల్పనలో భాగంగా కీలక ఒప్పందాలు చేసుకుంటున్నట్లు మంత్రి సవిత తెలిపారు. కో ఆప్టెక్స్, టాటా తనేరియా, బిర్లా ఆద్యం సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నామన్నారు. ఆప్కోలో రెడీ మేడ్ దుస్తుల అమ్మకాలతో నేతన్నలకు పెరిగిన ఉపాధి పెరిగిదన్నారు. ఈ కామర్స్ లో ద్వారా చేనేత వస్త్రాలను విక్రయిస్తున్నామన్నారు. విశాఖలో 5 ఎకరాల్లో రూ.172 కోట్లతో యూనిటీ మాల్ నిర్మిస్తున్నామన్నారు. ఎమ్మిగనూరు, రాయదుర్గం, మైలవరం, పామిడిలోనూ టెక్స్ టైల్స్ పార్కులు, మంగళగిరిలో మెగా టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు చేయనున్నామన్నారు. ధర్మవరంలో రూ.30 కోట్లతో మెగా క్లస్టర్ నిర్మిస్తున్నామన్నారు. పిఠాపురంలో మెగా క్లస్టర్ నిర్మాణానికి చర్యలు ప్రారంభించామన్నారు. రాష్ట్రంలో రూ.10.44 కోట్లతో 10 మినీ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అందించిన ప్రోత్సాహంతో ఏపీ చేనేత రంగం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. జాతీయ స్థాయిలో ప్రకటించిన ఓడీ ఓపీ అవార్డుల్లో రాష్ట్రానికి తొమ్మిది అవార్డులొస్తే, వాటిలో నాలుగు అవార్డులు చేనేత ఉత్పత్తులకే వచ్చాయన్నారు. రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలకు గాను జాతీయ స్థాయిలో ఒక బంగారు పతకం లభించిందన్నారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు.

కల్తీకి కేరాఫ్ అడ్రాస్ జగన్ వెంకన్న ఆస్తుల కొట్టేయన్న కుట్రతో పవిత్రమైన లడ్డూ ప్రసాదాన్ని జగన్ కల్తీ చేయించారని మంత్రి సవిత మండిపడ్డారు. తిరుపతి లడ్డూ కల్తీ జరిగిందని సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన సిట్ స్పష్టంచేసిందన్నారు. పామాయిల్, ఇతర కెమికల్స్ తో తిరుపతి లడ్డూ కల్తీ జరిగిందని, నెయ్యిలేదని సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన సిట్ స్పష్టం చేసిందన్నారు. జంతుకొవ్వు లేదు కదా...అని చేసిన తప్పు కప్పిపుచ్చుకోడానికి వైసీపీ బ్యాచ్ బుకాయిస్తోందన్నారు. తిరుపతి లడ్డూ కల్తీ జరగడం వాస్తవమన్నారు. మద్యం కల్తీ చేయడమే కాకుండా చివరికి వెంకన్న ప్రసాదాన్ని సైతం కల్తీ చేశారని మండిపడ్డారు. కల్తీకి కేరాఫ్ అడ్రాస్ జగన్ అని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.తిరుపతి లడ్డూ కల్తీ విషయంలో చట్టం తనపని తానుచేసుకుపోతుందని మంత్రి సవిత నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య ఆర్పీ సిసోడియా పాల్గొన్నారు.

# పామ్ ఆయిల్ రైతులకు లాభదాయక ధరలు



● ఆ దిశగా కూటమి ప్రభుత్వ చర్యలు తీసుకుంటోంది ● 24 జిల్లాలు, 371 మండలాల్లో విస్తరణ
● ధరల నిర్ధారణ కమిటీ సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు హామీ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి పామ్ ఆయిల్ సాగు చేస్తున్న రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా వడ్డేశ్వరంలో ఏర్పాటు చేసిన ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ సంచాలక కార్యాలయ నూతన భవనాన్ని గురువారం మంత్రి ప్రారంభించారు. ఈ కార్యాలయ ప్రారంభంతో ఉద్యాన శాఖ పరిపాలనా కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా మారి, రైతులకు మెరుగైన సేవలు అందుతాయని మంత్రి తెలిపారు. అనంతరం 2025--26 నూనె సంవత్సరానికి సంబంధించిన పామ్ ఆయిల్ గెలల ధరను నిర్ణయించే ధరల నిర్ధారణ కమిటీ సమావేశాన్ని మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులకు న్యాయం జరిగే విధంగా లాభదాయక ధరలు నిర్ణయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఆయిల్ శాతం, గెలల నుండి నూనె లభ్యత శాతం, పామ్ గింజల రికవరీ వంటి కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆయిల్ పామ్ విస్తీర్ణం, ఉత్పత్తి, ఉత్పాదకతలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు ఒక లక్ష తొంభై ఏడు వేల మంది రైతులు రెండు లక్షల నలభై తొమ్మిది వేల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు చేస్తుండగా, ఇది ఇరవై నాలుగు జిల్లాలు, మూడు వందల డెబ్బై ఒక మండలాలకు విస్తరించి ఉందన్నారు. హెక్టారుకు సగటున పంతొమ్మిది పాయింట్ ఎనభై ఒక టన్నుల దిగుబడితో రైతులకు మంచి ఆదాయం లభిస్తోందని చెప్పారు.ఆయిల్ పామ్ చట్టం--1993, నియమాలు--2008 ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ కర్మాగార ప్రాంతాల కేటాయింపు, నాణ్యమైన మొక్కల సరఫరా, సాంకేతిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఇరవై నాలుగు సంస్థలు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తుండగా, పదిహేను ప్రాసెసింగ్ కేంద్రాలు గంటకు ఏడు వందల ముప్పై ఆరు టన్నుల క్రషింగ్ సామర్థ్యంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఇండోనేషియా, మలేషియా, కోస్టారికా వంటి దేశాల నుంచి దిగుమతి చేసిన నాణ్యమైన విత్తన మొలకలతో పాటు దేశవాళీ రకాల మొక్కలను రైతులకు అందిస్తున్నామని, ముప్పై నర్సరీలు, మూడు విత్తన తోటల అభివృద్ధితో భవిష్యత్ అవసరాలకు సిద్ధంగా ఉన్నామని మంత్రి వివరించారు.2024--25 నూనె సంవత్సరానికి గాను పంతొమ్మిది పాయింట్ నలభై రెండు శాతం ఆయిల్ లభ్యత అమలు చేయడంతో టన్నుకు సగటున పందొమ్మిది వేల ఐదు వందల డెబ్బై తొమ్మిది రూపాయల ధర లభించిందని, ఇది గత పదేళ్లలోనే అత్యధికమని తెలిపారు. దీంతో రైతుల్లో నమ్మకం మరింత పెరిగిందన్నారు. 2025--26 సంవత్సరంలో ఇరవై నాలుగు వేల ఐదు వందల ముప్పై ఐదు హెక్టార్లలో కొత్త తోటల విస్తరణ సాధించామని, ఇప్పటివరకు నూట ఎనభై ఒక కోట్ల ఇరవై ఎనిమిది లక్షల రూపాయలను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేశామని మంత్రి వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ నూనె గింజల మిషన్ ద్వారా ఉచిత మొక్కలు, సాగు ప్రోత్సాహకాలు, అంతర పంటలకు సహాయం, బిందు సేద్యం పరికరాలపై రాయితీలు అందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వ దూరదృష్టి నిర్ణయాలతో ఆయిల్ పామ్ రాష్ట్ర రైతులకు స్థిరమైన, లాభదాయక ఆదాయ పంటగా మారుతోందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్, ఉద్యాన శాఖ సంచాలకులు శ్రీనివాసులు, ఉద్యాన అదనపు సంచాలకులు, ఆయిల్ పామ్ అభివృద్ధి సంస్థ ఉన్నతాధికారులు, రైతులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత అవసరం

● ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి
● ఫ్రెండ్లీ టీచింగ్ విధానం పాటించాలి
● కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా 100% ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేయాలి ● ఖాళీగా ఉన్న కేర్ టేకర్ పోస్టులు త్వరలో భర్తీ ● మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

అమరావతి, జనవరి 29 :లి విద్యతో పాటు విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఇటీవల డీఎస్సీ ద్వారా నూతనంగా డా.బి. ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో నియమితులైన టిజిటి, పిఈటీలకు శిక్షణ కార్యక్రమం గురువారం నాడు గుంటూరు ఆచార్య నాగార్జున వర్సిటీలో నిర్వహించారు. (ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ), ౹ూౌ=ఖూ (సోషల్ యాక్టివిటీస్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ) మరియు రికెట్ ఇండియా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో డెటాల్ బనేగా స్వచ్ఛ ఇండియా కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతపై నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి డిఎస్ బీవీ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.....అన్ని పాఠశాలల్లో ముస్తాబు కార్యక్రమం తప్పనిసరిగా అమలు చేయాలి. విద్యతో పాటు విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఫ్రెండ్లీ టీచింగ్ విధానాన్ని పాటించాలి, ఉపాధ్యాయులు విద్యార్థులకు తల్లిదండ్రుల్లా ప్రేమను పంచాలి. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా 100% ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేయాలి. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న కేర్ టేకర్ పోస్టులు త్వరలో భర్తీ చేస్తాం. విద్యార్థుల భద్రత, రక్షణ కోసం రూ.14 కోట్లతో గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. గురుకులాలు, సంక్షేమ వసతి గ్రహాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్నించేందుకు వంట మనుషులకు శిక్షణ ఇస్తున్నాం, సురక్షితం మంచి నీరు అందించేందుకు ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేశాం. అంబేద్కర్ గురుకులాల్లో ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు 10 కి పెంచాం. గతేఏడాది ఐఐటీ, నీట్ లో సీటు సాధించిన 57 మంది విద్యార్థులకు ప్రోత్సాహంగా ఒక్కరికి రూ.1 లక్ష అందజేశాం. విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. ఢిల్లీ సెంట్రల్ యూనివర్సిటీ ఎంట్రన్స్ ఎగ్జామ్ కూడా విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నాం.

# మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

● ప్రత్యేక మహిళా పారిశ్రామిక ఉద్యానవనం ఏర్పాటు
● పెట్టుబడిదారులకు పూర్తి సహకారం
రాష్ట్ర మంత్రి టి.జి. భరత్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ తెలిపారు. ముఖ్యంగా మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ కార్యాలయంలో మంత్రి టి.జి. భరత్ సమక్షంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధి మండలి మరియు భారత వాణిజ్య పరిశ్రమల సమాఖ్య మహిళా విభాగం మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ఉపాధ్యక్షుడు మరియు నిర్వహణాధికారి ఎం. అభిషిక్త్ కిషోర్ పాల్గొన్నారు. భారత వాణిజ్య పరిశ్రమల సమాఖ్య మహిళా విభాగం తరపున జాతీయ అధ్యక్షురాలు పూనమ్ శర్మ, జాతీయ పాలక మండలి సభ్యులు ఉజ్వల సింఘానియా, మౌర్య బోడా, విజయవాడ మహిళా విభాగం అధ్యక్షురాలు అమృత కుమార్, ఉపాధ్యక్షురాలు సుప్రియ మల్లినేని ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి. భరత్ మాట్లాడుతూ, రాష్ట్రంలో పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించడంతో పెట్టుబడిదారులు ముందుకు వస్తున్నారని చెప్పారు. మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల విధానం ప్రకారం ముప్పై ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యేక మహిళా వ్యవస్థాపకుల పారిశ్రామిక ఉద్యానవనం ఏర్పాటు చేయనున్నారు. ఈ ఉద్యానవనాన్ని మహిళా వ్యవస్థాపకుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయనున్నారు.

దీని వల్ల మహిళలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు విస్తరించడంతో పాటు ఆర్థిక స్వావలంబన సాధించే అవకాశాలు పెరుగుతాయని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చిన "ఒక కుటుంబం -- ఒక వ్యవస్థాపకుడు" అనే లక్ష్యానికి అనుగుణంగా మహిళలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ అన్ని చట్టబద్ధమైన అనుమతులు, మౌలిక వసతుల కల్పన, విధాన స్థాయి సహకారాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి. భరత్ మాట్లాడుతూ, రాష్ట్రంలో పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించడంతో పెట్టుబడిదారులు ముందుకు వస్తున్నారని చెప్పారు.మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ కార్యాలయంలో మంత్రి టి.జి. భరత్ సమక్షంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధి మండలి మరియు భారత వాణిజ్య పరిశ్రమల సమాఖ్య మహిళా విభాగం మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల విధానం ప్రకారం ముప్పై ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యేక మహిళా వ్యవస్థాపకుల పారిశ్రామిక ఉద్యానవనం ఏర్పాటు చేయనున్నారు. భూ కేటాయింపులు, ప్రోత్సాహకాలు తదితర ప్రయోజనాలు ప్రభుత్వ విధానాల ప్రకారం సంబంధిత శాఖల ద్వారా అందించనున్నట్లు వెల్లడించారు. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో ఒకటి చొప్పున నూట డెబ్బై ఐదు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఉద్యానవనాలు అభివృద్ధి చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ప్రణాళికకు ఈ మహిళా పారిశ్రామిక ఉద్యానవనం మరింత బలం చేకూరుస్తుందని అధికారులు తెలిపారు.




ప్రభుత్వ గ్రంథాలయాలకు

## రూ.1.40 కోట్ల విలువైన పుస్తకాలు

ముందుకొచ్చిన ఎమెస్కో విజయకుమార్...అభినందించిన సీఎం చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రాష్ట్రంలోని ప్రభుత్వ గ్రంథాలయాలకు రూ.1.40 కోట్ల విలువైన ప్రచురణలను అందించేందుకు ఎమెస్కో సంస్థ ముందుకొచ్చింది. ఎమెస్కో విజయకుమార్ సచివాలయంలో బుధవారం సీఎం చంద్రబాబును కలిసి ఈ విషయాన్ని తెలియజేశారు. రాష్ట్రంలోని గ్రంథాలయాలకు రూ.1.40 కోట్ల విలువైన ప్రచురణలను విరాళంగా అందించేందుకు తమ సంస్థ పాలక మండలి నిర్ణయం తీసుకున్నట్లు విజయకుమార్ తెలిపారు. ఈమేరకు పుస్తకాల జాబితాను సీఎంకు అందించిన విజయకుమార్...గ్రంథాలయాలకు ప్రచురణలు చేరేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసేలా ఆ సంస్థను ఆదేశించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమెస్కో విజయకుమార్ను సీఎం చంద్రబాబు అభినందించారు. గ్రంథాలయాలు సమాజంలో జ్ఞాన విస్తరణకు కీలక పాత్ర పోషిస్తున్నాయని, పుస్తకాలు పంచడం అంటే జ్ఞానాన్ని పంచినట్లేనని అన్నారు. ప్రచురణల వితరణ ద్వారా విద్యార్థులు, ప్రజలకు మేలు జరుగుతుందని సీఎం అన్నారు.

## అజిత్ పవార్ అంత్యక్రియల్లో నారా లోకేశ్

● బారామతిలో అజిత్ పవార్ అంత్యక్రియలు
● నివాళి అర్పించిన నారా లోకేశ్
● అంత్యక్రియలకు హాజరైన అనగాని, కృష్ణదేవరాయలు, మాగుంట



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ భౌతికకాయాన్ని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేశ్ సందర్శించి నివాళులు అర్పించారు. బారామతిలో నిర్వహించిన అజిత్ పవార్ అంత్యక్రియల్లో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. దివంగత అజిత్ పవార్ కు నివాళులర్పించిన వారిలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీనేత లావు కృష్ణదేవరాయలు, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ఉన్నారు.మరోవైపు అజిత్ పవార్ అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించారు. అంత్యక్రియలకు కేంద్రమంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ హాజరయ్యారు. మహారాష్ట్ర సీఎం, డిప్యూటీ సీఎంతో పాటు రాష్ట్ర మంత్రులు, ఇతర పార్టీలకు చెందిన కీలక నేతలు కూడా హాజరయ్యారు.

## ట్రాన్స్కో ప్రాజెక్టుల వేగం పెంచాలి

● రూ.6 వేల కోట్ల పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలి
● సచివాలయంలో ట్రాన్స్కో అధికారులతో సమీక్ష
● వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ లక్ష్యం ● ఏప్రిల్లో మరో 6 సబ్ స్టేషన్లు పూర్తి
● రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి రాష్ట్రంలో విద్యుత్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ట్రాన్స్మిషన్ రంగంలో ఉన్న లోపాలను సరిదిద్దుతూ, ఆధునిక మౌలిక సదుపాయాల నిర్మాణానికి ట్రాన్స్కో ప్రాజెక్టులు వేగం పుంజుకున్నాయి. రూ.6 వేల కోట్ల వ్యయంతో అమలవుతున్న ఈ ప్రాజెక్టులు రాష్ట్ర విద్యుత్ భవిష్యత్తును కొత్త దిశగా తీసుకెళ్తున్నాయి. సచివాలయంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నిర్వహించిన ట్రాన్స్కో సమీక్ష సమావేశం ఈ రంగానికి కీలక మైలురాయిగా నిలిచింది. ముఖ్య కార్యదర్శి విజయానంద్, ట్రాన్స్కో జేఎండీ సూర్యసాయి ప్రవీణ్ చంద్తో పాటు ఉన్నతాధికారులు సమావేశానికి హాజరై రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టుల పురోగతిపై వివరాలు అందించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం ట్రాన్స్కో ఆధ్వర్యంలో సుమారు రూ.6 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు అమలులో ఉన్నాయి. ఇవి పూర్తయ్యితే ట్రాన్స్మిషన్ సామర్థ్యం గణనీయంగా పెరగనుంది. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు విద్యుత్ సరఫరా వ్యవస్థలో స్థిరత్వం, నాణ్యత పెరుగుతుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు.గత ఐదేళ్లుగా వివిధ జిల్లాల్లో కీలక ట్రాన్స్మిషన్ ప్రాజెక్టులు పెండింగ్లో ఉండటం వల్ల వినియోగదారులు లో-వోల్టేజీ, తరచూ అంతరాయాల సమస్యను ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితికి ముగింపు పలికేలా ప్రభుత్వం ఇప్పుడు ప్రాజెక్టుల పూర్తి పై ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే పలు జిల్లాల్లో ముఖ్యమైన ట్రాన్స్కో ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయింది. రానున్న ఏప్రిల్ నెలలోపు మరో 6 ట్రాన్స్కో సబ్స్టేషన్లను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇది రాష్ట్ర విద్యుత్ గ్రిడ్కు మరింత బలం చేకూర్చనుంది.

మంత్రి స్పష్టమైన ఆదేశాలు : సమీక్ష సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. నిర్ణీత కాలపరిమితిలోనే పనులు పూర్తి చేయాలి. కాంట్రాక్టర్లు బాధ్యతగా వ్యవహరించాలి రోజువారీగా మారుతున్న మెటీరియల్ ధరలను దృష్టిలో పెట్టుకుని పనుల్లో జాప్యం జరగకుండా చూడాలి. వినియోగదారులకు నిరంతరాయ, నాణ్యమైన విద్యుత్ అందించడమే తుది లక్ష్యం.. ఈ ప్రాజెక్టుల పూర్తి ద్వారా విద్యుత్ అంతరాయాలు తగ్గడమే కాకుండా, పరిశ్రమలు, వ్యవసాయం, గృహ వినియోగానికి విశ్వసనీయ విద్యుత్ అందుబాటులోకి రానుంది. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి విద్యుత్ రంగం కీలకమైన ఇంజిన్గా మారనుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ట్రాన్స్కో ప్రాజెక్టులతో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగం కొత్త దశలోకి అడుగుపెడుతోంది.




# రాష్ట్రం గురించి ఏపీ తెలియని వైసీపీ అధినేత

● సీఎం చంద్రబాబు నాయకత్వంలో అన్ని రంగాలు అభివృద్ధి ● ప్రపంచ స్థాయిలో ఉండేలా అమరావతి నిర్మాణం జరుగుతోంది

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఏపీలో జగన్ పాలనను తిరస్కరించి ప్రజలు బుద్ధి చెప్పారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. గత ఐదేళ్లలో తిరుమలను ఆదాయంగా మార్చి రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీశారని ఎంపీ ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపైటీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ మేరకు ఢిల్లీలో ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. జగన్ బెంగళూరులో ఉంటూ.. అప్పుడప్పుడు తాడేపల్లి ప్యాలెస్కు వచ్చి రాష్ట్ర సంబంధిత అంశాలను కలుషితం చేస్తున్నారని మండిపడ్డారు. కనీసం 19 నెలల్లో 10 రోజులైనా ఆంధ్రప్రదేశ్లో నివాసమున్నారా? అని జగన్ను ప్రశ్నించారు ఎంపీ. కనీసం ఈ రాష్ట్రం గురించి వైసీపీ అధినేతకు తెలుసా అని నిలదీశారు. రాష్ట్రంలో జగన్ పాలనను ప్రజలు తిరస్కరించి బుద్ధి చెప్పారని అన్నారు. ప్రస్తుత సీఎం చంద్రబాబు, ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని ఎంపీ తెలిపారు.ఆ విషయం సీఎంకు తెలుసు..
జగన్ పాలనలో చేసిన అప్పులను తీర్చేందుకు.. చంద్రబాబు అనుభవం, వ్యూహాలతో రాష్ట్రాన్ని గాడినపెట్టారని అప్పలనాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి జరగొద్దని, పారిశ్రామికవేత్తలు రావొద్దని జగన్ కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. పెట్టుబడుల కోసం దావోస్కు ఎక్కువసార్లు వెళ్లిన సీఎంలు ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు మాత్రమేనని.. పారిశ్రామిక అభివృద్ధి జరిగితే రాష్ట్ర పురోగతి సాధ్యమవుతుందని ఆయనకు తెలుసన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు చేసిన అభివృద్ధికి నాంది పలుకుతున్న పరిస్థితి ఉందని చెప్పారు.
భక్తులకు సమాధానం చెప్పండి..జగన్ ముఠా సభ్యులు మాట్లాడుతున్న తీరుపై ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ నెయ్యి జరిగిందని ఆరోపణలు చేసి దొరికిపోయిన సందర్భాలు చూశామని, ఏదీ జరగలేదని వారు మీడియా, సోషల్ మీడియాల ద్వారా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కల్తీ నెయ్యి విషయంలో సిట్ ఆధారాలతో సహా నిరూపించిందన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీశారని.. వారికి వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ఐదేళ్లలో తిరుమలను ఆదాయంగా మార్చి.. రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీశారని ఆరోపించారు. జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాలని, ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఎంపీ డిమాండ్ చేశారు. దేశం, రాష్ట్ర అభివృద్ధిలో టీడీపీ కీలక పాత్ర పోషిస్తోందని అప్పలనాయుడు తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్లు.. నాలుగు పిల్లర్లుగా రాష్ట్రాన్ని దేశంలో ఉన్నతస్థానానికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. అమరావతిలో బ్రహ్మాండంగా, ప్రపంచ స్థాయిలో ఉండే విధంగా నిర్మాణం జరుగుతోందన్నారు. పోలవరం, భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్, రాయలసీమ అభివృద్ధి చూసి ఓర్వలేక జగన్ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారంటూ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.





ప్రకృతి పరిరక్షణకు ప్రభుత్వం మాటల్లోనే కాదు...చేతల్లోనూ నిలబడాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరోసారి చాటిచెప్పారు. తన తల్లి అంజనా దేవి పుట్టినరోజును పురస్కరించుకుని, విశాఖపట్నం ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాలలోని రెండు జిరాఫీలను ఏడాది పాటు దత్తత తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. వాటి సంరక్షణకు అయ్యే మొత్తం ఖర్చును తానే భరిస్తానని స్పష్టం చేశారు. ఈ నిర్ణయం పర్యావరణ పరిరక్షణకు కొత్త దిశను చూపిస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# తల్లి పుట్టినరోజున ప్రకృతి పట్ల ప్రతిజ్ఞ

● రెండు జిరాఫీలను ఏడాది పాటు దత్తత తీసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ● విశాఖ జూ పార్క్‌లో పర్యటన .. నూతన ఎలుగుబంటి ఎన్‌క్లోజర్ ప్రారంభం ● జంతు సంరక్షణకు కార్పొరేట్లు ముందడుగు వేయాలని పిలుపు

● కంబాలకొండ ఎకో పార్క్‌లో 'నగర వనం' ఆవిష్కరణ

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి ఏపీ డిప్యూటీ సీఎం, అటవీ,పర్యావరణ,అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గురువారం విశాఖపట్నంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాలను సందర్శించి, అక్కడి జంతు సంరక్షణ ఏర్పాట్లను పరిశీలించారు. జిరాఫీలు, ఏనుగులు, నీటి ఏనుగులు, పులులు, సింహాల ఎన్క్లోజర్ల వద్దకు వెళ్లి వాటి ఆరోగ్యం, ఆహారం, సంరక్షణపై జూ క్యూరేటర్ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.జిరాఫీలకు స్వయంగా ఆహారం జూ నిబంధనలు పాటిస్తూ పవన్ కళ్యాణ్ స్వయంగా జిరాఫీలు, ఏనుగులకు ఆహారం అందించారు. జంతువులతో సాన్నిహిత్యంగా వ్యవహరించిన ఆయన, ప్రకృతితో మనిషి అనుబంధం మరింత బలపడాలని అన్నారు. జంతు సంక్షేమం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, సమాజమంతా భాగస్వామ్యం కావాల్సిన అంశమని పేర్కొన్నారు.
ఎలుగుబంట్లకు నూతన ఎన్క్లోజర్ ప్రారంభం : పర్యటనలో భాగంగా జూ పార్క్లో కొత్తగా నిర్మించిన ఎలుగుబంట్ల ఎన్క్లోజర్ను పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. జంతువులకు సహజ వాతావరణానికి దగ్గరగా ఉండేలా ఎన్క్లోజర్ను రూపొందించిన విధానాన్ని అధికారులు వివరించారు. ఇలాంటి ఆధునిక సౌకర్యాలు జంతు సంరక్షణలో కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు.
కార్పొరేట్ సంస్థలకు పిలుపు : జిరాఫీల దత్తత నిర్ణయాన్ని ఒక వ్యక్తిగత కార్యక్రమంగా కాకుండా, సమాజానికి ఇచ్చే సందేశంగా పవన్ కళ్యాణ్ అభివర్ణించారు. జంతు సంరక్షణ, పర్యావరణ పరిరక్షణలో కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని, సీఎస్ఆర్ నిధులను ఈ రంగంలో వినియోగించాలని పిలుపునిచ్చారు.
కంబాలకొండ ఎకో పార్క్లో 'నగర వనం' : అనంతరం పవన్ కళ్యాణ్ కంబాలకొండ ఎకో పార్క్ను సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన 'నగర వనం'ను ప్రారంభించారు. చెక్క వంతెనపై కనోపీ వాక్ చేస్తూ, మార్గమధ్యలో ఉన్న మొక్కల రకాలు, వాటి ప్రాముఖ్యతను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పట్టణ జీవనంలో పచ్చదనం కీలకమని, నగర వనాలు భవిష్యత్ తరాలకు ఊపిరి పోస్తాయని అన్నారు.
పర్యావరణంపై ప్రత్యేక దృష్టి : మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి పవన్ కళ్యాణ్ పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని ఈ పర్యటన మరోసారి రుజువు చేసింది. అడవులు, వన్యప్రాణులు, పచ్చదనం.

# అమ్మ భాషకు వందనం...తెలుగుకు భవిష్యత్తు పునాది

● బాలల ప్రపంచ తెలుగు మహా సభలకు ఒంగోలు వేదిక ●డిసెంబర్ 5, 6 తేదీల్లో ఒంగోలు నెక్స్ట్ జెన్ పాఠశాలలో నిర్వహణ

●లోగో ఆవిష్కరించిన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్

సూర్యప్రతినిధి, ఒంగోలు : అమ్మ భాషకు వందనం చేస్తూ, రేపటి తరాలకు తెలుగు సంస్కృతి–సాహిత్య వారసత్వాన్ని అందించాలనే సంకల్పంతో నిర్వహించనున్న 'బాలల ప్రపంచ తెలుగు మహా సభలు' డిసెంబర్ 5, 6 తేదీల్లో ఒంగోలులో జరగనున్నాయి. చిన్ననాటి నుంచే పిల్లల్లో తెలుగు పట్ల గౌరవం, అభిమానాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ మహాసభలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ మహా సభలు ఒంగోలులోని నెక్స్ట జెన్ పాఠశాలలో నిర్వహించనున్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో జరిగే ఈ మహాసభలకు సంబంధించిన లోగో ఆవిష్కరణ కార్యక్రమం పరిష్యత్తు అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం ఈ పాఠశాల ప్రాంగణంలో జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్, అతిథులుగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్, కలెక్టర్ పి. రాజాబాబు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన రావు, పి.డి.సి.సి. బ్యాంక్ ఛైర్మన్ కామేపల్లి సీతారామయ్య అతిథులుగా పాల్గొని లోగో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ తెలుగు అనేది కేవలం ఒక భాష మాత్రమే కాదని, మన సంస్కృతికి, వారసత్వానికి ప్రతీక అని చెప్పారు. భాషను విస్మరిస్తే అస్తిత్వాన్ని, ఉనికిని కోల్పోతామన్నారు. మన భాష గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేసి, దానిని ఆవశ్యకతను కొనసాగించేలా బాలల కోసం ప్రత్యేకంగా తెలుగు మహాసభలు ఏర్పాటు చేయటం సంతోషకరమన్నారు. తాను కూడా తెలుగులోనే చదువుకున్నానని, మనలో సృజనాత్మకతకు, ఉన్నత స్థానానికి ఎదిగేందుకు మాతృభాష ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఇతర భాషలలో పరిజ్ఞానం పెంచుకుంటూనే, మాతృభాషపై మమకారాన్ని కొనసాగించుకోవలసి ఉందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులను ( జీవోలు ) కూడా తెలుగులోనే జారీ చేసేలా ముఖ్యమంత్రి శ్రీ.నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు.
కలెక్టర్ మాట్లాడుతూ 50కి పైగా దేశాల నుంచి పిల్లలు, పలువురు ప్రభుత్వ పెద్దలు పాల్గొనే ఈ మహాసభలకు ఒంగోలు నగరం ఆతిథ్యం ఇవ్వటం సంతోషంగా ఉందన్నారు. వీటిని దిగ్విజయంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై ఇప్పటినుంచే దృష్టి సారిస్తామన్నారు. పట్టాభిరామ్ మాట్లాడుతూ తెలుగు ప్రజలు నేడు ప్రపంచవ్యాప్తంగా విస్తరించినట్లు చెప్పారు. తెలుగు భాషను గౌరవించుకుంటూ దాని వారసత్వాన్ని కొనసాగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సృజనాత్మకతకు తల్లి భాషే మూలం. పిల్లల ఆలోచనలకు, వ్యక్తిత్వ వికాసానికి తెలుగు భాష బలమైన పునాది వేస్తుంది. అమ్మ భాషను కాపాడుకోవడం మన అందరి బాధ్యత" అని అన్నారు. ఈ మహాసభల నిర్వహణకు అవసరమైన సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందిస్తామన్నారు.గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ మహాసభల నిర్వహణ తీరును వివరించారు. 16 ఏళ్ల లోపు బాల బాలికలు ఇందులో పాల్గొంటారన్నారు. రాష్ట్రపతి, ఐదు రాష్ట్రాల గవర్నర్లు, రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ మహాసభల్లో



పాల్గొనేలా ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్రపతిని ఆహ్వానించే విషయంలో సహకరించాలని మంత్రి సత్య కుమార్ ను ఆయన కోరారు. ఈ మహాసభలకు చాలా సమయం ఉన్నందున సాంస్కృతిక కార్యక్రమాలు, అవధానం, నాటకాలు, కవి సమ్మేళనం వంటి రంగాలలో పిల్లల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు అవసరమైన శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో వెంకటేశ్వర్లు, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, పాఠశాల యాజమాన్యం, పలువురు కవులు, సాహిత్య ప్రియులు పాల్గొన్నారు.

# నేటి నుంచి గుంటూరు, కుప్పంలలో సీఎం పర్యటన

● గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించనున్న సీఎం ● కుప్పంలో 3 రోజుల పాటు పర్యటించనున్న ముఖ్యమంత్రి

● పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం



అమరావతి, జనవరి 29: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుంటూరు, కుప్పంలో పర్యటించనున్నారు. శుక్రవారం గుంటూరులో పర్యటించిన అనంతరం మూడు రోజుల కుప్పం పర్యటనకు సీఎం చంద్రబాబు వెళ్లనున్నారు. గుంటూరు, కుప్పంలో చేపట్టే మూడు రోజుల పర్యటనలో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో మాతా శిశు ఆరోగ్య కేంద్ర భవనాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. నార్త్ అమెరికాలో స్థిరపడిన గుంటూరు మెడికల్ కాలేజ్ పూర్వ విద్యార్థులు గుంటూరు మెడికల్ కాలేజీ అల్యూమిని ఆఫ్ నార్త్ అమెరికా జింకానా పేరుతో ఏర్పాటు చేసుకున్న సంస్థ ద్వారా రూ. 100 కోట్ల విరాళాన్ని భవన నిర్మాణం కోసం అందచేశారు. 2018లో ఈ భవనానికి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఇప్పుడు ఆయనే ఈ మాతా శిశు కేంద్ర భవనాన్ని ప్రారంభి ంచనున్నారు. ఈ మాతా శిశు కేంద్రంలో అవసరమైన మెడికల్ ఎక్విప్మెంట్, ఫర్నిచర్ సహా ఇతర సౌకర్యాల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 27 కోట్లను కేటాయించింది. ఈ కార్యక్రమం అనంతరం సీఎం చంద్రబాబు నేరుగా తన సొంత నియోజకవర్గమైన కుప్పం వెళ్లనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఆదివారం సాయంత్రం వరకు కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా సుమారు రూ. 690 కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. శుక్రవారం మధ్యాహ్నం 02:35 గంటలకు కుప్పం చేరుకోనున్న ముఖ్యమంత్రి... తన తొలి రోజు పర్యటనలో భాగంగా రూ. 3 కోట్లతో నిర్మించిన అగస్త్య విద్యాచల్ అకాడమీ ప్రారంభించనున్నారు. అనంతరం రూ. 10 కోట్లతో నిర్మించనున్న 'లెర్నర్స్ అకామిడేషన్' ఫెసిలిటి సెంటర్... రూ. 2 కోట్లతో చేపట్టే ఓబెరాయ్ విజిటర్స్ సెంటర్కు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. అలాగే కుప్పంలోని స్వర్ణ నవదిశ సెంటర్లో లైబ్రరీ, కో–వర్కింగ్ స్పేస్, ఆదిత్య బిర్లా మల్టీ–స్కిల్ సెంటర్ను ప్రారంభించనున్నారు. ఏటా 350 మంది యువతకు ఉపాధి శిక్షణ ఇచ్చేలా ఈ సెంటర్ తీర్చిదిద్దారు. దీంతో పాటు... పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా కాంగుంది హెరిటేజ్ విలేజ్, బౌల్డరింగ్ పార్క్, పున్నమి రిసార్ట్ను ప్రారంభించనున్నారు. దీంట్లో భాగంగా కుప్పంలో రూ. 4 కోట్ల విలువైన సీఎస్ఆర్ నిధుల పర్యాటకాభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. లిపెట్టుబడులపై ఎంఓయూలు... ఈ–సైకిళ్ల పంపిణీలి ఇక రెండో రోజు పర్యటనలో భాగంగా శనివారం ఉదయం 10 గంటల నుంచి సీఎం వరుస సమావేశాలు, కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా బెగ్గలపల్లె పంచాయితీలో వివిధ వర్గాలకు సామాజిక భద్రత పెన్షన్లను స్వయంగా సీఎం పంపిణీ చేయనున్నారు. ఆ తర్వాత 5,555 ఈ–సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమం అనంతరం సీఎం చంద్రబాబు నేరుగా తన సొంత నియోజకవర్గమైన కుప్పం వెళ్లనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఆదివారం సాయంత్రం వరకు కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా సుమారు రూ. 690 కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. శుక్రవారం మధ్యాహ్నం అనంతరం శనివారం సాయంత్రం 04:00 గంటలకు 7 కొత్త పరిశ్రమలతో ఎంఓయూలు కుదుర్చుకునే కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. వీటి ద్వారా రూ. 675.24 కోట్ల పెట్టుబడులు, సుమారు 12,000 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. రూ. 200 కోట్లతో ఎంఎఎఫ్ క్లాతింగ్, రూ. 180 కోట్ల పెట్టుబడితో న్యూట్రీ ఫీడ్స్, రూ. 137.1 కోట్ల పెట్టుబడితో ఇన్–ఫేజ్ వరల్డ్ పార్క్ వంటి సంస్థలు కుప్పం కేంద్రంగా పరిశ్రమలు స్థాపించనున్నాయి. ఇవే కాకుండా మరో నాలుగు కంపెనీలతో ముఖ్యమంత్రి సమక్షంలో ఒప్పందాలు జరగనున్నాయి. ఇక కుప్పం నియోజకవర్గాన్నిసీఎం శంకుస్థాపన చేయనున్నారు. అలాగే కుప్పంలోని స్వర్ణ నవదిశ సెంటర్లో లైబ్రరీ, కో–వర్కింగ్ స్పేస్, ఆదిత్య బిర్లా మల్టీ–స్కిల్ సెంటర్ను ప్రారంభించనున్నారు. 'నెట్ జీరో'గా మార్చే ప్రణాళికను ప్రారంభించడంతో పాటు, సుర్బానా జురాంగ్ రూపొందించిన కుప్పం మాస్టర్ ప్లాన్ మరియు మోడల్ బస్ స్టాండ్ డిజైన్లను సీఎం సమీక్షిస్తారు. ఇక ఆదివారం పర్యటన చివరి రోజున పార్టీ కేడర్ తో సమావేశం కానున్నారు. అలాగే కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథార్టీ అడ్వైజరీ కమిటీతో సమావేశమై... నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రి కీలక సమీక్ష చేపట్టనున్నారు. కుప్పం నుంచి అమరావతికి తిరిగి పయనం అవుతారు.

# ఛత్తీస్ గఢ్‌లో అధ్యయన పర్యటన

● ఇరవై సూత్రాల కార్యక్రమ అమలు ఛైర్మెన్ లంకా దినకర్

● కేంద్ర పథకాల అమలుపై వివరించిన అధికారులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, భారత ప్రభుత్వ ప్రధాన ఫ్లాగ్షిప్ కార్యక్రమాలు మరియు సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ అమలుపై అధ్యయనం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇరవై సూత్రాల కార్యక్రమ అమలు ఛైర్మెన్ లంకా దినకర్ జనవరి 29, 2026న ఛత్తీస్గఢ్ రాష్ట్రానికి అధికారిక పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై అధికారులతో విస్తృత స్థాయిలో చర్చలు జరిపారు. నయా రాయపూర్లోని రాష్ట్ర సచివాలయంలో ఛత్తీస్గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయిని లంకా దినకర్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్ సంకల్పానికి అనుగుణంగా ఛత్తీస్గఢ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై చర్చ జరిగింది. సమావేశంలో విష్ణు దేవ్ సాయి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఆయన అభివృద్ధి దృక్పథం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని వ్యాఖ్యానించారు. ఈ అధ్యయన పర్యటనలో భాగంగా ఛత్తీస్గఢ్లో అమలవుతున్న ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్, అమృత్ పథకం, ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన, ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన, పీఎం జన్మన్, పీఎం ధాన––ధాన్య కృషి యోజన, లఖపతి దీది కార్యక్రమం, ఆశావహ జిల్లాలు మరియు ఆశావహ మండలాల కార్యక్రమాలు, అలాగే జాతీయ ఆరోగ్య మిషన్ కింద అమలవుతున్న వివిధ పథకాల పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు.కేంద్ర పథకాలతో పాటు ఛత్తీస్గఢ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన అభివృద్ధి, సామాజిక సంక్షేమ కార్యక్రమాలపై కూడా చర్చ జరిగింది. ఆరోగ్యం, విద్య, ఉపాధి వృద్ధి, మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు సమగ్ర సామాజిక సంక్షేమంపై ప్రత్యేక దృష్టితో ఈ పథకాలు అమలవుతూ, సమాజంలోని చివరి అంచున ఉన్న పేద, బలహీన వర్గాలకు లబ్ధి చేకూర్చుతున్న విధానాన్ని అధికారులు వివరించారు. రాష్ట్ర నీతి ఆయోగ్ అధికారి నీతు గార్డియా, ముఖ్యమంత్రి దిశానిర్దేశంలో రూపొందించిన ఛత్తీస్గఢ్ విజన్––2047ను వివరించారు. ఈ విజన్లో పేర్కొన్న 13 కీలక అంశాల ద్వారా ఆరోగ్యం, విద్య రంగాల్లో సంస్కరణలు, వ్యవసాయం, గనులు, తయారీ రంగాల్లో పెట్టుబడుల అవకాశాలు, ఉపాధి సృష్టిపై ఉన్న ప్రణాళికలను వివరించారు.

# లిక్కర్ కేసులో నిందితులకు బెయిల్

పలు షరతులతో బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు



అమరావతి: ఆంధ్రప్రదేశ్లో సంచలనం సృష్టించిన ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న సజ్జల శ్రీధర్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేష్ నాయుడులకు ఏపీ హైకోర్టు బుధవారం కండిషనల్ బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈ కేసులో కీలక నిందితుడిగా భావిస్తున్న రాజ్ కసిరెడ్డితో పాటు ముప్పిడి అవినాశ్ రెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను హైకోర్టు తిరస్కరించింది. నిందితుల తరపు న్యాయవాదులు కోర్టులో ష్యూరిటీలు సమర్పించిన అనంతరం బెయిల్పై ఉత్తర్వులు వెలువడ్డాయి.
హైకోర్టు విధించిన కీలక షరతులు
లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు నిందితులకు పలు కఠినమైన షరతులు విధించింది.
ప్రతి శనివారం విచారణ అధికారికి హాజరు కావాలి
తాము ఉపయోగిస్తున్న సెల్ఫోన్ వివరాలు అధికారులకు తెలియజేయాలి
దేశం విడిచి వెళ్లరాదు
తమ పాస్పోర్టు అధికారులకు అప్పగించాలి
కేసులోని సాక్షులను ప్రభావితం చేయకూడదు
సహ నిందితులతో ఎలాంటి సంప్రదింపులు చేయరాదు
రూ.2 లక్షల విలువైన రెండు పూచీకత్తులు (ష్యూరిటీలు) సమర్పించాలని స్పష్టం చేసింది..
అయితే, లిక్కర్ స్కామ్ కేసు రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద దుమారం రేపిన నేపథ్యంలో, హైకోర్టు తాజా ఉత్తర్వులు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. బెయిల్ లభించిన నిందితులు షరతులను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని కోర్టు స్పష్టం చేసింది. మరోవైపు, బెయిల్ తిరస్కరణకు గురైన నిందితులు తదుపరి న్యాయపరమైన మార్గాలు అన్వేషించే అవకాశం ఉందని న్యాయవర్గాలు చెబుతున్నాయి.

పాఠశాల విద్య నుంచే

# విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలు

● ప్రభుత్వ సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు

● ఆరోగ్యాలయాన్ని సందర్శించిన వైద్యాధికారులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలు బోధించేలా చర్యలు తీసుకోవాలని యోగా– నేచురోపతి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. అమరావతిలో కరకట్టపై ఉన్న మంతెన సత్యనారాయణ ఆరోగ్యాలయాన్ని వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబు, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు సీఈఓ, ఆయుష్ కమిషనర్ దినేష్ కుమార్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ నీలకంఠారెడ్డి, తగిన చర్యలు తీసుకోవడం ద్వారా మిల్లెట్లు ఆధారిత, ప్రొటీన్ సమృద్ధి ఆహారంతో 'ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని సాధించవచ్చునని తెలిపారు.ఇతర అధికారులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మంతెన సత్యనారాయణ రాజు వారితో జరిగిన సమావేశంలో 'యోగా– నేచురోపతి ద్వారా ప్రజల ఆరోగ్య సంరక్షణ' అంశంపై మాట్లాడారు. ప్రతిరోజూ 30 నిమిషాల యోగాభ్యాసం, 15 నిమిషాల ధ్యానం చేయడాన్ని పిల్లలకు జరిగే బోధన వేళల పట్టికలో చేర్చాలని సూచించారు. తగిన చర్యలు తీసుకోవడం ద్వారా మిల్లెట్లు ఆధారిత, ప్రొటీన్ సమృద్ధి ఆహారంతో 'ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని సాధించవచ్చునని తెలిపారు. యోగా నేచురోపతిపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు తాను పూర్తి స్థాయిలో సహకరిస్తానని అధికారులకు మంతెన సత్యనారాయణరాజు హామీ ఇచ్చారు. ఆరోగ్య రంగంలో తీసుకురావాల్సిన మార్పులు, అవగాహన, మౌలిక వసతుల కల్పన, విధానపరంగా తీసుకోవాల్సిన చర్యల గురించి మంతెన సత్యనారాయణ రాజు అధికారులకు ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆరోగ్యాలయం వాతావరణం, కార్యకలాపాల తీరు పట్ల అధికారులు సంతృప్తి వ్యక్తంచేశారు.

**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

**Regd. Office:** Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427.

దిగువ శాఖల నుండి up to 31-03-2025 & All other 6 months tenure gold loans up to 30-06-2025 and EMI gold loans due up to 31.12.2025.Also those gold loans where interest is due and not paid up to 31.12.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై ఋణం తీసుకున్నవారందరికి ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 18.02.2026 ఉ. 10. 00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**GUNTUR DISTRICT - AMARAVATHI-GUNTUR:** 3821000668, 3821000707, 3821000709, 3821000714, 3821000731, 3821000734, 3821000740, 3821000744, 3821000748, 3821000760, 3821000762, 3821000772, 3821000776, 3821000782, 3821000837. **BAPATLA:** 0442000321, 0442000376, 0442000571, 0442000797, 0442000948, 0442000960, 0442000961, 0442000984, 0442001019, 0442001039, 0442001042, 0442001049, 0442001050, 0442001082, 0442001171, 0442001181, 0442001206, 0442001222, 0442001273, 0442001397, 0442001400. **BRODIPET-GUNTUR:** 3810000749, 3810000853, 3810000860, 3810000864, 3810000988, 3810001289. **CHERUKUPALLI:** 2177000809, 2177001018, 2177001053, 2177001055, 2177001072, 2177001080, 2177001200, 2177001215, 2177001233, 2177001579. **CHILAKALURIPETA:** 0780001166, 0780001192, 0780001219, 0780001253, 0780001297, 0780001305, 0780001310, 0780001317, 0780001349, 0780001387, 0780001394. **GUNTUR 1:** 0368000172, 0368000176, 0368000196, 0368000245, 0368000305, 0368000372, 0368000914, 0368000923, 0368000950, 0368000997, 0368001075. **GUNTUR 2:** 0526000245, 0526000377, 0526000398, 0526000626, 0526000642, 0526000644, 0526000648, 0526000676, 0526000679, 0526000689, 0526000857, 052600205, 052600431, 052601149, 052601441, 052601442, 052601447, 052601467, 052601536, 052601557. **GUNTUR-AMARAVATI ROAD:** 3853001097, 3853001215, 3853001276, 3853001312, 3853001383, 3853001385, 3853001398, 3853001412, 3853001544, 3853001570. **GUNTUR-ETUKUR ROAD:** 3824000620, 3824000623, 3824001062, 3824001088, 3824001093, 3824001117, 3824001119, 3824001152, 3824001247, 3824001284, 3824001285, 3824001311, 3824001364, 3824001381, 3824001383, 3824001395, 3824001646. **GUNTUR-KOTHAPET MAIN ROAD:** 3825000900, 3825000951, 3825000952, 3825001155. **GURAZALA:** 4447000897, 4447001189, 4447001211, 4447001388. **KARLAPALEM:** 3313000588, 3313000957, 3313001158, 3313001334, 3313001354, 3313001355, 3313001515, 3313001567, 3313001568, 3313001581, 3313001590, 3313001628, 3313001643, 3313001652, 3313001659, 3313001663, 3313001665, 3313001744, 3313001762, 3313001824, 3313001825, 3313001841, 3313001861, 3313001879, 3313001898, 3313001903, 331303954. **KOLLURU-GUNTUR:** 3388000240, 3388000326, 3388000345, 3388000709, 3388000717, 3388000727, 3388000742, 3388000751, 3388000758, 3388000781, 3388000783, 3388000789, 3388000803, 3388000807, 3388000808, 3388000812, 3388000816, 3388000821, 3388000823, 3388000837, 3388000838, 3388000850, 3388000851, 3388000853, 3388000855, 3388000939, 3388000948, 3388001077. **MACHERLA:** 2283000448, 2283000680, 2283001344, 2283001464, 2283001499, 2283001513, 2283001529, 2283001533, 2283001539, 2283001541, 2283001565, 2283001588. **MANGALAGIRI:** 0680000732, 0680000772, 0680001254, 0680001381, 0680001397, 0680001414, 0680001422, 0680001430, 0680001431, 0680001432, 0680001439, 0680001450, 0680001462, 0680001464, 0680001527, 0680001528, 0680001529, 0680001530, 0680001710, 0680002087. **MANGALAGIRI 2:** 4244000309, 4244000382, 4244000595, 4244000623, 4244000624, 4244000643, 4244000654, 4244000710, 4244000804, 4244000821. **NARASARAOPET:** 052300013, 0523000739, 0523000747, 0523000752, 0523001048, 0523001110, 0523001713, 0523002325, 0523002332, 0523002346, 0523002369, 0523002380, 0523002406, 0523002407, 0523002416, 0523002442, 0523002551, 0523002556, 0523002590, 0523002604, 0523002633, 0523002659, 052300266, 0523002720, 0523002757, 0523002781, 0523002790, 0523002951, 0523002987, 0523003001, 0523003048, 0523003049, 0523003685, 052300415, 052300715, 052307129, F77336, F77845. **NARASARAOPET-SATTENAPALLI ROAD:** 385200017, 3852001151, 3852001316, 3852001333, 3852001350, 3852001563. **PEDANANDIPADU:** 3506000188, 3506000825, 3506000847, 3506001018, 3506001162, 3506001187, 3506001232, 3506001233, 3506001239, 3506001265, 3506001354, 3506001438, 3506001441, 3506001448. **PIDUGURALLA-CINEMA HALL CENTRE:** 3429000355, 3429000526. **PONNUR:** 0740000286, 0740000402, 0740000524, 0740000783, 0740000800, 0740000820, 0740000905, 0740000906, 0740000911, 0740001033, 0740001125. **PRATHIPADU:** 3827000579, 3827000600, 3827000610, 3827000671, 3827000700. **RAPALLE:** 0598000231, 0598001194, 0598001400, 0598001526, 0598001533, 0598001534, 0598001557, 0598001570, 0598001571, 0598001573, 0598001575, 0598001577, 0598001582, 0598001596, 0598001661, 0598001667, 0598001673, 0598001683, 0598001694, 0598001696, 0598001697, 0598001699, 0598001727, 0598001731, 0598001738, 0598001764, 0598001772, 0598001799, 0598001840, 0598001937, 0598001946, 0598001950, 0598001994, 0598002178, 0598002190, 0598002486. **REPALLE-GUNTUR:** 2942000146, 2942000374, 2942000491, 2942000503, 2942000586, 2942000916, 2942000981, 2942000986, 2942001036, 2942001059, 2942001111, 2942001129, 2942001143, 2942001146, 2942001151, 2942001167, 2942001244, 2942001323, 2942001341, 2942001348, 2942001361, 2942001367, 2942001475, 2942001778. **SATTENAPALLI:** 0599000223, 0599000576, 0599000726, 0599000752, 0599000795, 0599000827, 0599000840, 0599000846. **TENALI:** 0500000537, 0500000863, 0500000924, 0500000978. **VINUKONDA:** 0533000875, 0533001332, 0533001373, 0533001428, 0533001498, 0533001512, 0533001513, 0533001538, 0533001559, 0533001578, 0533001643.

**వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 28.02.2026 ఉ. 10.00 గం.లకు GUNTUR DISTRICT - GUNTUR 1: SECOND FLOOR, DIAMOND PLAZA , 6-19-67, SECOND FLOOR, 6TH LINE, MAIN ROAD, OPPOSITEBSNL OFFICE , GUNTUR, ANDHRA PRADESH , 522002 .. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డ్ ,పాన్ కార్డుని చూపించాలి. వేలం పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి**

**MUTHOOT FINCORP LTD**




# ఏపీ రాష్ట్రం గురించి తెలియని వైసీపీ అధినేత

● సీఎం చంద్రబాబు నాయకత్వంలో అన్ని రంగాలు అభివృద్ధి ● ప్రపంచ స్థాయిలో ఉండేలా అమరావతి నిర్మాణం జరుగుతోంది

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఏపీలో జగన్ పాలనను తిరస్కరించి ప్రజలు బుద్ధి చెప్పారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. గత ఐదేళ్లలో తిరుమలను ఆదాయంగా మార్చి రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీశారని ఎంపీ ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపైటీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ మేరకు ఢిల్లీలో ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. జగన్ బెంగళూరులో ఉంటూ.. అప్పుడప్పుడు తాడేపల్లి ప్యాలెస్కు వచ్చి రాష్ట్ర సంబంధిత అంశాలను కలుషితం చేస్తున్నారని మండిపడ్డారు. కనీసం 19 నెలల్లో 10 రోజులైనా ఆంధ్రప్రదేశ్లో నివాసమున్నారా అని జగన్ను ప్రశ్నించారు ఎంపీ. కనీసం ఈ రాష్ట్రం గురించి వైసీపీ అధినేతకు తెలుసా అని నిలదీశారు. రాష్ట్రంలో జగన్ పాలనను ప్రజలు తిరస్కరించి బుద్ధి చెప్పారని అన్నారు. ప్రస్తుత సీఎం చంద్రబాబు, ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని ఎంపీ తెలిపారు.ఆ విషయం సీఎంకు తెలుసు..

జగన్ పాలనలో చేసిన అప్పులను తీర్చేందుకు.. చంద్రబాబు అనుభవం, వ్యూహాలతో రాష్ట్రాన్ని గాడినపెట్టారని అప్పలనాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి జరగొద్దని, పారిశ్రామికవేత్తలు రావొద్దని జగన్ కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. పెట్టుబడుల కోసం దావోస్కు ఎక్కువసార్లు వెళ్లిన సీఎంలు ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు మాత్రమేనని.. పారిశ్రామిక అభివృద్ధి జరిగితే రాష్ట్ర పురోగతి సాధ్యమవుతుందని ఆయనకు తెలుసన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు చేసిన అభివృద్ధికి నాంది పలుకుతున్న పరిస్థితి ఉందని చెప్పారు.

భక్తులకు సమాధానం చెప్పండి..జగన్ ముఠా సభ్యులు మాట్లాడుతున్న తీరుపై ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ నెయ్యి జరిగిందని ఆరోపణలు చేసి దొరికిపోయిన సందర్భాలు చూశామని, ఏదీ జరగలేదని వారు మీడియా, సోషల్ మీడియాల ద్వారా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కల్తీ నెయ్యి విషయంలో సిట్ ఆధారాలతో సహా నిరూపించిందన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీశారని.. వారికి వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ఐదేళ్లలో తిరుమలను ఆదాయంగా మార్చి.. రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీశారని ఆరోపించారు. జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాలని, ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఎంపీ డిమాండ్ చేశారు. దేశం, రాష్ట్ర అభివృద్ధిలో టీడీపీ కీలక పాత్ర పోషిస్తోందని అప్పలనాయుడు తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్లు.. నాలుగు పిల్లర్లుగా రాష్ట్రాన్ని దేశంలో ఉన్నతస్థానానికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. అమరావతిలో బ్రహ్మాండంగా, ప్రపంచ స్థాయిలో ఉండే విధంగా నిర్మాణం జరుగుతోందన్నారు. పోలవరం, భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్, రాయలసీమ అభివృద్ధి చూసి ఓర్వలేక జగన్ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారంటూ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ఛత్తీస్‌గఢ్‌లో అధ్యయన పర్యటన

● ఇరవై సూత్రాల కార్యక్రమ అమలు ఛైర్మన్ లంకా దినకర్
● కేంద్ర పథకాల అమలుపై వివరించిన అధికారులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, భారత ప్రభుత్వ ప్రధాన ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాలు మరియు సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ అమలుపై అధ్యయనం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇరవై సూత్రాల కార్యక్రమ అమలు ఛైర్మెన్ లంకా దినకర్ జనవరి 29, 2026న ఛత్తీస్గఢ్ రాష్ట్రానికి అధికారిక పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై అధికారులతో విస్తృత స్థాయిలో చర్చలు జరిపారు. నయా రాయపూర్లోని రాష్ట్ర సచివాలయంలో ఛత్తీస్గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయిని లంకా దినకర్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్ సంకల్పానికి అనుగుణంగా ఛత్తీస్గఢ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై చర్చ జరిగింది. సమావేశంలో విష్ణు దేవ్ సాయి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఆయన అభివృద్ధి దృక్పథం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని వ్యాఖ్యానించారు. ఈ అధ్యయన పర్యటనలో భాగంగా ఛత్తీస్గఢ్లో అమలవుతున్న ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్, అమృత్ పథకం, ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన, ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన, పీఎం జన్మన్, పీఎం ధాన--ధాన్య కృషి యోజన, లఖపతి దీది కార్యక్రమం, ఆశావహ జిల్లాలు మరియు ఆశావహ మండలాల కార్యక్రమాలు, అలాగే జాతీయ ఆరోగ్య మిషన్ కింద అమలవుతున్న వివిధ పథకాల పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు.కేంద్ర పథకాలతో పాటు ఛత్తీస్గఢ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన అభివృద్ధి, సామాజిక సంక్షేమ కార్యక్రమాలపై కూడా చర్చ జరిగింది. ఆరోగ్యం, విద్య, ఉపాధి వృద్ధి, మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు సమగ్ర సామాజిక సంక్షేమంపై ప్రత్యేక దృష్టితో ఈ పథకాలు అమలవుతూ, సమాజంలోని చివరి అంచున ఉన్న పేద, బలహీన వర్గాలకు లబ్ధి చేకూర్చుతున్న విధానాన్ని అధికారులు వివరించారు. రాష్ట్ర నీతి ఆయోగ్ అధికారి నీతు గార్డియా, ముఖ్యమంత్రి దిశానిర్దేశంలో రూపొందించిన ఛత్తీస్గఢ్ విజన్--2047ను వివరించారు. ఈ విజన్లో పేర్కొన్న 13 కీలక అంశాల ద్వారా ఆరోగ్యం, విద్య రంగాల్లో సంస్కరణలు, వ్యవసాయం, గనులు, తయారీ రంగాల్లో పెట్టుబడుల అవకాశాలు, ఉపాధి సృష్టిపై ఉన్న ప్రణాళికలను వివరించారు.

## లిక్కర్ కేసులో నిందితులకు బెయిల్

పలు షరతులతో బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు



అమరావతి: ఆంధ్రప్రదేశ్లో సంచలనం సృష్టించిన ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న సజ్జల శ్రీధర్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేష్ నాయుడులకు ఏపీ హైకోర్టు బుధవారం కండిషనల్ బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈ కేసులో కీలక నిందితుడిగా భావిస్తున్న రాజ్ కసిరెడ్డితో పాటు ముప్పిడి అవినాశ్ రెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను హైకోర్టు తిరస్కరించింది. నిందితుల తరఫు న్యాయవాదులు కోర్టులో ష్యూరిటీలు సమర్పించిన అనంతరం బెయిల్పై ఉత్తర్వులు వెలువడ్డాయి.

హైకోర్టు విధించిన కీలక షరతులు

లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు నిందితులకు పలు కఠినమైన షరతులు విధించింది.

ప్రతి శనివారం విచారణ అధికారికి హాజరు కావాలి

తాము ఉపయోగిస్తున్న సెల్ఫోన్ వివరాలు అధికారులకు తెలియజేయాలి

దేశం విడిచి వెళ్లరాదు

తమ పాస్పోర్టు అధికారులకు అప్పగించాలి

కేసులోని సాక్షులను ప్రభావితం చేయకూడదు

సహ నిందితులతో ఎలాంటి సంప్రదింపులు చేయరాదు

రూ.2 లక్షల విలువైన రెండు పూచీకత్తులు (ష్యూరిటీలు) సమర్పించాలని స్పష్టం చేసింది..

అయితే, లిక్కర్ స్కామ్ కేసు రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద దుమారం రేపిన నేపథ్యంలో, హైకోర్టు తాజా ఉత్తర్వులు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. బెయిల్ లభించిన నిందితులు షరతులను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని కోర్టు స్పష్టం చేసింది. మరోవైపు, బెయిల్ తిరస్కరణకు గురైన నిందితులు తదుపరి న్యాయపరమైన మార్గాలు అన్వేషించే అవకాశం ఉందని న్యాయవర్గాలు చెబుతున్నాయి.

పాఠశాల విద్య నుంచే

## విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలు

● ప్రభుత్వ సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు
● ఆరోగ్యాలయాన్ని సందర్శించిన వైద్యాధికారులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలు బోధించేలా చర్యలు తీసుకోవాలని యోగా- నేచురోపతి రాష్ట్ర ప్రభుత్వ సలహదారు మంతెన సత్యనారాయణ రాజు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. అమరావతిలో కరకట్టపై ఉన్న మంతెన సత్యనారాయణ ఆరోగ్యాలయాన్ని వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబు, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు సీఈఓ, ఆయుష్ కమిషనర్ దినేష్ కుమార్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ నీలకంఠారెడ్డి, తగిన చర్యలు తీసుకోవడం ద్వారా మిల్లెటు ఆధారిత, ప్రొటీన్ సమృద్ధి ఆహారంతో 'ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని సాధించవచ్చునని తెలిపారు.ఇతర అధికారులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మంతెన సత్యనారాయణ రాజు వారితో జరిగిన సమావేశంలో 'యోగా- నేచురోపతి ద్వారా ప్రజల ఆరోగ్య సంరక్షణ' అంశంపై మాట్లాడారు. ప్రతిరోజూ 30 నిమిషాల యోగాభ్యాసం, 15 నిమిషాల ధ్యానం చేయడాన్ని పిల్లలకు జరిగే బోధన వేళల పట్టికలో చేర్చాలని సూచించారు. తగిన చర్యలు తీసుకోవడం ద్వారా మిల్లెటు ఆధారిత, ప్రొటీన్ సమృద్ధి ఆహారంతో 'ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని సాధించవచ్చునని తెలిపారు. యోగా నేచురోపతిపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు తాను పూర్తి స్థాయిలో సహకరిస్తానని అధికారులకు మంతెన సత్యనారాయణరాజు హామీ ఇచ్చారు. ఆరోగ్య రంగంలో తీసుకురావాల్సిన మార్పులు, అవగాహన, మౌలిక వసతుల కల్పన, విధానపరంగా తీసుకోవాల్సిన చర్యల గురించి మంతెన సత్యనారాయణ రాజు అధికారులకు ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆరోగ్యాలయం వాతావరణం, కార్యకలాపాల తీరు పట్ల అధికారులు సంతృప్తి వ్యక్తంచేశారు.

## తల్లి పుట్టినరోజున ప్రకృతి పట్ల ప్రతిజ్ఞ

● రెండు జిరాఫీలను ఏడాది పాటు దత్తత తీసు కున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ●విశాఖ జూ పార్క్‌లో పర్యటన .. నూతన ఎలుగుబంటి ఎన్క్లోజర్ ప్రారంభం ●జంతు సంరక్షణకు కార్పొరేట్ల ముందడుగు వేయాలని పిలుపు ●కంబాలకొండ ఎకో పార్క్లో 'నగర వనం' ఆవిష్కరణ



ప్రకృతి పరిరక్షణకు ప్రభుత్వం మాటల్లోనే కాదు...చేతల్లోనూ నిలబడాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి చాటిచెప్పారు. తన తల్లి అంజనా దేవి పుట్టినరోజును పురస్కరించుకుని, విశాఖపట్నం ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాలలోని రెండు జిరాఫీలను ఏడాది పాటు దత్తత తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. వాటి సంరక్షణకు అయ్యే మొత్తం ఖర్చును తానే భరిస్తానని స్పష్టం చేశారు. ఈ నిర్ణయం పర్యావరణ పరిరక్షణకు కొత్త దిశను చూపిస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి ఏపీ డిప్యూటీ సీఎం, అటవీ,పర్యావరణ,అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ గురువారం విశాఖపట్నంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాలను సందర్శించి, అక్కడి జంతు సంరక్షణ ఏర్పాట్లను పరిశీలించారు. జిరాఫీలు, ఏనుగులు, నీటి ఏనుగులు, పులులు, సింహాల ఎన్క్లోజర్ల వద్దకు వెళ్లి వాటి ఆరోగ్యం, ఆహారం, సంరక్షణపై జూ క్యూరేటర్లు వివరాలు అడిగి తెలుసుకున్నారు.జిరాఫీలకు స్వయంగా ఆహారం జూ నిబంధనలు పాటిస్తూ పవన్ కల్యాణ్ స్వయంగా జిరాఫీలు, ఏనుగులకు ఆహారం అందించారు. జంతువులతో సాన్నిహిత్యంగా వ్యవహరించిన ఆయన, ప్రకృతితో మనిషి అనుబంధం మరింత బలపడాలని అన్నారు. జంతు సంక్షేమం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, సమాజమంతా భాగస్వామ్యం కావాల్సిన అంశమని పేర్కొన్నారు.

ఎలుగుబంట్లకు నూతన ఎన్క్లోజర్ ప్రారంభం : పర్యటనలో భాగంగా జూ పార్క్లో కొత్తగా నిర్మించిన ఎలుగుబంట్ల ఎన్క్లోజర్ను పవన్ కల్యాణ్ ప్రారంభించారు. జంతువులకు సహజ వాతావరణానికి దగ్గరగా ఉండేలా ఎన్క్లోజర్ను రూపొందించిన విధానాన్ని అధికారులు వివరించారు. ఇలాంటి ఆధునిక సౌకర్యాలు జంతు సంరక్షణలో కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు.

కార్పొరేట్ సంస్థలకు పిలుపు : జిరాఫీల దత్తత నిర్ణయాన్ని ఒక వ్యక్తిగత కార్యక్రమంగా కాకుండా, సమాజానికి ఇచ్చే సందేశంగా పవన్ కల్యాణ్ అభివర్ణించారు. జంతు సంరక్షణ, పర్యావరణ పరిరక్షణలో కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని, సీఎస్ఆర్ నిధులను ఈ రంగంలో వినియోగించాలని పిలుపునిచ్చారు.

కంబాలకొండ ఎకో పార్క్లో 'నగర వనం' : అనంతరం పవన్ కల్యాణ్ కంబాలకొండ ఎకో పార్కును సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన 'నగర వనం'ను ప్రారంభించారు. చెక్క వంతెనపై కనోపీ వాక్ చేస్తూ, మార్గమధ్యలో ఉన్న మొక్కల రకాలు, వాటి ప్రాముఖ్యతను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పట్టణ జీవనంలో పచ్చదనం కీలకమని, నగర వనాలు భవిష్యత్ తరాలకు ఊపిరి పోస్తాయని అన్నారు.కల్యాణ్ పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని చేసింది.

## నేటినుంచి గుంటూరు, కుప్పంలలో సీఎం పర్యటన

●గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించనున్న సీఎం ●కుప్పంలో 3 రోజుల పాటు పర్యటించనున్న ముఖ్యమంత్రి
● పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం



అమరావతి, జనవరి 29: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుంటూరు, కుప్పంలో పర్యటించనున్నారు. శుక్రవారం గుంటూరులో పర్యటించిన అనంతరం మూడు రోజుల కుప్పం పర్యటనకు సీఎం చంద్రబాబు వెళ్లనున్నారు. గుంటూరు, కుప్పంలో చేపట్టే మూడు రోజుల పర్యటనలో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో మాతా శిశు ఆరోగ్య కేంద్ర భవనాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. నార్త్ అమెరికాలో స్థిరపడిన గుంటూరు మెడికల్ కాలేజ్ పూర్వ విద్యార్థులు గుంటూరు మెడికల్ కాలేజీ అల్యూమిని ఆఫ్ నార్త్ అమెరికా -- జింకానా పేరుతో ఏర్పాటు చేసుకున్న సంస్థ ద్వారా రూ. 100 కోట్ల విరాళాన్ని భవన నిర్మాణం కోసం అందచేశారు. 2018లో ఈ భవనానికి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఇప్పుడు ఆయనే ఈ మాతా శిశు కేంద్ర భవనాన్ని ప్రారంభించనున్నారు. ఈ మాతా శిశు కేంద్రంలో అవసరమైన మెడికల్ ఎక్విప్మెంట్, ఫర్నిచర్ సహా ఇతర సౌకర్యాల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 27 కోట్లను కేటాయించింది. ఈ కార్యక్రమం అనంతరం సీఎం చంద్రబాబు నేరుగా తన సొంత నియోజకవర్గమైన కుప్పం వెళ్లనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఆదివారం సాయంత్రం వరకు కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా సుమారు రూ. 690 కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. శుక్రవారం మధ్యాహ్నం 02:35 గంటలకు కుప్పం చేరుకోనున్న ముఖ్యమంత్రి... తన తొలి రోజు పర్యటనలో భాగంగా రూ. 3 కోట్లతో నిర్మించిన అగస్త్య విద్యాచల్ అకాడమీ ప్రారంభించనున్నారు. అనంతరం రూ. 10 కోట్లతో నిర్మించనున్న 'లెర్నర్స్ అకామిడేషన్' ఫెసిలిటి సెంటర్... రూ. 2 కోట్లతో చేపట్టే ఓబెరాయ్ విజిటర్స్ సెంటర్కు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. అలాగే కుప్పంలోని స్వర్ణ నవదిశ సెంటర్లో లైబ్రరీ, కో-వర్కింగ్ స్పేస్, ఆదిత్య బిర్లా మల్టీ-స్కిల్ సెంటర్ను ప్రారంభించనున్నారు. ఏటా 350 మంది యువతకు ఉపాధి శిక్షణ ఇచ్చేలా ఈ సెంటర్ తీర్చిదిద్దారు. దీంతో పాటు... పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా కాంగుంది హెరిటేజ్ విలేజ్, బౌల్డరింగ్ పార్క్, పున్నమి రిసార్ట్లను ప్రారంభించనున్నారు. దీంట్లో భాగంగా కుప్పంలో రూ. 4 కోట్ల విలువైన సీఎస్ఆర్ నిధుల పర్యాటకాభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. లిపెట్టుబడులపై ఎంఓయూలు... ఈ-సైకిళ్ల పంపిణీలి ఇక రెండో రోజు పర్యటనలో భాగంగా శనివారం ఉదయం 10 గంటల నుంచి సీఎం వరుస సమావేశాలు, కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా బెగ్గలపల్లె పంచాయితీలో వివిధ వర్గాలకు సామాజిక భద్రత పెన్షన్లను స్వయంగా సీఎం పంపిణీ చేయనున్నారు. ఆ తర్వాత 5,555 ఈ-సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం శనివారం సాయంత్రం 04:00 గంటలకు 7 కొత్త పరిశ్రమలతో ఎంఓయూలు కుదుర్చుకునే కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. వీటి ద్వారా రూ. 675.24 కోట్ల పెట్టుబడులు, సుమారు 12,000 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. రూ. 200 కోట్లతో ఎంఏఎఫ్ క్లాతింగ్, రూ. 180 కోట్ల పెట్టుబడితో న్యూట్రీ ఫీడ్స్, రూ. 137.1 కోట్ల పెట్టుబడితో ఇన్-ఫేజ్ వరల్డ్ పార్క్ వంటి సంస్థలు కుప్పం కేంద్రంగా పరిశ్రమలు స్థాపించనున్నాయి. ఇవే కాకుండా మరో నాలుగు కంపెనీలతో ముఖ్యమంత్రి సమక్షంలో ఒప్పందాలు జరగనున్నాయి. ఇక కుప్పం నియోజకవర్గాన్ని 'నెట్ జీరో'గా మార్చే ప్రణాళికను ప్రారంభించడంతో పాటు, సుర్బానా జురాంగ్ రూపొందించిన కుప్పం మాస్టర్ ప్లాన్ మరియు మోడల్ బస్ స్టాండ్ డిజైన్లను సీఎం సమీక్షిస్తారు. ఇక ఆదివారం పర్యటన చివరి రోజున పార్టీ కేడర్ తో సమావేశం కానున్నారు. అలాగే కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథార్టీ అడ్వైజరీ కమిటీతో సమావేశమై... నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రి కీలక సమీక్ష చేపట్టనున్నారు. ఆదివారం సాయంత్రం మూడు గంటల తర్వాత ముఖ్యమంత్రి కుప్పం నుంచి అమరావతికి తిరిగి పయనం అవుతారు.

## ఏపీ క్యాన్సర్ అట్లాస్ విడుదల చేసిన సీఎం చంద్రబాబు

● రాష్ట్రంలో క్యాన్సర్ నియంత్రణే లక్ష్యంగా కార్యాచరణ
● క్యాన్సర్ వ్యాధిని నోటి ఫై చేసిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్
●సిఎంని కలసిన ప్రముఖ కాన్సర్ వైద్య నిపుణులు, ఏపీ సలహాదారు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు

అమరావతి, జనవరి 29 :ఏపీలో వివిధ రకాల క్యాన్సర్లను నియంత్రించేలా కార్యాచరణ చేపడుతున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దేశంలో కేన్సర్ వ్యాధిని నోటిఫై చేసిన తొలి రాష్ట్రంగా ఏపీ అవతరించిందని అన్నారు. సీఎం క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రముఖ కేన్సర్ వైద్య నిపుణులు, ఏపీ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ నోరి దత్తాత్రేయుడితో కలిసి కాన్సర్ స్క్రీనింగ్ అట్లాస్ ను సీఎం విడుదల చేశారు. వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ స్థాయిలో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి రూపొందించిన ఈ అట్లాస్ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా తొలిదశలో 2.9 కోట్ల మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి నమోదు చేసిన వివరాలతో ఈ అట్లాస్ ను రూపొందించారు. విజన్ స్టేట్మెంట్ ద్వారా 2030 నాటికి అడ్వాన్స్ క్యాన్సర్ ట్రీట్మెంట్, మిషన్ స్టేట్మెంట్ ద్వారా ముందస్తు స్క్రీనింగ్ టెస్టులతో క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను తగ్గించేలా అట్లాస్ ద్వారా కార్యాచరణ చేపట్టనున్నారు. హెల్త్ ఎడ్యుకేషన్, క్యాన్సర్ పట్ల ప్రజల్లో అవగాహన, ప్రివెన్షన్, స్కీనింగ్, ఎర్లీ డిటెక్షన్ వంటివి క్యాన్సర్ కేర్ స్ట్రాటజీలో వివరించారు.


**AU SMALL FINANCE BANK LIMITED** (A Scheduled Commercial Bank)

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

అనుబంధం IV {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి

**"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024** నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 24660002022772, పూనమల్లి లక్ష్మయ్య, పూనమల్లి సుభాషిణి | 01-Sep-25 Rs. 9,08,016/- 01-సెప్టెంబర్-25 నాటికి తొమ్మిది లక్షల ఎనిమిది వేల పదహారు రూపాయలు మాత్రమే | 24-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** సర్వే నెం. 558-1A, ఇంటి అసెస్‌మెంట్ నెం. 671 గల స్థిరాస్తి, ఇది ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, దగదర్తి రెవెన్యూ మండలం, పెదపుట్టేడు శ్రీరామపురం గ్రామ పంచాయతీ పరిధి, పెదపుట్టేడు మజరా, ఉప్పలపాడు గ్రామంలో ఉంది. ఈ ఆస్తికి తూర్పున: మల్లి సీనయ్య ఖాళీ స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: పల్లపు వెంకట రమణయ్య పాల కేంద్రం, దక్షణం: మాధవ స్థలం సరిహద్దులుగా ఉన్నాయి. ఈ సరిహద్దుల లోపల 15 అంకణములు లేదా 120 చదరపు గజాల స్థలం, అందులో గ్రౌండ్ ఫ్లోర్‌లో 432 చదరపు అడుగుల ఆర్.సి.సి. నిర్మాణం గల ఇల్లు ఉంది. ఈ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, సీలింగ్ సామగ్రి, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ నెం. 167, మీటర్, సెక్యూరిటీ డిపాజిట్, విద్యుత్ ఫిట్టింగ్‌లు మొదలైనవి మరియు అందులోని అన్ని సులభతర హక్కులతో సహా. | | |
| (Loan A/C No.) 24660000629284, గొర్రెపోతు వెంకట శేషమ్మ, గొర్రెపోతు శ్రీహరి | 01-Sep-25 Rs. 7,10,986/- 01-సెప్టెంబర్-25 నాటికి ఏడు లక్షల పది వేల తొమ్మిది వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే | 24-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-రిజిస్ట్రేషన్, దగ్గుబల్లి మండలం, చవటపుత్తేడు గ్రామ పంచాయతీ పరిధి, చవటపుత్తేడు గ్రామం, సర్వే నెం. 123, ఇంటి అసెస్‌మెంట్ నెం. 168 గల స్థిరాస్తి, సరిహద్దులు: ఈ సరిహద్దుల లోపల 18 అంకణములు లేదా 144 చదరపు గజాల స్థలం, అందులో 432 చదరపు అడుగుల ఆర్.సి.సి. స్లాబ్ ఇల్లు నిర్మాణం, ఆ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, సీలింగ్ సామగ్రి, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్, హెచ్.ఎస్.సి. నెం. 3212304000338, మీటర్, సెక్యూరిటీ డిపాజిట్ మరియు అందులోని అన్ని సులభతర హక్కులతో సహా, తూర్పు: పజర్ల సురేష్ ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: పెట్లూరు నరసయ్య ఇల్లు, దక్షణం: పోలిచెర్ల జయలక్ష్మి ఇల్లు. | | |
| (Loan A/C No.) 22660000520042, కన ప్రసాద్, కన నరసమ్మ | 27-Aug-25 Rs. 8,49,776/- 26-ఆగస్టు-25 నాటికి ఎనిమిది లక్షల నలభై తొమ్మిది వేల ఏడు వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే | 24-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, అల్లూరు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, అల్లూరు మండలం, అల్లూరు నగర పంచాయతీ, నార్త్‌మోపూరు గ్రామం, సర్వే నెం. 95, వార్డు నెం. 9, చిన్నహరిజనవాడలో గల ఇంటి అసెస్‌మెంట్ నెం. 891 గల స్థలం, 12 అంకణములు లేదా 96 చదరపు గజాల ఖాళీ స్థలంలో నిర్మించిన 236 చదరపు అడుగుల ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ భవనం మరియు 171 చదరపు అడుగుల ఏసిసి వరండాలు, ఆ భవనానికి అమర్చిన అన్ని విద్యుత్ ఫిట్టింగ్‌లు, విద్యుత్ సర్వీస్ మీటర్ మరియు సాధారణ ప్రవేశ నిష్క్రమణ మార్గాలు, అన్ని సులభతర హక్కులతో సహా, ప్రస్తుతం ఇంటి నెం. 10-91, విద్యుత్ సర్వీస్ నెం. 3251153001834 మరియు ఆ భవనంలోని అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లతో సహా, తూర్పు: రహదారి, పడమర: రహదారి, ఉత్తరం: రహదారి, దక్షణం: దాసరి విజయ ఇంటి స్థలం. | | |
| (Loan A/C No.) 24630000004191, షేక్ మున్వర్, షేక్ సుల్తాన | 08-Jul-25 Rs. 13,90,744/- 08-జూలై-25 నాటికి పదమూడు లక్షల తొంబై వేల ఏడు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే | 24-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** స్థిరాస్తి నం. S.P.S.R నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, అల్లూరు సబ్-రిజిస్టర్, దగ్రదతి మండలం, దగ్రదతి గ్రామం, సర్వే నెం. 468, తడకలూరు గ్రామపంచాయతీ, దగ్రదతి మజరా, తడకలూరు గ్రామం వెలుపలి ఇల్లు: బిల్డింగ్‌తో కూడిన గ్రామం. 16 అంకనాలు లేదా 128 చదరపు గజాల ఖాళీ స్థలం, అందులో 12 అంకనాలు లేదా 864 చ.అ.లు, R.C.C. రూఫ్డ్ హౌస్, అసెస్‌మెంట్ నెం. 30 థెరిన్, ఈ ఇంటికి ఫిక్స్‌డ్ డోర్లు, డోర్ ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, వన్ ఫీట్ సైట్, కరెంట్ సర్వీస్ మొదలైనవి, మరియు అందులోని అన్ని సౌలభ్యం హక్కులతో సహా., తూర్పు: జలదంకి బ్రహ్మేంద్ర సైట్, పశ్చిమం: స్కూల్, ఉత్తరం నుండి శ్రీ హౌస్ ఆఫ్ సుమాంత్ నాయుడు, శ్రీ హౌస్ ఆఫ్ సుమన్ టు కొంత వరకు, దక్షణం: హౌస్ ఆఫ్ జలదకి శ్రీ సుమంత్ నాయుడు | | |
| (Loan A/C No.) 24660001954844, షేక్ ఖాదర్ భాష, షేక్ షహీన, షేక్ నాగూర్ | 08-Jul-25 Rs. 9,05,331/- 08-జూలై-25 నాటికి తొమ్మిది లక్షల ఐదు వేల మూడు వందల ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే | 24-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-డిస్ట్రిక్ట్, దగదర్తి మండలం, పెదపుట్టేడు (శ్రీరామపురం) గ్రామ పంచాయతీ పరిధి, పెదపుట్టేడు గ్రామం, సర్వే నెం. 282-2-1లోని సైట్, 1వ బ్లాక్ తోపు ఏరియా, అసెస్‌మెంట్ నెం. 365 గల ఇంటి స్థలం. ఈ సరిహద్దుల లోపల 18 అంకణములు లేదా 144 చదరపు గజముల స్థలంలో, అందులో 432 చదరపు అడుగుల ఆర్‌సిసి నిర్మాణ గృహం, ఈ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, పైకప్పు సామగ్రి, స్థలంపై ఉన్న కరెంట్ సర్వీస్ నెం. 3212320000781 మొదలైనవి, మరియు అందులోని అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: ప్రభుత్వ ఆసుపత్రి, పడమర: షేక్ మస్తాన్ యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం: విక్రేత యొక్క ఖాళీ స్థలం, దక్షణం: రాజా వీధి. | | |
| (Loan A/C No.) 23660001610224, అమరి ఆదిశేషయ్య, అమరి లక్ష్మమ్మ | 26-Sep-25 Rs. 5,05,972/- 25-సెప్టెంబర్-25 నాటికి ఐదు లక్షల ఐదు వేల తొమ్మిది వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే | 24-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** SPSR నెల్లూరు జిల్లా నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా అల్లూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం అల్లూరు మండలం అల్లూరు నగర్ పంచాయతీ అల్లూరుపేట సర్వే నం. 1942 లో 15 అంకణం లేదా 120 చదరపు గజాల స్థలం సరిహద్దు (ఆస్తి పన్ను రసీదు డోర్ నంబర్ 1-6-9 ప్రకారం). ఈ సరిహద్దుల లోపల 15 అంకణం లేదా 120 చదరపు గజాల ఖాళీ స్థలం 4 అంకణం లేదా 288 చదరపు అడుగుల RCC ఇల్లు పైకప్పు ఉన్న ఇల్లు మరియు 2 అంకణం లేదా 144 చదరపు అడుగుల-రాజజ షీట్ల నిర్మాణం ఈ ఇంటికి స్థిర తలుపులు తలుపు ఫ్రేమ్‌లు కిటికీలు సీలింగ్ మెటీరియల్స్ ఒక అడుగు స్థలం కరెంట్ సర్వీస్ మీటర్ సెక్యూరిటీ డిపాజిట్ ఎలక్ట్రికల్ ఫిట్టింగ్ వైరింగ్ లాట్రిన్ బాత్రూమ్ నాలుగు వైపుల కంపాండ్ గోడలు హ్యాండ్ పంప్ మొదలైనవి, అన్ని సౌలభ్య హక్కులతో సహా థెరిన్., తూర్పు: రోడ్డు, పడమర: అమరి శ్రీకాంత్ ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షణం: అమరి రామయ్య ఇల్లు | | |
| (Loan A/C No.) 24660001770700, చితులూరి మణికంత, చితులూరి స్పందన | 01-Sep-25 Rs. 6,35,171/- 01-సెప్టెంబర్-25 నాటికి ఆరు లక్షల ముప్పై ఐదు వేల నూట డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే | 24-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రెవెన్యూ డివిజన్, బుచ్చిరెడ్డిపాలెం సబ్ డిస్ట్రిక్ట్, దగదర్తి మండలం, పెదపుట్టేడు (శ్రీరాంపురం) గ్రామ పంచాయతీ పరిధిలోని, పెదపుట్టేడు మజరా పడిసన్‌పేట గ్రామంలోని సర్వే నెం. 756-1లో గల ఇంటి స్థలం అసెస్‌మెంట్ నెం. 969, ఈ క్రింది సరిహద్దుల లోపల ఉన్న 20 అంకణములు లేదా 160 చదరపు గజాల స్థలంలో, 216 చదరపు అడుగుల ఆర్‌సిసి నిర్మిత ఇల్లు మరియు 144 చదరపు అడుగుల ఏసిసి నిర్మిత ఇల్లు, ఈ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, విద్యుత్ కనెక్షన్ మొదలైన అన్ని హక్కులతో సహా, తూర్పు: సిమెంట్ రోడ్డు, పడమర: బెల్లమకొండ వెంకమ్మ ఇల్లు, ఉత్తరం: బెల్లమకొండ ప్రమీల స్థలం, దక్షణం: బెల్లమకొండ పృథ్వీ రాజ్ స్థలం. | | |
| (Loan A/C No.) 23660002269218, దర్శిగుంట ఉదయ్ కుమార్, దర్శిగుంట ఉదయమ్మ | 29-Apr-25 Rs. 8,36,530/- 25-ఏప్రియల్-25 నాటికి ఎనిమిది లక్షల ముప్పై ఆరు వేల ఐదు వందల ముప్పై రూపాయలు మాత్రమే | 24-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** బుచ్చిరెడ్డిపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, కోవూరు మండలం, పటూరు గ్రామ పంచాయతీ పరిధి, పటూరు గ్రామం, ఎల్.పి. నెం. 373, సర్వే నెం. 256, అసెస్‌మెంట్ నెం. 934 గల ఇంటి స్థలం మొదలైనవి, ఈ క్రింది సరిహద్దుల లోపల, 18 అంకణములు లేదా 144 చదరపు గజాల స్థలంలో, 216 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి ఇల్లు మరియు 144 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఏసిసి ఇల్లు, హెచ్.ఎస్.సి. నెం. 3221304000861 కలిగి, అన్ని అమరికలతో పాటు, అందులో ఉన్న అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: దర్శిగుంట రామయ్య ఇల్లు మరియు స్థలం, పడమర: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: గిద్దలూరు చిన్న రామయ్య ఇల్లు మరియు స్థలం, దక్షణం: వన్నం చిన్న పెంచలయ్య ఇల్లు మరియు స్థలం. | | |
| (Loan A/C No.) 23660001758125, కర్రా వెంకయ్య, కర్రా శివ రావమ్మ | 25-Jul-25 Rs. 8,56,767/- 25-జూలై-25 నాటికి ఎనిమిది లక్షల యాభై ఆరు వేల ఏడు వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే | 24-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** సర్వే నెం. 123, అసెస్‌మెంట్ నెం. 166 గల స్థిరాస్తి యొక్క పూర్తి భాగం, దీని సరిహద్దులు: ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, దగదర్తి మండలం, చవటపుతేడు గ్రామ పంచాయతీ, చవటపుతేడు గ్రామం, సర్వే నెం. 123, ఇంటి అసెస్‌మెంట్ నెం. 166, స్థలం యొక్క సరిహద్దులు:- ఈ సరిహద్దుల లోపల 18 అంకణములు లేదా 144 చదరపు గజాల స్థలం, అందులో 504 చదరపు అడుగుల ఆర్.సి.సి. పైకప్పు గల ఇల్లు ఉంది. ఈ ఇంటికి అమర్చిన తలుపులు, ద్వారబంధాలు, కిటికీలు, సీలింగ్, సామగ్రి, ఒక అడుగు స్థలం, విద్యుత్ కనెక్షన్, హెచ్.ఎస్.సి. నెం. 331, మీటర్, సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, వైరింగ్, మరుగుదొడ్డి, స్నానాల గది, నాలుగు వైపులా ప్రహరీ గోడలు, చేతి పంపు మొదలైన వాటితో సహా, అందులోని అన్ని సులభతర హక్కులతో పాటు. తూర్పు: సిమెంట్ రోడ్డు, పడమర: చింతల ప్రభావతి ఇల్లు, ఉత్తరం: చింతల గొర్రిపోతు హరికృష్ణ ఇల్లు, దక్షణం: పోలిహెర్ల మస్తానయ్య ఇల్లు. | | |
| (Loan A/C No.) 23630000056533, ఈర్ల విల్సన్, ఈర్ల సువార్తమ్మ | 11-Jun-25 Rs. 4,58,863/- 04-జూన్-25 నాటికి నాలుగు లక్షల యాభై ఎనిమిది వేల ఎనిమిది వందల అరవై మూడు రూపాయలు మాత్రమే | 24-Jan-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** (నమోదిత సెటిల్‌మెంట్ దస్తావేజు ప్రకారం, తేదీ 02.06.2023 / డాక్యుమెంట్ నెం. 1192/2023 (శ్రీ ఎర్ల విల్సన్ తండ్రి ప్రభూదాస్ గారికి అనుకూలంగా) శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, అల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, అల్లూరు మండలం, నార్త్ ఆములూరు గ్రామ పంచాయతీ, నార్త్ ఆములూరు గ్రామం, సర్వే నెం. 16-2, అసెస్‌మెంట్ నెం. 93 గల ఆస్తి. ఈ సరిహద్దుల లోపల 30 అంకణములు లేదా 240 చదరపు గజముల స్థలంలో, 03 1/2 అంకణములు లేదా 252 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు మరియు 02 అంకణములు లేదా 144 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏసిసి షీట్లతో నిర్మించిన ఇల్లు, అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో సహా, అందులోని అన్ని సులభతర హక్కులతో పాటు. తూర్పు: చల్లా శివరామయ్య ఇల్లు, పడమర: చల్లా లక్ష్మమ్మ ఇల్లు, ఉత్తరం: సిసి రోడ్డు, దక్షణం: సి జె ఎఫ్ ఎస్ భూమి. | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు."

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి **AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్)** ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేది : 29/01/26 సం/-

స్థలం : నెల్లూర్, ఆంధ్రప్రదేశ్ అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## నిన్న గ్రీన్‌లాండ్, నేడు ఇరాన్!

డొనాల్డ్ ట్రంప్ విదేశాంగ విధానం ఎప్పుడూ ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి బేరసారాల తరహాలోనే కనిపిస్తుంది. గతంలో డెన్మార్క్ దేశానికి చెందిన గ్రీన్‌లాండ్ ద్వీపాన్ని కొనుగోలు చేస్తానంటూ ఆయన చేసిన ప్రతిపాదన ప్రపంచాన్ని విస్మయానికి గురిచేసింది. ఒక సార్వభౌమ దేశానికి చెందిన ప్రాంతాన్ని కొనుగోలు చేయాలను కోవడం ఆయన వ్యాపార దృక్పథానికి నిదర్శనం. అయితే డెన్మార్క్ ప్రభుత్వం ఈ ప్రతిపాదనను తిరస్కరించడంతో ఆయన తన పర్యటనను కూడా రద్దు చేసుకున్నారు. కానీ ఆ తర్వాత దావోస్ వేదికగా జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశంలో ట్రంప్ తన పంథాను మార్చుకున్నారు. గ్రీన్‌లాండ్ కొనుగోలు అంశంపై మొండిగా వెళ్లకుండా అక్కడ చర్చల ద్వారా సయోధ్యకు ప్రాధాన్యత ఇస్తామని చెబుతూనే ఆ వివాదాన్ని పక్కన పెట్టినట్లు సంకేతాలిచ్చారు. ఇది ఆయన దౌత్య వ్యూహంలో ఒక భాగమని విశ్లేషకులు భావిస్తారు.

గ్రీన్‌లాండ్ అంశం నుంచి దృష్టి మళ్లించిన ట్రంప్ ఇప్పుడు తన పూర్తి శ్రద్ధను ఇరాన్ వైపు మళ్లించారు. ఇరాన్ పాలకుల పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించే ట్రంప్ అదే సమయంలో ఆ దేశ ప్రజలకు మద్దతుగా నిలవడం గమనార్హం. ఇరాన్ అణు కార్యక్రమాలను నియంత్రించడమే లక్ష్యంగా ఆయన ఆర్థిక ఆంక్షలను విధిస్తూ మరోవైపు ఆ దేశంలో జరుగుతున్న నిరసనలకు బాహాటంగా నిలుస్తున్నారు. ఇరాన్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి ఆయన సైనిక బెదిరింపులను ఒక ఆయుధంగా వాడుతున్నారు. అయితే ఇక్కడ ఇరాన్ ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను గమనించి వారికి సహాయం అందుతుందని భరోసా ఇవ్వడం ద్వారా ఆయన ఇరాన్ పాలకులను ఏకాకిని చేసే ప్రయత్నం చేస్తున్నారు. గ్రీన్‌లాండ్ విషయంలో వెనక్కి తగ్గినట్లు కనిపించినా ఇరాన్ విషయంలో మాత్రం తన పట్టును మరింత బిగిస్తున్నారు.

ప్రస్తుతం ఇరాన్ అంతర్గత రాజకీయాల్లో వస్తున్న మార్పులను ట్రంప్ తనకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఇరాన్ ప్రజల భావప్రకటనా స్వేచ్ఛకు మరియు వారి నిరసనలకు అమెరికా పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా ఆ దేశంలో సమాచార వ్యవస్థపై ఆంక్షలు విధించినప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఇంటర్నెట్ సదుపాయం కల్పించే దిశగా అడుగులు వేయడం ఆయన వ్యూహ చతురతను తెలియజేస్తుంది. ఇరాన్ పాలక వ్యవస్థను ఆర్థికంగా దెబ్బతీస్తూనే ప్రజల సానుభూతిని పొందడం ద్వారా ఆ దేశంలో పెను మార్పులు తీసుకురావాలని ఆయన లక్ష్యం పెట్టుకున్నారు. ఈ పరిణామాలు అంతర్జాతీయ రాజకీయాల్లో అమెరికా ప్రాబల్యాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తాయనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

డొనాల్డ్ ట్రంప్ అనుసరించే విదేశాంగ విధానంలో ఒక స్పష్టమైన నమూనా కనిపిస్తుంది. ఆయన మొదట అత్యంత కఠినమైన హెచ్చరికలు చేస్తూ, అవతలి పక్షా న్ని తీవ్రమైన భయాందోళనలకు గురిచేస్తారు. అయితే, ఎప్పుడైతే ఇతర దేశాలు ఏకమై ఆయన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తాయో లేదా అంతర్జాతీయంగా గట్టి ప్రతిఘటన ఎదురవుతుందో, అప్పుడు ఆయన చాకచక్యంగా వెనక్కి తగ్గుతారు. దీనికి ఉత్తమ ఉదాహరణ గ్రీన్‌లాండ్ అంశం. ఈ ద్వీపాన్ని కొనుగోలు చేస్తామని, కుదరకపోతే సైనిక శక్తిని ఉపయోగిస్తామని, డెన్మార్క్ ఇతర ఐరోపా దేశాలపై భారీ సుంకాలను విధిస్తామని ఆయన మొదట హెచ్చరించారు. కానీ ఐరోపా దేశాలన్నీ ఐక్యంగా నిలబడి, నాటో కూటమి విచ్ఛిన్నం అవుతుందనే ఆందోళనలు వ్యక్తం కావడంతో, ఆయన దావోస్ వేదికగా తన పంథాను మార్చుకున్నారు. సైనిక చర్య ఉండబోదని ప్రకటిస్తూనే, అది కేవలం ఒక చిన్న ప్రతిపాదన మాత్రమేనని తగ్గించి చెబుతూ దౌత్యపరంగా వెనకడుగు వేశారు.

ఇదే తరహా వ్యూహాన్ని ఆయన ఇప్పుడు ఇరాన్ విషయంలోనూ ప్రయోగిస్తున్నారు. ఇరా న్ అణు కేంద్రాలపై దాడులు చేస్తామని, వినాశనం తప్పదని హెచ్చరిస్తూ భారీ నౌకాదళాన్ని ఆ ప్రాంతానికి పంపారు. అయితే ఇరాన్ గట్టిగా బదులిస్తామని హెచ్చరించడం, అలాగే గల్ఫ్ దేశాలు మరియు ఐరోపా సమాజం ఈ ఉద్రిక్తతలు ప్రాంతీయ అస్థిరతకు దారితీస్తాయని ఐక్యంగా ఆందోళన వ్యక్తం చేయడంతో ట్రంప్ గొంతులో మార్పు వచ్చింది. చర్చలకు రమ్మంటూ ఇరాన్ సుప్రీం లీడర్‌కు లేఖ రాయడం, ప్రజా నిరసనలకు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించడం ద్వారా ఆయన తన సైనిక హెచ్చరికల నుంచి దౌత్యపరమైన ఒత్తిడికి మళ్లారు. అంటే, ప్రత్యర్థిని ఒక స్థాయి వరకు భయపెట్టి, అంతర్జాతీయ సమాజం ఏకమైనప్పుడు లేదా ఆర్థిక మార్కెట్లు ప్రభావితమైనప్పుడు, ఆయన తన దూకుడును తగ్గించుకుని ఒక ఒప్పందం కోసం ప్రయత్నించడం ట్రంప్ మార్క్ రాజనీతిలో ప్రధాన భాగం.

ఇప్పుడు ఇరాన్ విషయంలో కూడా అదే జరుగుతోంది. భారీ యుద్ధం వస్తుందని బెదిరించి, చివరి నిమిషంలో ప్రపంచ దేశాల ఒత్తిడి మేరకు వెనక్కి తగ్గినట్లు కనిపి స్తూనే, ఇరాన్‌ను చర్చల మేజా వద్దకు తీసుకురావడం ఆయన అసలు ప్లాన్. బెదిరిం చడం, ఇతర దేశాల నుంచి ప్రతిఘటన ఎదురైనప్పుడు తెలివిగా వెనక్కి తగ్గి శాంతి దూతగా మారడం ద్వారా ఆయన తన పనులను సాధించుకుంటున్నారు. ఈ విదేశా ంగ నీతి ప్రపంచ దేశాలను అయోమయంలో పడేసినప్పటికీ, ట్రంప్ దృష్టిలో ఇది అమెరికా ప్రయోజనాలను కాపాడే ఒక శక్తివంతమైన వ్యాపార వ్యూహం మాత్రమే.

డొనాల్డ్ ట్రంప్ అనుసరించే ఈ వ్యూహంలో మరో కోణం ఏమిటంటే, ప్రపంచ దేశాలు గట్టిగా ఎదురుతిరిగినప్పుడు ఆయన తన దూకుడును తగ్గించుకోవడమే కాకుండా, ఆ వైఫల్యాన్ని కూడా ఒక విజయంగా మార్చుకోవడానికి ప్రయత్నిస్తారు. గ్రీన్‌లాండ్ విషయంలో ఐరోపా దేశాల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో ఆయన వెనక్కి తగ్గారు. సరిగ్గా అదే విధంగా, ఇప్పుడు ఇరాన్ విషయంలో కూడా ఇతర అగ్ర రాజ్యాలు మరియు ఐరోపా కూటమి ఏకమై అమెరికా చర్యలను తప్పుబట్టడంతో ఆయన తన పంథాను మార్చుకున్నారు. మొదట యుద్ధం తప్పదన్నట్లుగా మాట్లాడి, ఆ తర్వాత ప్రపంచ దేశాల ఒత్తిడి పెరగగానే నేను శాంతిని కోరుకుంటున్నాను అని ప్రకటించడం ఆయన శైలి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, ఇతర దేశాలు ఎప్పుడైతే ఒక కూటమిగా ఏర్పడి అమెరికా ఆధిపత్యాన్ని ప్రశ్నిస్తాయో, అప్పుడు ట్రంప్ తన వ్యూహాన్ని మార్చుకుని తనను తాను ఒక మంచి సంప్రదింపుదారుడిగా చిత్రీకరించుకుంటారు.

ఈ క్రమంలోనే ఆయన గతంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు పారిస్ వాతావరణ ఒప్పందం వంటి దాదాపు 70 అంతర్జాతీయ సంస్థలు మరియు ఒప్పందాల నుంచి తప్పుకోవడం లేదా తప్పుకుంటానని బెదిరించడం జరిగింది. దీని వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం ఏమిటంటే, అమెరికా ఇచ్చే నిధులను ఆయుధంగా వాడుకుని ఆ సంస్థలపై ఒత్తిడి తీసుకురావడం. అయితే, ఎప్పుడైతే ఆయా సంస్థలు లేదా ఇతర సభ్య దేశాలు ఆయన బెదిరింపులకు లొంగకుండా తమ పంథాలోనే కొనసాగుతాయో, అప్పుడు ట్రంప్ ఆ సంస్థల వల్ల అమెరికాకు నష్టమని చెబుతూ బయటకు వచ్చేస్తారు. గ్రీన్‌లాండ్ విషయంలో డెన్మార్క్ ఇతర ఐరోపా దేశాల మద్దతుతో దృఢంగా నిలబడటం వల్లనే ట్రంప్ ఆ ఆలోచనను విరమించుకోవాల్సి వచ్చింది. ఇప్పుడు ఇరాన్ విషయంలో కూడా చైనా, రష్యా వంటి దేశాలతో పాటు ఐరోపా సమాజం కూడా ఏకమవుతుండటంతో ఆయన తన సైనిక చర్యల కంటే ఆర్థిక మరియు దౌత్యపరమైన ఒత్తిడికే ప్రాధాన్యత ఇస్తున్నారు.ట్రంప్ రాజకీయ ప్రయాణాన్ని గమనిస్తే ఆయన ఎప్పుడూ ఒక అస్థిరమైన దౌత్యాన్ని అనుసరిస్తుంటారు. మొదట గరిష్ట స్థాయిలో ఉద్రిక్తతను సృష్టించి, ఆ తర్వాత ప్రత్యర్థులు మరియు ప్రపంచ దేశాలు ఐక్యంగా నిలబడినప్పుడు తన నిర్ణయాన్ని మార్చుకుని లేదా సవరించుకుని దౌత్యపరమైన వెనకడుగు వేయడం ఆయనకు అలవాటు. గ్రీన్‌లాండ్ నుంచి ఇరాన్ వరకు ఆయన అనుసరించిన ప్రతి చర్యలోనూ ఈ వెనక్కి తగ్గే తత్వం స్పష్టంగా కనిపిస్తుంది. ఇతర దేశాలు ఐక్యంగా ఉన్నంత కాలం ట్రంప్ తన దూకుడును ప్రదర్శించి, ఆపై తెలివిగా విరమించుకుంటారని అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ విధంగా ఆయన బెదిరింపులు చేయడం, ప్రపంచం ఎదురుతిరిగినప్పుడు వెనక్కి తగ్గడం అనేది ఇప్పుడు ఒక ప్రపంచ స్థాయి దౌత్య నమూనాగా మారిపోయింది.

# ఆకాశ ప్రయాణం... అడుగుడుగునా మృత్యుపాశం

■ భారత రాజకీయ యవనికపై తీరని లోటును మిగిల్చిన ప్రముఖులు ■ హఠాత్తుగా మారుతున్న వాతావరణం పైతం ప్రత్యేక కారణం ■ భద్రత ప్రాధాన్యత గా నిర్మితమైన చార్టర్డ్ విమానాలు ■ వరుసగా జరుగుతున్న ప్రమాదాలను అరికట్టడానికి ప్రయత్నాలు ■ వరుస ప్రమాదాల పాఠాలు మనకు నేర్పుతున్న గుణపాఠాలు



**తేజస్విని**
**హైదరాబాద్**

మహారాష్ట్ర రాజకీయాల్లో ధ్రువతారగా వెలిగిన అజిత్ పవార్ మరణం భారత రాజకీయ యవనికపై తీరని లోటును మిగిల్చింది. నిన్న జరిగిన ఘోర విమాన ప్రమాదంలో ఆయనతో పాటు మరో నలుగురు మరణించడం దేశవ్యాప్తంగా విషాదాన్ని నింపింది.



**అజిత్ పవార్ మరణం :** పూణే జిల్లాలోని బారామతి విమానాశ్రయం సమీపంలో అజిత్ పవార్ ప్రయాణిస్తున్న చిన్న విమానం ప్రమాదానికి గురైంది. ముంబై నుంచి వస్తున్న ఈ విమానం రన్‌వేపై దిగుతున్న సమయంలో అదుపు తప్పి పేలిపోయింది. ఆ సమయంలో దట్టమైన పొగమంచు ఉండటంతో విమానాన్ని నడుపుతున్న వారికి దారి సరిగ్గా కనిపించలేదని ప్రాథమికంగా గుర్తించారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో విమానంలోని అందరూ అక్కడికక్కడే మరణించారు.

**విమాన ప్రమాదాల్లో మరణించిన భారతీయ ప్రముఖులు :** భారత రాజకీయ చరిత్రలో ఆకాశ ప్రయాణాలు ఎందరో గొప్ప నాయకులను మనకు దూరం చేశాయి. దశాబ్దాలుగా జరుగుతున్న ఈ ప్రమాదాల్లో ముఖ్యులు:



**నేతాజీ సుభాష్ చంద్రబోస్:**
1945లో తైవాన్ వద్ద జరిగిన విమాన ప్రమాదంలో ఆయన మరణించారని చరిత్ర చెబుతోంది. ఇది దేశ చరిత్రలోనే అత్యంత వివాదాస్పద మరియు విషాదకర సంఘటన.



**సంజయ్ గాంధీ:**
1980లో ఢిల్లీ సమీపంలో జరిగిన చిన్న విమాన ప్రమాదంలో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ కుమారుడు సంజయ్ గాంధీ మరణించారు.



**మాధవరావు సింధియా:**
2001లో ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ సమీపంలో జరిగిన విమాన ప్రమాదంలో కేంద్ర మాజీ మంత్రి మాధవరావు సింధియా కన్నుమూశారు.



**జి.ఎమ్.సి. బాలయోగి:**
ఆంధ్రప్రదేశ్ కు చెందిన లోక్ సభ స్పీకర్ బాలయోగి 2002లో కృష్ణా జిల్లాలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు.



**వై.ఎస్. రాజశేఖర రెడ్డి:**
2009లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నల్లమల అడవుల్లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన మరణించడం తెలుగు రాష్ట్రాల్లో పెను విషాదాన్ని నింపింది.



**జనరల్ బిపిన్ రావత్:**
దేశ రక్షణ రంగ అధిపతిగా ఉన్న రావత్ 2021లో తమిళనాడులోని కునూర్ వద్ద జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో అసువులు బాశారు.



**ఎస్. మోహన్ కుమారమంగళం:**
1973లో ఢిల్లీ సమీపంలో జరిగిన విమాన ప్రమాదంలో అప్పటి కేంద్ర ఉక్కు మరియు గనుల శాఖ మంత్రి మోహన్ కుమారమంగళం మ-రణించారు. ఇది ఆ కాలంలో పెద్ద సంచలనం సృష్టించింది.



**సురేంద్ర నాథ్:**
1994లో పంజాబ్ గవర్నర్‌గా ఉన్న సురేంద్ర నాథ్, హిమాచల్ ప్రదేశ్‌లోని కులు లోయలో జరిగిన విమాన ప్రమాదంలో తన కుటుంబ సభ్యులతో సహా మరణించారు. వాతావరణం అనుకూలించకపోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణం.



**సి. బాలకృష్ణన్ పిళ్లై మరియు సి. సత్యనారాయణ:**
2001లో మాధవరావు సింధియాతో పాటే ప్రయాణిస్తున్న మరికొందరు కీలక నాయకులు కూడా అదే విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు.



**ఓ.పి. జిందాల్ మరియు వేద్ ప్రకాష్ గోయల్:**
2005లో హర్యానాకు చెందిన విద్యుత్ శాఖ మంత్రి ఓ.పి. జిందాల్ మరియు హర్యానా మాజీ మంత్రి వేద్ ప్రకాష్ గోయల్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ సాంకేతిక లోపం వల్ల కూలిపోయింది. ఈ ప్రమాదంలో వారు మరణించారు.



**దోర్జీ ఖండూ:**
2011లో అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న దోర్జీ ఖండూ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ తవాంగ్ సమీపంలో గాలిలో అదృశ్యమైంది. ఐదు రోజుల తర్వాత ఆయన మృతదేహాన్ని మంచు కొండల్లో గుర్తించారు.

**కారణాలు:** రాజకీయ నాయకులు ప్రయాణించే విమానాలు లేదా హెలికాప్టర్లు ప్రమాదానికి గురవడానికి కొన్ని ప్రత్యేక కారణాలు విశ్లేషకులు చెబుతుంటారు: తక్కువ ఎత్తులో ప్రయాణించడం: హెలికాప్టర్లు సాధారణంగా తక్కువ ఎత్తులో ప్రయాణిస్తాయి. అటవీ ప్రాంతాల్లో లేదా కొండ ప్రాంతాల్లో ప్రయాణ ిస్తున్నప్పుడు హఠాత్తుగా మారుతున్న వాతావరణం వల్ల చెట్లను లేదా కొండలను ఢీకొనే ప్రమాదం ఉంటుంది.

ప్రమాదకరమైన ల్యాండింగ్ ప్రదేశాలు: నాయకులు తరచుగా మారుమూల ప్రాంతాలకు వెళ్తుంటారు. అక్కడ సరైన విమానాశ్రయాలు ఉండవు. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లపై దిగేటప్పుడు దుమ్ము లేదా గాలి ఒత్తిడి వల్ల ప్రమాదాలు జరుగుతుంటాయి.

**ఒత్తిడి మరియు వేగం:** ఎన్నికల ప్రచారాల సమయంలో లేదా అత్యవసర పనుల మీద వెళ్తున్నప్పుడు, వాతావరణం బాగోలేకపోయినా పైలట్లపై ఒత్తిడి తెచ్చి విమానాన్ని నడిపించడం కూడా ప్రాణాంతకమవుతోంది.

**విమాన ప్రమాదాల నివారణకు మార్గాలు :** వరుసగా జరుగుతున్న ఈ ప్రమాదాలను అరికట్టడానికి విమానయాన రంగం కొన్ని కఠినమైన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. ముఖ్యంగా నాయకులు ప్రయాణించే చార్టర్డ్ విమానాల విషయంలో భద్రత ప్రాధాన్యత సంతరించుకుంది.

**వాతావరణ పరిస్థితుల విశ్లేషణ :** విమానం దిగడానికి కావాల్సిన దృశ్యమానత లేనప్పుడు బలవంతంగా ల్యాండింగ్ చేయడానికి ప్రయత్నించకూడదు. వాతావరణం అనుకూలించనప్పుడు ప్రత్యామ్నాయ విమానాశ్రయాలకు వెళ్లడం ఉత్తమం. అజిత్ పవార్ ప్రమాదంలో పొగమంచు పాత్ర ఉందని తేలడంతో, ఇలాంటి సమయాల్లో అధునాతన రాడార్ వ్యవస్థల అవసరం పెరిగింది.

**సాంకేతిక నిర్వహణ – తనిఖీ :** ప్రతీ విమానం ప్రయాణించే ముందు దాని ఇంజిన్ మరియు ఇతర సాంకేతిక భాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి. విమానం వయస్సును పరిగణనలోకి తీసుకుని, పాతబడిన విమానాల వాడకాన్ని నియంత్రించాలి. ముఖ్యంగా ప్రైవేట్ సంస్థల విమానాల విషయంలో ప్రభుత్వ పర్యవేక్షణ పెరగాలి.

**పైలట్ల నైపుణ్యం – విశ్రాంతి :** చాలా ప్రమాదాలు మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయి. పైలట్లు తీవ్ర ఒత్తిడిలో ఉన్నప్పుడు లేదా నిద్రలేమితో ఉ న్నప్పుడు విమానాలను నడపడం ప్రమాదకరం. వారికి అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడంలో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా ప్రాణనష్టాన్ని అరికట్టవచ్చు.

**భద్రతా పరికరాల ఆధునీకరణ :** చిన్న విమానాశ్రయాల్లో కూడా రన్‌వేపై దిగడానికి సహకరించే అధునాతన ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్ వంటి పరికరాలను ఏర్పాటు చేయాలి. దీనివల్ల పొగమంచు ఉన్న సమయంలో కూడా విమానాలు సురక్షితంగా దిగడానికి అవకాశం ఉంటుంది. ప్రమాదాలను నివా రించడానికి కేవలం సాంకేతిక మార్పులు సరిపోవు, మానసిక సిద్ధత కూడా అవసరమని నిపుణులు చెబుతున్నారు. రాజకీయ నాయకులు తమ పర్యటనల సమయంలో సమయాన్ని ఆదా చేసుకోవడానికి వాతావరణం ప్రతికూలంగా ఉన్నప్పటికీ ప్రయాణం కొనసాగించాలని పైలట్లపై ఒత్తిడి తెస్తుంటారు. ఇలాంటి సందర్భాల్లో పైలట్లు నిర్ణయాధికారాన్ని కలిగి ఉండాలి. వాతావరణం సరిగ్గా లేనప్పుడు ప్రయాణం వాయిదా అనే నిర్ణయం తీసుకునే పూర్తి స్వేచ్ఛ వారికి ఉండాలి. అజిత్ పవార్ ఘటనలో కూడా పొగమంచు వల్ల ప్రమాదం జరిగిందని భావిస్తున్న నేపథ్యంలో, ఇలాంటి నిర్ణయాధికారాల ప్రాముఖ్యత మరింతగా పెరిగింది. ప్రతీ ముఖ్యమైన వ్యక్తి ప్రయాణించే సమయంలో విమానయాన సంస్థలు ఒక భద్రతా అధికారిని నియమించి, ఆయన అనుమతి ఉంటేనే విమానం గాల్లోకి లేచేలా నిబంధనలు తీసుకురావాలి.

భవిష్యత్తులో మన నాయకులను కాపాడుకోవడానికి ప్రతీ విమానం మరియు హెలికాప్టర్ లో బ్లాక్ బాక్స్ వంటి పరికరాలు తప్పనిసరిగా పని చేసేలా చూడాలి. ప్రమాదం జరిగిన తర్వాత కారణాలను విశ్లేషించడం కంటే, ప్రమాదం జరగకుండా ముందే హెచ్చరించే వ్యవస్థలను అభివృద్ధి చేయాలి. ముఖ్యంగా విమానాల్లో మంటలు చెలరేగినప్పుడు ఆటోమేటిక్ గా ఆర్పివేసే అధునాతన సాంకేతికతను జోడించాలి. అజిత్ పవార్ ప్రయాణించిన విమానం ల్యాండింగ్ సమయంలో మంటల్లో చిక్కుకోవడం చూస్తుంటే, అగ్నిప్రమాద నివారణా చర్యల్లో ఉన్న లోపాలు కనిపిస్తున్నాయి. ఈ సంఘటనల నుంచి పాఠాలు నేర్చుకుని, భారత విమానయాన రంగం తన భద్రతా ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయికి పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ప్రముఖ రాజకీ య నాయకులు ప్రయాణించే విమానాలు లేదా హెలికాప్టర్ల భద్రత విషయంలో దేశవ్యాప్తంగా ఒకే రకమైన నిబంధనలు అమలు చేయాల్సిన సమయం ఆసన్నమైంది. సాధారణంగా రాష్ట్ర ముఖ్యమంత్రులు లేదా కేంద్ర మంత్రుల ప్రయాణాల కోసం ఉపయోగించే విమానాల వయస్సును పదేళ్లకు మించకుం డా చూడాలి. చాలా సందర్భాల్లో ప్రైవేట్ సంస్థల నుంచి అద్దెకు తీసుకునే విమానాలు పాతవి కావడం వల్ల లేదా వాటి నిర్వహణ సరిగ్గా లేకపోవడం వల్ల సాంకేతిక లోపాలు తలెత్తుతున్నాయి. అజిత్ పవార్ ప్రమాదానికి గురైన విమానం యొక్క నిర్వహణ రికార్డులను పరిశీలిస్తే, గతంలో కూడా కొన్ని చిన్నపాటి లోపాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇటువంటి వాటిని నిర్లక్ష్యం చేయడం వల్లే ప్రాణాంతక ప్రమాదాలు సంభవిస్తున్నాయి.ప్రమాదాల నివారణలో మరొక ముఖ్యమైన అంశం ఏమిటంటే రాత్రి వేళ ప్రయాణాలు మరియు ప్రమాదకర భౌగోళిక ప్రాంతాలు. పర్వత ప్రాంతాలు లేదా దట్టమైన అడవులు ఉన్న చోట హెలికాప్టర్లు ప్రయాణించేటప్పుడు వాటికి దారి చూపే వ్యవస్థలు అత్యంత ఆధునికంగా ఉండాలి. గతంలో రాజశేఖర రెడ్డి లేదా దోర్జీ ఖండూ మరణిం చిన ఘటనల్లో హెలికాప్టర్లు దారి తప్పి కొండలను ఢీకొనడం మనం చూశాం. ఇలాంటివి జరగకుండా ఉండటానికి ప్రతీహెలికాప్టర్‌లోనూ భూభాగాన్ని ముం దుగానే గుర్తించి హెచ్చరించే వ్యవస్థలు ఉండాలి. ఈవ్యవస్థలు విమానం లేదా హెలికాప్టర్ ఏదైనా అడ్డంకికి దగ్గరగావెళ్తున్నప్పుడు పైలట్‌నుఅప్రమత్తం చేస్తా యి. విమాన ప్రమాదాల నివారణకు కేవలం యంత్రాలు మాత్రమే కాకుం డా, క్షేత్రస్థాయిలో ఉండే విమానాశ్రయ సిబ్బంది అప్రమత్తత కూడా చాలా కీలకం. చిన్న పట్టణాల్లో ఉండే విమానాశ్రయాల్లో అగ్నిమాపక దళాలు మరి యు అత్యవసర వైద్య సేవలు ఎప్పుడూ సిద్ధంగా ఉండాలి. అజిత్ పవార్ విమానం మంటల్లో చిక్కుకున్నప్పుడు, అక్కడి సిబ్బంది వేగంగా స్పందించి ఉ ంటే ప్రాణనష్టం కొంతైనా తగ్గి ఉండేదని కొందరు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా ఉండాలంటే, విమా నయాన సంస్థలు, ప్రభుత్వం మరియు నాయకులు అందరూ కలిసి భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చే సంస్కృతిని అలవరచుకోవాలి. విమాన ప్రమాదాల నివారణలో అత్యంత కీలకమైన అంశం బ్లాక్ బాక్స్ విశ్లేషణ. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు అసలు ఏం జరిగిందో తెలుసుకోవడానికి ఈ పరికరం ప్రాణవా యువులా పనిచేస్తుంది. ఇందులో ఉండే విమాన సమాచార రికార్డర్ మరియు పైలట్ల సంభాషణల రికార్డర్ ద్వారా ప్రమాదానికి ముందు విమానంలో తలెత్తిన సాంకేతిక మార్పులను, పైలట్లు తీసుకున్న నిర్ణయాలను అర్థం చేసుకోవచ్చు. అజిత్ పవార్ ప్రమాదానికి సంబంధించి కూడా ఈ పరికరం ఇచ్చే సమాచా రమే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా నిరోధించడానికి పునాది అవుతుంది.ప్రమాదాలను తగ్గించడానికి అంతర్జాతీయ స్థాయిలో అనుసరిస్తున్న సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను మన దేశంలో కూడా ప్రతి చిన్న విమానయాన సంస్థ విధిగా పాటించేలా చూడాలి. దీని ప్రకారం, ప్రతి విమాన ప్రయాణానికి ముందు ఒక రిస్క్ అసెస్‌మెంట్ ఫారమ్ నింపాల్సి ఉంటుంది. అంటే వాతావరణం, పైలట్ అనుభవం, విమానం పరిస్థితి వంటి అంశాలకు మార్కులు ఇచ్చి, ఆ మార్కులు ఒక నిర్దిష్ట స్థాయి కంటే తక్కువగా ఉంటే ఆ ప్రయాణాన్ని రద్దు చేయాలి. నాయకుల ప్రయాణాల విషయంలో ఈ నిబంధనలను ఎట్టి పరిస్థితుల్లోనూ సడలించకూడదు.అలాగే, పైలట్ల నిరంతర శిక్షణ కోసం భారీ పెట్టుబడులు పెట్టాలి. కేవలం విమానం నడపడమే కాకుండా, ఇంజిన్ విఫలమైనప్పుడు లేదా హఠాత్తుగా మంటలు చెలరేగినప్పుడు సెకన్ల వ్యవధిలో ఎలా స్పందించాలో వారికి సిమ్యులేటర్ల ద్వారా శిక్షణ ఇవ్వాలి. అజిత్ పవార్ విమానం విషయంలో ల్యాండింగ్ సమయంలో సమస్య తలెత్తినప్పుడు పైలట్ తీసుకున్న నిర్ణయాలపై విచారణ జరుగుతోంది. ఇలాంటి అత్యవసర సమయాల్లో పైలట్లు ఒత్తిడికి లోనవ్వకుండా ఉండటానికి వారికి మానసిక దృఢత్వ పరీక్షలు కూడా నిర్వహించాలి.

సాంకేతికత ఎంత పెరిగినా ప్రకృతి వైపరీత్యాల ముందు మనిషి పోరాటం కష్టతరమే. కానీ, ఆధునిక సమాచార వ్యవస్థలను ఉపయోగించుకోవడం ద్వారా ముప్పును ముందే ఊహించవచ్చు. కృత్రిమ మేధ సహాయంతో వాతావరణ మార్పులను నిమిషాల వ్యవధిలో అంచనా వేసే సాఫ్ట్‌వేర్‌లను విమానాల్లో అమర్చాలి. గ్రీన్‌లాండ్ దౌత్యం నుంచి ఇరాన్ ఉద్రిక్తతల వరకు ప్రపంచం ఎలా మారుతుందో చూస్తున్నాం, అదే విధంగా విమానయాన భద్రతలో కూడా విప్లవాత్మక మార్పులు రాకపోతే మనం మరిన్ని అమూల్యమైన ప్రాణాలను కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ వరుస ప్రమాదాలు మనకు నేర్పుతున్న పాఠం ఒక్కటే: భద్రత విషయంలో చిన్న పొరపాటుకు కూడా తావుండకూడదు.

# హిందువుల ఐక్యతకు, భక్తి పారవశ్యానికి ప్రతీకగా రామ మందిర్!

- బుగ్గన మధుసూదనరెడ్డి,
(9000369660)

హిందూ బంధువులందరిని ఎట్టకేలకు ఏకతాటిపై నిలిపిన అత్యంత మహిమాన్వితమైన అయోధ్యలోని రామ జన్మభూమి ఆలయం! అదేం కాల మహిమనో,భగవతాను గ్రహమో కానీ ఇంతకాలం చెట్టుకొకరు, పుట్టకోకరులా,ఎవరికి వారే యమున తీరు లాగా మెలిగిన హిందూ బంధువులు అయోధ్యలోని రామ జన్మభూమి ఆలయ నిర్మాణం జరిగి, బాలరాముని విగ్రహ ప్రతిష్ట జరిగిన పుణ్యమా అని దేశ, విశ్వ వ్యాప్తంగా వున్న ఆశేష హిందూ బంధువులంతా ఏకతాటిపై నిలిచి, అల్లా వుద్దీన్ అద్భుత దీపంలా నమ్మశక్యం కానీ రీతిలో తమ ఐక్యతను, సోదరభావాన్ని,భక్తి పారవశ్యాన్ని గతంలో ఎన్నడూ లేని విధంగా చాలా గొప్పగా చాటారు అంటే అంతా ఆ సాక్షాత్తు శ్రీరామచంద్రుని మహిమే, ఆశీర్వాదమే అనడంలో ఎలాంటి సందేహనికి తావులేదు.

అందుకు ప్రబల నిదర్శనమే మన భారతదేశంలోని కొట్లాది మంది హిందూ బంధువులు అంతా తలో చెయ్యి వేసి దాదాపు 4000 కోట్ల రూపాయలను చందాల రూపంలో ఆలయ నిర్మాణానికి ఎంతో భక్తి, శ్రద్దలతో పంపించారు అంటే వారంతా ఏ స్థాయిలో భక్తి భావాన్ని, హిందూ సోదర,సోదరిమణుల బలాన్ని, ఒకే మాట ఒకే బాట అనే ఆదర్శ సూత్రాన్ని అత్యంత గొప్పగా చాటిచెప్పారో మనందరికి బహు బాగా తేటతెల్ల మయ్యింది, చాలా స్పష్టంగా తెలియజేసింది కూడా.

ముఖ్యంగా అయోధ్యలోని అత్యంత చరిత్రాత్మిక ప్రాంతమైన శ్రీరామ జన్మభూమి దేవాలయ నిర్మాణాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ తోడ్పాటు ఏమాత్రం లేకుండా కేవలం దేశ వ్యాప్తంగా వున్న హిందూ బంధువులు చందాల రూపంలో ఇచ్చిన 2000 కోట్ల రూపాయల సొమ్ముతోనే పూర్తి చేయడం అనేది ఎంతైనా ఆదర్శమైన,స్ఫూర్తిదాయకమైన,హర్షణీయమైన విషయం. అదేవిధంగా ఆశేష హిందూ ప్రజలు ఈ అత్యంత ప్రతిష్టాత్మకమైన రామ మందిర నిర్మాణానికి కేవలం కాసులు, డబ్బు ఇవ్వడంతోనే సరిపెట్టుకోలేదు, బాలరాముని విగ్రహానికి కిరీటం పొదగడం మొదలుకొని,బంగారు ఉ ంగరాలు,దండలు,కంకణాలు ఇతరాత్ర ఆభరణాలు,ప్రసాదాలు,అత్యంత భారీ పొడవు గల అగర్ బత్తిలు,దేవుడి గంటలు, ఫర్నిచర్ వంటి అనేక వస్తువులను, పదార్థాలను, భక్తులకు అన్నదానానికి సరిపడే పప్పు దాన్యాలను బహుమానంగా సాక్షాత్తు ఆ శ్రీరామచంద్రునికి సమర్పించారు అంటే ఎంతగా,ఎంతటి అసాధారణ స్థాయిలో ఆధ్యాత్మికత అడుగడుగున మూర్తిబ వించేలా, పరిమలించేలా,శ్రీరామచంద్రుని పట్ల ఎలాంటి భక్తిభావంతో కూడిన తన్మయ్యత్వం వారు చెంది వున్నారో, వారిలో భగవంతుని పట్ల,ఆ ధర్మప్రభువు శ్రీరాముని పట్ల ఎలాంటి పవిత్ర భావం పొడచూపిందో, వెల్లివిరిసిందో మనం ఇట్టే ఒక అవగాహనకు రావొచ్చు.

అంతేకాదు ఈ నెల జనవరి 22 న అయోధ్యలోని శ్రీరామజన్మభూమి ఆలయంలో జరిగిన బాలరాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరిం చుకొని మన భారతదేశంలో ఏ మూల చూసిన, ఏ ప్రాంతంలో చూసిన అంతా రామజపమే, సర్వత్ర రామ మయమే,ప్రతి ఒక్క హిందూ బంధువుల గృహల పై శ్రీరామచంద్రుని జెండాలు ఎగురవేయడం దగ్గర నుంచి,ఆ రోజు సాయింకాలం ప్రతి ఒక్క హిందూ బంధువుల ఇంటి ముందు దీపాలు వెలిగించడం, శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ వారు ఎంతో వ్యయ ప్రయాసనోలార్చి రామాలయంలో అయా విగ్రహాలకు పూజ జరిపించిన అక్షింతలను దేశంలోని ప్రతి హిందూ బంధువులకు పంపిన అత్యంత పవిత్రమైన, మహిమాన్వితమైన అక్షింతలతో తమ కంటే చిన్నవారిని ఆశీర్వదించడం,తమ కంటే పెద్ద వారి నుంచి ఆశీర్వచనాలు అందుకోవడం ఇలా ప్రతి కార్యం కూడా సాక్షాత్తు ఆ శ్రీరామచంద్రునితో ముడిపడినదే, ఇంకా ఆ రోజు జై శ్రీరామ్ అంటూ యావత్తు హిందూ యువత బైక్ ర్యాలీలు చేస్తూ కేరింతలు కొట్టడం, రామ జపం చేస్తూ, శ్రీరామచంద్రుని పాటలకు డప్పులతో నృత్యం చేస్తూ,చిన్న పిల్లల నుంచి పండు ముసలి వాళ్ళ వరకు కూడా చిన్న,పెద్ద అనే తేడా ఏమి లేకుండా ప్రతి ఒక్కరూ శ్రీరామచంద్రుని పట్ల తమ అంచెలంచెల భక్తి విశ్వాసాన్ని అత్యంత శోభయానంగా,అంగ,రంగ వైభవంగా చాటుకున్నారు అనే మాట సత్య దూరం కాదు.

ఏదిఏమైన అయోధ్యలోని సాక్షాత్తు ఆ శ్రీరామచంద్రుని జన్మభూమి అయిన శ్రీరామజన్మభూమి ప్రాంతంలో అక్రమంగా వెలసిన బాబ్రీ మసీదు స్థానంలో అత్యంత సుందరంగా,మనోహరంగా రామ మందిర నిర్మాణం జరగాలనే 500 ఏళ్ల నాటి దీక్షను, స్వప్నాన్ని, చిరకాలవాంఛను ఆశేష హిందూ బంధువులు, కర సేవకులు తమ సుదీర్ఘ పోరాటంతో సాకారం చేసుకున్న



తీరు ఎప్పటికి చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగినది, ఒక విధంగా చెప్పాలంటే నభూతో న భవిష్యత్ అని నిస్సందేహంగా చెప్పవచ్చు.

ఏమైనా ఇంత కాలానికి, ఎట్టకేలకు హిందూ బంధువులంతా అనైక్యత అనే ఆనారోగ్యకరమైన, వినకూడని పదానికి శాశ్వత వీడ్కోలు పలికి, తాళం వేసి,ఐక్యత అనే రాగాన్ని అందుకోవడం యావత్తు హిందూ ప్రపంచానికి ఒక గొప్ప శుభ పరిణామం అనడంలో ఎలాంటి సందేహం లేదు.అన్నింటికి మించి ముమ్మందు కూడా సరిగ్గా ఇలాగే కోట్లాది మంది హిందూ బంధువులంతా సంఘటితమై, కలిస్తే నిలుస్తాం, విడిపోతే పడిపోతాం అనే సామాజిక సందేశానికి మనసా,వాచ, కర్మణ కట్టుబడి పలు దార్మిక, పవిత్రమైన కార్యక్రమాలను అనేకం నిర్వహిస్తూ మరో పది కాలాల పాటు ఐకమాత్యమే మహా బలం అనే నీతి సూత్రానికి కట్టుబడి, పట్టం కట్టి అత్యంత దిగ్విజయంగా, సమర్థవంతంగా హిందూ బంధువులు అంతా తమ జీవన యాత్రను, జీవిత రథచక్రాన్ని ముందుకు తీసుకెళ్లే గురుతర బాధ్యత ప్రతి ఒక్క హిందూ బంధువుల యొక్క భుజస్కంధాలపై ఎంతైనా వుంది. జై శ్రీరామ్! హిందువుల ఐక్యత వర్ధిల్లాలి మరో 500 ఏళ్ల పాటు!

## ప్రభుత్వ పండుగలుగా కులదేవతల పండుగలా?

ఈరోజు దేవతలుగా పూజలందుకుంటున్నవారి పుట్టుక చూడండి. పూర్వం రకరకాల కారణాలతో చనిపోయినవారిని ఈరోజు దేవతలుగా పూజిస్తున్నారు.అలాంటివారిలో బెజవాడ కణకదుర్గమ్మ ఒకరు...చూడండి .. బెజవాడ కనదుర్గమ్మగురించి నేలటూరి వెంకటరమణయ్యగారు తన సౌత్ ఇండియన్ టెంపుల్స్ అని పరిశోధనా గ్రంథంలో ఇట్లువ్రాసిరి. (సురవరం ప్రతాపరెడ్డిగారు వ్రాసిన ఆంధ్రులసాంఘిక చరిత్రనుండి .)

ఒకగ్రామము నందు ఏడుగురు విప్రసోదరులుండిరి .వారికి కనకమ్మ అను ఒక చెల్లెలుండెను .ఆమెశీలమును వారు సందేహింపగా అమె బావిలోపడి చనిపోయి , జనులభాదింపు శక్తిగామారినందున ,జనులు అమెకు గుడికట్టి పుజింపసాగెను. అదియేనేడు కనకదుర్గమ్మగా పూజలు అందుకొనుచుండెను.

నెల్లురు జిల్లాలో దర్శి తాలూకాలో లింగమ్మ అను మహిళ ధనికుల ఇంట సేవకురాలిగా పనిచేస్తుండెను. ఆమెభర్త అమెను శంకింపఁగా అమె బావిలోదూకి , చచ్చి దేవర అయ్యెను. నూరేళ్ళ క్రిందట కోటయ్య అను లింగబలిజ ఒక గొల్ల మగనాలిని గూడి , ఆమెభర్తచేత కోటయ్య వధింపబడెను .అది ఇపుడు కోటప్ప కొండగా ప్రసిద్ధమాయను .

సుళ్లూరుపేటలో చాంగాలమ్మ అనుమహిళ భర్త శవముతోపాటు సతీసహగమనం కాగా ఆమెపేరుతో గుడికట్టిరి.అదే నేడు చెంగాళమ్మ దేవతగా ప్రసిద్ధి చెందినది.(ఇస్రో చైర్మన్ ప్రతిసారి రాకెట్ పయికి పంపేటప్పుడు ఈమెకుమొక్కి పంపుతాడు.) తిరపతి వెంకన్న విగ్రహం మొదట జైనవిగ్రహము తరువాత వీరశైవులకాలంలో శైవవిగ్రహముగాను ,రామానుజుని కాలంలో వెంకటేశ్వరునిగాను మారిందని స్పష్టంగా వ్రాశాడు. ఈరోజు బెజవాడ కనకదుర్గమ్మ ఆత్మార్పణ దినాన్ని ప్రభుత్వ పండగగా చెయ్యమని ఆర్య వైశ్య కార్పొరేషణ్ చైర్మన్ ప్రభుత్వాని అడుగుతున్నాడు.ఇది సమంజసంకాదు .కులసంఘాలు ప్రభుత్వంఏర్పరచి , ఓట్లకోసం కులసంఘాల వత్తిళ్లకు లొంగి ఇలా చెయ్యకూడదు.ఆయకులాలు చేసికోండి.ప్రభుత్వానికి ఎమిపని ? గతసంవత్సరం సాయిబాబా శతజయంతి జరిపిన పొరపాటు ఇంకెపుడు చెయ్యకూడదు. అదిరాజ్యాంగవిరుద్దము.

**నార్నెవెంకట సుబ్బయ్య –**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## కేంద్ర బడ్జెట్‌కు ముందు మార్కెట్ పతనం

### భారీ నష్టాల్లో సూచీలు-కనిష్ట స్థాయికి పడిపోయిన రూపాయి విలువ

కేంద్ర బడ్జెట్ ముందు దేశీయ స్టాక్ మార్కెట్ భారీగా పతనం అయింది. భారత్-ఈయూ డీల్ తర్వాత స్టాక్ మార్కెట్ భారీగా పుంజుకుంటుందని ఆర్థిక నిపుణులు అంచనా వేశారు. కానీ ఇప్పుడు అందుకు భిన్నంగా సాగుతోంది. కనీసం కేంద్ర వార్షిక బడ్జెట్ సమయంలోనైనా బలపడుతుందని భావిస్తే.. తీరా చూస్తే ఇప్పుడు అల్లకల్లోలంగా మారింది.

ప్రస్తుతం సెన్సెక్స్ 498 పాయింట్లు నష్టపోయి 81, 842 దగ్గర కొనసాగుతుంది.. నిఫ్టీ 145 పాయింట్లు నష్టపోయి 25, 197 దగ్గర కొనసాగుతోంది. మార్కెట్ ప్రారంభం నుంచే తీవ్ర ఒత్తిడి ఎదుర్కొని క్షీణించింది. ఓ వైపు భారత్-ఈయూ డీల్.. ఇంకోవైపు నిరలమ్మ బడ్జెట్.. అయినా కూడా ఇన్వెస్టర్లు ఆందోళన చెందారు.

ఇక రూపాయి విలువ కూడా కనిష్ట స్థాయికి పడిపోయింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 92 మార్కును దాటింది. విదేశీ పెట్టుబడిదారులు నిరంతరం అమ్మకాలు చేయడంతో రూపాయిలో క్షీణత ఏర్పడింది.

మారుతి సుజుకి, ఆసియన్ పెయింట్స్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, ఎం అండ్ ఎం నిఫ్టీలో ప్రధాన నష్టాలను చవిచూశాయి, ఎల్ అండ్ టి, హిందాల్కో, ఇండస్ట్రీస్, టాటా స్టీల్, ఎన్‌టీపీసీ, ఓఎన్‌జీసీ లాభపడ్డాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఫ్లాట్‌గా ట్రేడవుతున్నాయి.

ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులు భారతీయ మార్కెట్లపై గణనీయ ప్రభావాన్ని చూపిస్తున్నాయి. కేంద్ర బడ్జెట్ ముందు మార్కెట్‌పై పెట్టుబడిదారుల



మెలకువలు పెరగడం సహజం, కానీ ఈసారి వేగంగా నష్టాలపై దృష్టి సారించడం గమనార్హం. విదేశీ పెట్టుబడిదారులు నిరంతరంగా అమ్మకాలు జరిపినందున, రూపాయి విలువ క్షీణించి 92 మార్కును దాటింది. ఈ కారణంగా, మిగతా ఆర్థిక సూచీలు కూడా ఒత్తిడిలోకి వచ్చాయి.

విపణి నిపుణుల ప్రకారం, భవిష్యత్‌లో మోసగాళ్ల పెట్టుబడులు, వాస్తవ ఆర్థిక పరిస్థితులు, మరియు కేంద్ర బడ్జెట్ ప్రకటనలపై మార్కెట్ స్పందన కీలక పాత్ర పోషిస్తాయి.

## సామ్‌సంగ్ కొత్త గోప్యతా రక్షణ పొర త్వరలో




మన ఫోన్లు వ్యక్తిగత జీవితానికి కేంద్రంగా మారిన ఈ రోజుల్లో, జనసంద్రంలో వాడేటప్పుడు గోప్యతపై ఆందోళనలు పెరుగుతున్నాయి. ఈ సమస్యకు పరిష్కారంగా సామ్‌సంగ్ రూపొందించిన కొత్త గోప్యతా పొర, పక్కనుండి చూసే వారి నుంచి తెరపై సమాచారాన్ని రక్షిస్తుంది. అవసరాన్ని బట్టి నిర్దిష్ట అనువర్తనాలు, సంకేతపదం నమోదు చేసే వేళలు, లేదా సూచనల ప్రదర్శన వంటి భాగాలను వేర్వేరుగా రక్షణను ఎంచుకునే స్వేచ్ఛను ఇది ఇస్తుంది. ఐదేళ్లకు పైగా సాగిన పరిశోధన, పరీక్షలు, మెరుగుదలలతో ఉన్నత భాగాలు మరియు కార్యక్రమ భాగాల సమన్వయంగా రూపొందిన ఈ విధానం, వినియోగదారుడికి ఇబ్బంది కలగకుండా రోజువారీ వినియోగంలో సహజమైన భద్రతను అందిస్తుంది.

## హిందుస్తాన్ జింక్ కొత్త ధర పారదర్శక వేదిక



భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా హిందుస్తాన్ జింక్ తమ లోహ వ్యాపార వేదికలో 'జింక్ మూల్య' అనే ప్రత్యేక ధర వ్యవస్థను ప్రారంభించింది. ఈ విధానం ద్వారా దేశవ్యాప్తంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు సహా అన్ని వ్యాపారాలు భారతీయ రూపాయల్లోనే తక్షణ లోహ ధరలను చూడటం, బుక్ చేయటం, స్థిరపరచుకోవటం సాధ్యమవుతుంది. ప్రపంచ ప్రమాణాలతో అనుసంధానమైన ఈ పారదర్శక ధర సమాచారం చిన్న కొనుగోలుదారులకు కూడా పెద్ద సంస్థలతో సమాన అవకాశాలను అందిస్తుంది. సాంకేతికత ఆధారంగా నమ్మకం, స్వయం ఆధారిత పారిశ్రామిక అభివృద్ధి, వేగవంతమైన నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమ లక్ష్యం.

## ప్రాంతీయ విమానాలకు సద్గతి ఏవియేషన్ ఓమ్నిపోల్ భాగస్వామ్యం




వింగ్స్ ఇండియా కార్యక్రమంలో సద్గతి ఏవియేషన్ మరియు రక్షణ వ్యవస్థలు సంస్థ, ఓమ్నిపోల్ సమూహంతో కలిసి పంతొమ్మిది సీట్ల ఆధునిక విమానాన్ని భారతదేశానికి తీసుకురావడానికి అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా దేశీయంగా తుది అసెంబ్లీ ఏర్పాటు, సాంకేతిక బదిలీ, స్థానిక విమాన పరిశ్రమ బలోపేతం లక్ష్యంగా పెట్టుకున్నారు. చిన్న మరియు సిద్ధం కాని విమాన పట్టాలపై కూడా నడిచే సామర్థ్యం ఉన్న ఈ విమానం, దూర ప్రాంతాలను అనుసంధానిస్తూ ప్రభుత్వ ప్రాంతీయ విమాన పథకానికి బలాన్నిస్తుంది. వ్యయ సమర్థత, భద్రత, ఆధునిక పరికరాలతో ఇది దేశవ్యాప్తంగా విమాన ప్రయాణ అవకాశాలను విస్తరించి, స్వదేశీ తయారీ దిశగా భారత లక్ష్యాలను ముందుకు తీసుకెళ్తుంది.

## బయోపీక్ దీర్ఘాయుష్య సంరక్షణకు కొత్త పెట్టుబడి వృద్ధి



భారత్‌లో నివారణాత్మక ఆరోగ్యం మరియు దీర్ఘాయుష్య సంరక్షణను బలోపేతం చేయడానికి బయోపీక్ మరోసారి పెట్టుబడిని ఆకర్షించింది. ఈ పెట్టుబడి ద్వారా నిపుణుల ఆధ్వర్యంలోని బహుళ విభాగ వైద్య కేంద్రాలు, ఆధునిక నిర్ధారణ సదుపాయాలు, కృత్రిమ మేధస్సు ఆధారిత విశ్లేషణలు, పరిశోధన కార్యక్రమాలు విస్తరించనున్నారు. భారతీయ ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా రూపొందించిన దీర్ఘకాలిక వైద్య సంరక్షణ విధానంతో, ముందస్తు ప్రమాద గుర్తింపు, ఆరోగ్య మెరుగుదల మరియు పునరుద్ధరణకు బయోపీక్ దోహదపడుతోంది. బెంగళూరులో కొత్త ప్రధాన కేంద్రం ఏర్పాటు సహా, ప్రజల ఆరోగ్య జీవనకాలాన్ని పెంపొందించే దిశగా సంస్థ తన ప్రయాణాన్ని మరింత వేగవంతం చేస్తోంది.

## లార్డ్స్ మార్క్ బహుళ రాష్ట్ర పెట్టుబడి ప్రణాళిక



దేశంలో స్వచ్ఛ శక్తి, ఆరోగ్య సేవలు, స్వదేశీ తయారీ రంగాల్లో వేగవంతమైన అభివృద్ధి దశ మొదలవుతున్న నేపథ్యంలో లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ సంస్థ పలు రాష్ట్రాల్లో దీర్ఘకాలిక పెట్టుబడి ప్రణాళికను ప్రకటించింది. మహారాష్ట్రలో వైద్య మౌలిక వసతులు మరియు వైద్య పరికరాల తయారీకి, ఉత్తరప్రదేశ్‌లో హరిత హైడ్రోజన్, సౌర విద్యుత్ నిల్వ వ్యవస్థలు, తక్కువ ఖర్చు వైద్య నిర్ధారణ కేంద్రాలకు, అలాగే కేరళలో ఆరోగ్య రంగ పెట్టుబడులకు సంస్థ అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో ఈ ప్రాజెక్టులు దశలవారీగా ప్రారంభమై, ఉపాధి సృష్టి, ఆదాయ వృద్ధి, ప్రజలకు అందుబాటులో ఉన్న ఆరోగ్య సేవలు మరియు శక్తి భద్రతను బలోపేతం చేస్తూ దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధికి తోడ్పడనున్నాయి.

## జీ కొత్త కథానుభూతి ప్రకటన పద్ధతి ప్రారంభం




ప్రకటనలతో నిండిపోయిన ఈ కాలంలో కేవలం కనిపించడం కాకుండా ప్రేక్షకుల హృదయాలను తాకే విధంగా బ్రాండ్లను నిలపడం ముఖ్యమని జీ భావిస్తోంది. ఈ దిశగా జీ ప్రారంభించిన కొత్త ప్రకటన విధానం, ప్రజలు ప్రేమించే కథలు మరియు పాత్రల ద్వారా సహజంగా బ్రాండ్లను అనుసంధానిస్తుంది. టెలివిజన్‌లో నమ్మకంతో పుట్టిన కథానుభూతులు, తరువాత ఇతర మాధ్యమాలపై సహజంగా విస్తరిస్తూ, ప్రేక్షకుల్లో భావోద్వేగ అనుబంధాన్ని కలిగిస్తాయి. మధ్యలో అడ్డుపడే ప్రకటనల స్థానంలో, సంస్కృతికి దగ్గరైన కథలతో బ్రాండ్లను భాగం చేస్తూ, గుర్తుండిపోయే అనుభూతిని సృష్టించడం ఈ విధాన లక్ష్యం. ఇలా దృష్టిని మాత్రమే కాదు, దీర్ఘకాలిక బ్రాండ్ ప్రేమను కూడా నిర్మించడమే ఈ ప్రయత్న సారాంశం.

## స్టార్ హెల్త్ క్యూ3ఎఫ్‌వై 26 లాభం 414% వృద్ధి

స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ క్యూ3ఎఫ్‌వై 26లో ₹449 కోట్లు లాభాన్ని నమోదు చేసి, గత సంవత్సరం సమాన త్రైమాసికంతో పోలిస్తే 414% వృద్ధిని సాధించింది. మొత్తం స్థూల ప్రీమియం ₹5,047 కోట్లకు చేరి 23% పెరిగింది, రిటైల్ ప్రీమియం 27% వృద్ధిని చూపింది. నష్ట నిష్పత్తి 68.8%, ఖర్చు నిష్పత్తి 30.1%కు మెరుగ్గా, కలిపిన రేషియో 98.9%కి చేరింది. ఏడాది తొమ్మిది నెలల్లో స్థూల ప్రీమియం ₹13,856 కోట్లకు,ప్యాట్ ₹966 కోట్లకు చేరి 87% వృద్ధిని నమోదు చభారత రిటైల్ ఆరోగ్య బీమా విభాగంలో అగ్రస్థానాన్ని నిలబెట్టుకోవడంలో సహాయపడ్డాయి.

## హైదరాబాదులో చిక్కో కొత్త అతి విశిష్ట స్టోర్

హైదరాబాదులో లేక్‌షోర్ మాల్‌లో చిక్కో తొలి ప్రత్యేక స్టోర్ ప్రారంభించబడింది. ఈయూ=జు ద్వారా దక్షిణ భారతదేశంలో బ్రాండ్ విస్తరణకు కొత్త ప్రాధాన్యత ఏర్పడింది. బెంగళూరు, కోచ్చి వంటి నగరాలలో స్థిరమైన స్థానం ఉన్న చిక్కో ఇప్పుడు హైదరాబాద్‌లో కూడా కుటుంబాలకు చేరుకోవడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ స్టోర్ లోపల కొత్త తల్లిదండ్రులు తాము కావాల్సిన సమాచారం సులభంగా పొందగలిగే విధంగా రూపొందించబడింది. రవాణా, ఆహార, శిశు సంరక్షణ వంటి అన్ని విభాగాలను ఒకే చోట అందించడం ద్వారా తల్లిదండ్రులు సులభంగా నిర్ణయాలు తీసుకోవచ్చు. ఇది శిశు సంరక్షణలో




నమ్మకాన్ని పెంచే లక్ష్యంతో ఏర్పాటైనది.

చిక్కో వస్త్రాలు, శిశు సౌందర్య ఉత్పత్తులు, ఆహార పరికరాలు, రక్షణాత్మక సౌకర్యాలు వంటి విభాగాలు ప్రత్యేకంగా చూపించబడ్డాయి. వీటిలో ఆరోగ్యకరమైన, సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన పదార్థాలు ఉపయోగించబడినవి. శిశు చర్మానికి హానికరమైన పదార్థాలు తొలగించి, మృదువైన, పరీక్షించబడిన పదార్థాలతో తయారు చేయబడింది.

రెండు, మూడు లేదా ఎక్కువ వారాల ప్రయాణాలకు అనుకూలమైన స్ట్రోలర్లు, కారు సీట్లు, హైచేర్స్, ఆటపరికరాలు, సురక్షితంగా విశ్రాంతి కోసం కాట్లు మరియు మరిన్ని సౌకర్యాలు కూడా అందుబాటులో ఉన్నాయి. ఈయూ=జు ద్వారా తల్లిదండ్రులు తమ పిల్లల కోసం అన్ని అవసరాలను ఒకే చోట సులభంగా పొందవచ్చు.

## హైదరాబాద్‌లో డిజిటల్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ 2026

హైదరాబాదులో మైనిస్ట్రీ ఆఫ్ ఇలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ-నాస్కాం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో డిజిటల్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ 2026 విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో 300 కంటే ఎక్కువ పరిశ్రమ నిపుణులు, ఆవిష్కర్తలు, పాలసీ మేకర్లు, టెక్నాలజీ వేత్తలు పాల్గొన్నారు. ఈ సమావేశం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మరియు ఆధునిక డిజిటల్ మౌలిక సదుపాయాల ద్వారా భారత పరిశ్రమల రూపాంతరాన్ని చర్చించడానికి ఏర్పాటు చేయబడింది.

కాక్లేవ్‌లో ప్రధాన కీనోట్స్, మూడు శక్తివంతమైన ప్యానెల్ చర్చలు, 9 స్టార్టప్ డెమోలు, మాస్టర్‌క్లాస్‌లు నిర్వహించబడ్డాయి. లాయిడ్స్ టెక్నాలజీ సెంటర్, తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు, మరియు అనేక పరిశ్రమ ప్రము-




ఖులు డిజిటల్ ఫస్ట్ వ్యూహాలు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాలు, డిజిటల్ ఆస్తుల్లికం వంటి అంశాలపై ప్రసంగించారు.

స్టార్టప్ సెషన్స్‌లో టెక్నిషియస్, తురియా సాఫ్టెక్, లాజిక్ లాడర్, సెండా, ఇండస్ విజన్, బోట్‌మైండ్స్ఎఐ, మాంక్‌డిబి, ట్రేస్‌ఆర్టి, డేటాకృతివంటి కంపెనీలు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డేటా ఇంటెలిజెన్స్, ఆటోమేషన్, సస్టైనబిలిటీ వంటి రంగాలలో అత్యాధునిక పరిష్కారాలను ప్రదర్శించాయి. ప్యానెల్ చర్చలలో గ్లోబల్ కాపబిలిటీ సెంటర్స్, ఆజెంట్-ఆధారిత ఏఐ, డిజిటల్ ఫస్ట్ పరిశ్రమల అభివృద్ధి వంటి విషయాలను పరిశీలించారు.

ప్రత్యేక సెషన్స్‌లో సైబర్ సెక్యూరిటీ, జనరేటివ్ ఏఐ ద్వారా ఇన్నోవేషన్, డేటా ప్రైవసీ అమలులో ఎదురయ్యే సవాళ్లపై వివరణలు ఇచ్చారు. ముగింపు ప్రసంగంలో భారత్‌లో సాంకేతిక ఆధునికతను పెంపొందించడానికి పరిశ్రమ, స్టార్టప్‌లు, ప్రభుత్వ వ్యవస్థల మధ్య సమన్వయాన్ని కొనసాగించడం ముఖ్యమని హైలైట్ చేశారు. హైదరాబాద్ ఐటీ, ఇన్నోవేషన్ హబ్‌గా పెరుగుతున్నందున, దేశీయ డిజిటల్ నాయకత్వం సాధనలో ఈ కాంక్లేవ్ కీలక పాత్ర పోషిస్తోంది.

## మహీంద్రా ఎక్స్‌యువి 7ఎక్స్ఓ, ఎక్స్ఇవి 9ఎస్ లాంచ్



హైదరాబాదులో మహీంద్రా & మహీంద్రా కొత్త ఎక్స్‌యువి 7ఎక్స్ఓ మరియు ఎక్స్ఇవి 9ఎస్లను ఆవిష్కరించింది. ఎక్స్‌యువి 7ఎక్స్ఓ అనేది ఎక్స్‌యువి 700 యొక్క విజయాన్ని కొనసాగిస్తూ స్మార్ట్, టెక్నాలజీ సమృద్ధ ఎక్స్‌యువిగా రూపొంది ఉంది. ఎక్స్ఇవి 9ఎస్ భారత్‌లోని పెద్ద, ఆరంభం నుండి ఎలక్ట్రిక్ 7-సీటర్ ఎస్‌యూవీగా, విస్తృతమైన కేబిన్, నిశ్శబ్ద డ్రైవ్ మరియు ఎలక్ట్రిక్ స్వేచ్ఛను అందిస్తుంది.

ఎక్స్‌యువి 7ఎక్స్ఓ లో 31.24 సెం.మీ. ట్రిపుల్ హెచ్‌డి స్క్రీన్లు, ఇంటెలిజెంట్ అడ్రినోక్స్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో ఉ ఆపిల్ కార్‌ప్లే, ూాశ్రీవఇఖ తో చాట్‌జిపిటి, 75 భద్రతా ఫీచర్లు వంటి ఆధునిక సాంకేతికతలు ప్రామాణికంగా ఉంటాయి. డావిన్సీ సస్పెన్షన్ టెక్నాలజీ ద్వారా డ్రైవ్ మరింత సాఫీగా మరియు కంట్రోల్‌లో ఉంటుంది.

ఎక్స్ఇవి 9ఎస్ ఇంగ్లో ఎలక్ట్రిక్ ప్లాట్‌ఫారమ్ పై నిర్మితమై, ఎల్ఎఫ్పి బ్యాటరీతో 500 కి.మీ. రియల్ వరల్డ్ రేంజ్, విస్తృతమైన కేబిన్, 3-రోవ్ సీట్లు, 7 ఎయిర్‌బ్యాగ్లు, ఎల్2ం ఏడీఏఎస్ సిస్టమ్ మరియు స్మార్ట్ కనెక్టివిటీ ఫీచర్లను అందిస్తుంది. ఇది కుటుంబాలు, ప్రయాణికులు, సృష్టికర్తలు కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది.

రెండు ఎస్‌యూవీలు ప్రీమియం డిజైన్, అధునాతన భద్రత, సౌకర్యాలు మరియు ఎలక్ట్రిక్ ఆవిష్కరణలను మిళితం చేస్తూ భారత స్థాయి ూఖు విభాగంలో మహీంద్రా స్థిరమైన ఆధిపత్యాన్ని మరింత బలపరుస్తాయి. వినియోగదారులకు అద్భుతమైన డ్రైవ్ అనుభవం మరియు సాంకేతికతలతో కూడిన సౌకర్యాలను అందించడానికి వీటిని రూపొందించారు.

## జవా, యెజ్డీ, బిఎస్ఏ నోమాడ్స్ సమాఖ్య ప్రారంభం

పునెలో, 26 జనవరి 2026న, జవా, యెజ్డీ మరియు బిఎస్ఏ మోటారు సైకిల్ రైడర్లు 'నోమాడ్స్' అనే ఏకీకృత రైడింగ్ సమాఖ్య ద్వారా దేశ వ్యాప్తంగా రైడ్ చేశారు. సమాఖ్యలో భిన్న ప్రాంతాల, వయసుల మరియు వృత్తుల రైడర్లు కలసి మోటార్ సైక్లింగ్ పట్ల ఉన్న సమానమైన ఆపేక్షను పంచుకున్నారు. ఈ కార్యక్రమం భారతంలో వైవిధ్యాన్ని ఏకత్వంతో కలిపే లక్ష్యంతో నిర్వహించబడింది.

క్లాసిక్ లెజెండ్స్ సంస్థ, తమ అధికారిక వెబ్‌సైట్‌లో 'నోమాడ్స్: ఒకటిగా రైడ్ చేయండి, వారసత్వాన్ని రక్షించండి' అనే కొత్త కమ్యూనిటీ పేజీని ప్రారంభించింది. ఈ పేజీ ద్వారా రైడర్లు తమ సమీప రైడింగ్ క్లబ్‌లను కనుగొని మరింత సులభంగా తమ సమూహంతో రైడ్ చేయగలుగుతారు. ఈ ప్రయత్నం రైడింగ్




సమూహాల మధ్య సౌహార్దాన్ని పెంపొందిస్తుంది. సంస్థ ప్రకారం, నోమాడ్స్ సమాఖ్య అనేది బ్రాండ్లు, ప్రాంతాలు మరియు రైడ్ ఎంపికలను మించిపోయే ఏకైక గుర్తుగా ఉంటుంది. ఈ ప్లాట్‌ఫారమ్ వృద్ధి చెందిన రైడర్లు, మొదటి సారి రైడ్ చేస్తున్న వారు, పాత మరియు నూతన మోడల్స్‌లను ఒక చోట కలిపి మోటార్ సైక్లింగ్ ఆనందాన్ని పంచుతుంది. సమాఖ్య రైడర్ల ఆత్మీయత, స్వతంత్రత, మరియు క్రీడా ఉత్సాహాన్ని ప్రతిబింబిస్తుంది.

రిపబ్లిక్ డే సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 2,000 పైగా రైడర్లు, 20 కంటే ఎక్కువ స్వతంత్ర సమూహాలు, 150కి పైగా డీలర్ నడిపించే సమూహాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నోమాడ్స్ సమాఖ్య స్థిరమైన సామూహిక పరిధిని ఏర్పరచి, సంవత్సరాంతం లోపల కూడా రైడింగ్ సాంప్రదాయాన్ని కొనసాగించేందుకు మద్దతు ఇస్తుంది.

## గోపాల్ స్నాక్స్ కొత్త గాథియా ప్రచారం ప్రారంభం

గోపాల్ స్నాక్స్ తన ప్రధాన ఉత్పత్తి గాథియా కోసం "చోటీ భూఖ్ కా బడా సొల్యూషన్" అనే కొత్త జాతీయ ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం గాథియాను కేవలం "ఎప్పుడైనా" తినే స్నాక్ కాకుండా, ప్రతి జీవనశైలిలో భాగంగా ప్రతి వర్గానికి తగిన స్నాక్ అని ప్రదర్శిస్తోంది. గోపాల్ స్నాక్స్ ప్రపంచంలో అతిపెద్ద గాథియా తయారీదారుగా ఉంది.

ప్రచారంలో యువత, ఉద్యోగులు, గృహిణులు వంటి వేర్వేరు పరిస్థితులను ప్రతిబింబించే మూడు ఫిల్మ్స్ ఉన్నాయి. ప్రతి ఫిల్మ్ ప్రత్యేక సంగీత వాయిద్యాలతో రూపొందించబడింది, కానీ సారూప్యమైన గీత రీతితో భావోద్వేగ సంబంధాన్ని పంచుతుంది. ఇది బ్రాండ్ యొక్క సందేశాన్ని సులభంగా, సార్వత్రికంగా, హృదయాన్ని స్పృశించే విధంగా రూపొందించడమే లక్ష్యంగా ఉంది.

ఈ ప్రచారం 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్‌లో అధికారిక స్నాక్స్ భాగస్వామ్యంగా ప్రారంభించబడింది. ప్రకటనలు టెలివిజన్, ప్రింట్, ఆవుట్డోర్, రేడియో, సినిమా, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో అధిక తరచుగా ప్రసారం చేయబడతాయి. చిన్న సమయ పాఠకుల కోసం తక్కువ కాల పరిమితి ఉన్న ఎడిట్లు కూడా రూపొందించబడ్డాయి.

ప్రారంభ ప్రతిక్రియలు పాజిటివ్‌గా ఉన్నాయి, ముఖ్యంగా భావోద్వేగ సంబంధం మరియు వ్యక్తిగత అనుసంధానం కోసం ప్రశంసలొచ్చాయి.




ఈ ప్రచారం గాథియాను ప్రాంతీయ ప్రియత నుండి పాన్-ఇండియా ఆకర్షణ కలిగిన ఉత్పత్తిగా మార్చుతుంది. గోపాల్ స్నాక్స్ భవిష్యత్తులో మరిన్ని మార్కెటింగ్ ప్రయత్నాలకు ఈ ప్రచారం కొత్త ప్రమాణాన్ని సృష్టిస్తుంది.

## బడ్జెట్‌కు ముందస్తు అంచనాలు - ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్



బడ్జెట్ 2026లో బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగానికి సంబంధించి ఉద్యోగ భద్రత, శ్రేయస్సు, సమగ్ర భాగస్వామ్యం మరియు నిరంతర నైపుణ్యాభివృద్ధిపై ప్రగతిశీల దృష్టి ఉండాలని ఆశిస్తున్నాం. ముందువరుస, ఒప్పంద మరియు గిగ్ ఆధారిత ఉద్యోగులకు సామాజిక భద్రతను బలోపేతం చేయడం, శారీరక-ఆర్థిక-మానసిక శ్రేయస్సుకు మద్దతు ఇవ్వడం ద్వారా మానవ వనరుల పునాది మరింత బలపడుతుంది. కృత్రిమ మేధస్సు, సైబర్ భద్రత, డిజిటల్ సేవలు, డేటా నిర్వహణ, రిస్క్ మరియు అనుసరణ, వాతావరణ మరియు ఈఎస్‌జీ ఆర్థిక రంగాల వంటి భవిష్యత్ నైపుణ్యాలపై పెట్టుబడులు అవసరం. ఉద్యోగంతో అనుసంధానమైన శిక్షణ, జీవితాంతం నేర్చుకునే అవకాశాలు, గ్రామీణ ఆర్థిక అవగాహన పెంపుదల ద్వారా సమగ్ర మరియు బాధ్యతాయుత ఆర్థిక వృద్ధికి బడ్జెట్ దోహదపడాలి.

## హైదరాబాద్‌లో ఈస్పోర్ట్స్ కెరియర్‌పై పెరుగుతున్న విశ్వాసం

JetSynthesys YouGov

జెట్‌సింథసిస్-యూగోవ్ నివేదిక ప్రకారం, హైదరాబాద్‌లో ఈస్పోర్ట్స్‌ను ప్రొఫెషనల్ కెరియర్‌గా తీసుకోవాలనే ధీమా గణనీయంగా పెరుగుతోంది. నగరంలోని ఈస్పోర్ట్స్ ప్లేయర్లలో 79 శాతం మంది దీన్ని దీర్ఘకాలిక వృత్తిగా పరిశీలించగా, 84 శాతం మంది ఇది ఆర్థికంగా లాభదాయకమని నమ్ముతున్నారు. కాంపిటీటివ్ గేమింగ్‌తో పాటు స్ట్రీమింగ్, కోచింగ్, టీమ్ మేనేజ్‌మెంట్, జర్నలిజం వంటి విభిన్న పాత్రలపై ఆసక్తి పెరుగుతోంది. ప్రభుత్వ గుర్తింపు, మౌలిక వసతులు, మెంటార్‌షిప్, విద్యాసంస్థల భాగస్వామ్యం, బ్రాండ్ మద్దతు అవసరమని ప్లేయర్లు స్పష్టంగా చెబుతున్నారు. ఈస్పోర్ట్స్‌ను ఒక క్రీడగా, ప్రొఫెషనల్ అథ్లెట్ల రంగంగా చూడే దృక్పథం బలపడుతూ, భారత్‌ను గ్లోబల్ ఈస్పోర్ట్స్ వేదికపై ముందుకు తీసుకెళ్లే అవకాశాలు స్పష్టమవుతున్నాయి.

## జారో ఇన్‌స్టిట్యూట్ బలమైన లాభాల పునరాగమనం

jaro education

జారో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ పరిమిత సంస్థ 2026 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో గణనీయమైన వార్షిక వృద్ధిని నమోదు చేసింది. ఆదాయం భారీగా పెరగడం, ఖర్చులపై క్రమశిక్షణ, నిర్వహణ సామర్థ్యం మెరుగుపడటం వల్ల గత సంవత్సరం నష్టాల నుంచి లాభాల దశకు సంస్థ చేరుకుంది. మొత్తం ఆదాయం, లాభాలు స్పష్టంగా మెరుగవగా, ఉద్యోగ వ్యయాలు నియంత్రణలోనే కొనసాగాయి. పబ్లిక్ ఇష్యూ తర్వాత రెండో ఫలితాల ప్రకటనగా ఇది సంస్థకు కీలక మైలురాయిగా నిలిచింది. స్థిరమైన వృద్ధి, సమర్థవంతమైన మూలధన వినియోగం, లాభదాయక కార్యకలాపాలపై దృష్టితో రాబోయే త్రైమాసికాల్లోనూ ఇదే ఊపును కొనసాగించే స్థితిలో జారో ఇన్‌స్టిట్యూట్ ఉంది.

## జెట్‌సెట్‌గో-ఇండోపసిఫిక్ అత్యుత్తమ విమాన ఆపరేటర్

హైదరాబాద్‌లో జరిగిన వింగ్స్ ఇండియా 2026 లో జెట్‌సెట్‌గో సంస్థ అనుబంధ ఇండోపసిఫిక్ ఏవియేషన్ కు 'బెస్ట్ ఎన్ఎస్ఓపి - ఫిక్స్‌డ్ వింగ్స్' అవార్డు దక్కింది. భారత్‌లో ప్రైవేట్ విమాన సేవల రంగంలో సంస్థ చూపిస్తున్న స్థిరమైన నాయకత్వం, సురక్షిత ఆపరేషన్ విధానం, నాణ్యమైన సేవల ప్రమాణాలను ఈ అవార్డు గుర్తించింది.



ఇది జెట్‌సెట్‌గోకు ఈ శ్రేణిలో రెండవ విజయం, సంస్థ వివిధ విమానాల ఫ్లీట్ నిర్వహణ, సమర్థవంతమైన సేవల అందింపు ద్వారా ప్రైవేట్ విమాన యాత్రను మరింత సులభతరం, విశ్వసనీయంగా మార్చే లక్ష్యాన్ని నిరూపిస్తుంది. వ్యవస్థాపకులు కనికా టెక్రివాల్ అన్నారు, ఈ విజయం మొత్తం టీమ్ కృషికి చెందినదని, ఖచ్చితత్వం, సేవా నైపుణ్యం, మరియు పారదర్శకతలో పెట్టుబడిని గుర్తించే అవకాశం అని.

## ఇన్‌ఆర్బిట్ మాల్-స్ట్రాబెర్రీ కర్నివాల్ ఉత్సవం




హైదరాబాద్‌లోని ఇన్‌ఆర్బిట్ మాల్‌లో జనం కోసం స్ట్రాబెర్రీ ప్రేరిత 'బెర్రీ ల్యాండ్ కార్నివాల్' జరగనుంది. ఈ మూడు రోజుల ఉత్సవం (30 జనవరి నుండి 1 ఫిబ్రవరి 2026) స్రవంతులా ఆహారం, సృజనాత్మక కార్యకలాపాలు, షాపింగ్ మరియు వినోదాన్ని కలిపి సందర్శకులకు ప్రత్యేక అనుభూతిని అందిస్తుంది. సెంట్రల్ అట్రియం (ూ2)లో ఏర్పాటు చేసిన ఫలపూలు, కళాకార్యశాలలు, లైవ్ సంగీత ప్రదర్శనలు మరియు ఫోటో అవకాశాలు అన్ని వయసుల వారికి ఆకర్షణీయంగా ఉంటాయి. ఫుడ్, సరుకులు మరియు కొన్ని కార్యకలాపాల కోసం మాత్రమే చెల్లింపు అవసరమవుతుంది, ప్రవేశం ఉచితం. కుటుంబాలు, మిత్రులు మరియు స్ట్రాబెర్రీ ప్రేమికులు ఈ ఉత్సవాన్ని ఆస్వాదించవచ్చు.

## టాటా మోటార్స్ కంస్యూమర్ వాహనాల్లో బలవంతమైన ప్రగతి



టాటా మోటార్స్ లిమిటెడ్ (టిఎంఎల్) వ్యాపార వాహన విభాగం క్యూ3ఎఫ్‌వై26లో శక్తివంతమైన ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ఆదాయం ₹21,533 కోట్లు (+17%), ఇబిఐటిడిఎ₹2,729 కోట్లు (+19%), మరియు పూర్వపు పన్ను లాభం ₹2,290 కోట్లు (+36%)గా నిలిచింది. ఎఫ్‌సిఎఫ్ ₹4,752 కోట్లు పెరిగింది, ఆర్ఓసిఇ 53% సాధించింది. సివి విభాగంలో విక్రయాలు 116.8 వేల యూనిట్లకు చేరి దేశీయంగా 18% మరియు ఎగుమతులలో 70% పెరుగుదల నమోదు చేసింది. టాటా 17 కొత్త తరం ట్రక్కులను ప్రవేశపెట్టింది, అజురా సిరీస్, మరియు పునరుత్పత్తి సామర్థ్యంతో, భద్రత, లాభదాయకత మరియు ప్రగతి ప్రమాణాలను పెంచుతూ, వ్యావహారిక వాహన విభాగంలో నాయకత్వాన్ని కొనసాగిస్తోంది. భవిష్యత్తులో ప్రభుత్వ మౌలిక సదుపాయాల పెట్టుబడులు మరియు విస్తరణ ఆవిష్కరణలు డిమాండ్‌ను మరింత పెంచగలవని కంపెనీ భావిస్తుంది.

## శామ్‌సంగ్ గెలాక్సీ ఎ07 5జి ఫోటోబాటరీ శక్తి




సామ్‌సంగ్ ఇండియా ఫిబ్రవరి మొదటి వారంలో గెలాక్సీ ఎ07 5జిను ప్రారంభిస్తోంది. ఈ స్మార్ట్‌ఫోన్ 50 ఎంపి ప్రధాన కెమెరా, 2ఎంపి డెప్త్ కెమెరా కలిగిన డ్యూయల్ కెమెరా సెటప్‌తో ఫోటోల్లో బోకే ప్రభావాన్ని సృష్టిస్తుంది. 8ఎంపి ఫ్రంట్ కెమెరా స్పష్టమైన సెల్ఫీలు అందిస్తుంది. 6.7 అంగుళాల హెచ్‌డిం డిస్‌ప్లే 120 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్‌తో వీడియోలు, వెబ్ బ్రౌజింగ్ స్మూత్‌గా చేయగలదు. 6000ఎంఏహెచ్ బ్యాటరీ మరియు 25డబ్ల్యూ ఫాస్ట్ చార్జింగ్‌తో దీర్ఘకాలిక వినియోగానికి సాయం చేస్తుంది. గెలాక్సీ ఎ07 5జి, ఫోటోగ్రఫీ, ఎంటర్‌టైన్‌మెంట్ మరియు సామాజిక మాధ్యమాల్లో వినియోగానికి అనుకూలంగా రూపొందించబడింది.

## మేడారం జటారా వద్ద కోకా-కోలా సహాయం

ఆసియాలోని అతి పెద్ద తెగ్రి జాతర, మేడారం జటారా 2026లో, కోకా-కోలా ఇండియా స్థానిక సంఘాలతో కలిసి ద్రవం అందుబాటును పెంపొందించడం, రీటైల్ వ్యాపారాలను సబలీకరించడం, మరియు కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమాలను నడిపిస్తోంది.

'లోకల్లి యోర్స్' కార్యక్రమం ద్వారా సమీప వ్యాపారులు, వెండర్లు, మరియు కార్మికులతో మిళితమై స్థానిక జీవనోపాధులను మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నారు.మేడారం మరియు పక్కన ఉన్న పట్టణాల్లో, స్థానిక వ్యాపారాలకు శీతలీకరణ సౌకర్యాలు, ఆన్-గ్రౌండ్ సహాయం అందించడం ద్వారా తీర్థయాత్రికులకు వేగవంతమైన సేవలు అందించడంలో సులభత కల్పించారు.

మొబైల్ హైడ్రేషన్ కార్ట్స్, తాత్కాలిక స్టాల్స్, నీడా విరామ ప్రాంతాలు ఏర్పాటు చేయబడ్డాయి, వీటివల్ల గమనం చేస్తున్న పర్యాటకులు సౌకర్యం పొందగలుగుతున్నారు. కాకా-కోలా ఇండియా బాట్లింగ్ భాగస్వాములు, స్థానిక వ్యాపారుల సహకారంతో, పెద్ద రేంజ్‌లో పానీయాలను అందిస్తూ, స్థానిక ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నారు. ఈ మోడల్ రీటైల్ వ్యాపారాలను బలపరిచే, ఆర్థిక వృద్ధికి దోహదపడే విధంగా రూపొందించబడింది. అనందనా ఫౌండేషన్ ద్వారా చమైదాన్‌సాఫ్ కార్యక్రమం ద్వారా, వ్యర్థాల సేకరణ, పునర్వినియోగపరిచిన ప్లాస్టిక్ ద్వారా చేంజింగ్ రూములు, బేంచ్‌లు వంటి ప్రజా సౌకర్యాలు ఏర్పాటు చేయబడుతున్నాయి

. ఈ ప్రయత్నాలు, తీర్థయాత్రికుల సౌకర్యం పెంచడమే కాకుండా, స్థానిక సంఘాలతో కోకా-కోలా ఇండియాకు మరింత సాన్నిధ్యాన్ని కల్పిస్తున్నాయి. తీరుపరి, కోకా-కోలా ఇండియా తాత్కాలిక స్టాల్స్, మొబైల్ హైడ్రేషన్ కార్ట్స్, నీడా ప్రాంతాలు వంటి వనరులను సమగ్రంగా ఉపయోగించి, వేలాది పర్యాటకులకు తక్షణలో శీతల పానీయాలు అందించడంలో ప్రధాన పాత్ర పోషించింది.

దీని ద్వారా జటారాలోని భారీ వాహన, పాదయాత్ర రవాణా మరియు గడియారాలతో కూడిన న్యాయూ సమస్యలకు సమాధానం దొరకడం జరిగింది.

మొత్తంగా, ఈ కార్యాచరణలు కోకా-కోలా స్థానిక సంఘాలతో దీర్ఘకాలిక సంబంధాలను పెంపొందించడంలో,




రీటైల్ వ్యాపారాలను బలపరిచే విధానాలను అమలు చేయడంలో మరియు ప్రాంతీయ సాంస్కృతిక ఉత్సవాలకు అద్భుతమైన మద్దతును అందించడంలో కీలకంగా ఉన్నాయి. పర్యాటకుల సౌకర్యం, స్థానిక ఉపాధి, పర్యావరణ పరిరక్షణ---అన్నీ ఒకేసారి చేరుతూ, కంపెనీ సామాజిక బాధ్యతను విస్తృతంగా ప్రతిఫలింపజేస్తుంది.




# వికసిత భారత్ దిశగా చారిత్రక అడుగు..

■ ఇప్పటికే ప్రభుత్వం రోడ్ మ్యాప్‌ను ఆవిష్కరణ ■ దేశ ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించేలా ఈ సమావేశాలు సాగాలి
■ రాబోయే 25 ఏళ్ల అభివృద్ధికి బలమైన పునాది ■ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ఒక ఆశాకిరణం కానుంది ■
సంస్కరణల వేగం ఏమాత్రం తగ్గకుండా 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' పరుగులు ■ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల లో ప్రధాని మోదీ



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా చేసిన ప్రసంగం.. భారతదేశం 2047 నాటికి 'వికసిత భారత్'గా ఎదగడానికి అవసరమైన రోడ్ మ్యాప్‌ను ఆవిష్కరించింది. అయితే ప్రస్తుత బడ్జెట్ సమావేశాలను 21వ శతాబ్దపు ద్వితీయార్ధంలో ఒక కీలకమైన మైలురాయిగా ప్రధాని మోదీ అభివర్ణించారు. ముఖ్యంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా 9వ సారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఒక రికార్డు కాగా, ఇది కేవలం అంకెల పద్దు మాత్రమే కాదని, రాబోయే 25 ఏళ్ల అభివృద్ధికి బలమైన పునాది అని ఆయన స్పష్టం చేశారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా, దేశ ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించేలా ఈ సమావేశాలు సాగనున్నాయి.

అంతేకాకుండా ప్రభుత్వ ప్రాధాన్యత కేవలం ఆర్థిక వృద్ధి మాత్రమే కాదని, అది 'హ్యూమన్ సెంట్రిక్' అభివృద్ధి అని ప్రధాని నొక్కి చెప్పారు. పేదలు, రైతులు, మహిళలు, యువత వంటి నాలుగు ప్రధాన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సామాజిక న్యాయంతో కూడిన వృద్ధిని ప్రభుత్వం ఆశిస్తోంది. ప్రభుత్వ పథకాలు సమాజంలోని చివరి వ్యక్తికి కూడా అందాలనే 'లాస్ట్ మైల్ డెలివరీ' లక్ష్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ఒక ఆశాకిరణంగా కనిపిస్తోందని, సంస్కరణలు, డిజిటలైజేషన్ ద్వారా దేశం అగ్రగామిగా ఎదుగుతోందని మోదీ వివరించారు. ముఖ్యంగా భారత్‌ఈయూ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ () వంటి ఒప్పందాలు మన దేశీయ తయారీదారులకు, మత్స్యకారులకు, సేవా రంగానికి అంతర్జాతీయ మార్కెట్లను అందుబాటులోకి తెస్తాయి. 27 ఐరోపా దేశాల మార్కెట్లు భారత ఉత్పత్తులకు తలుపులు తెరవడం ద్వారా యువతకు భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆకాంక్షించారు.

ప్రభుత్వం 'రిఫార్మ్, పెర్ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్' అనే నినాదంతో ముందుకు సాగుతోందని, సంస్కరణల వేగం ఏమాత్రం తగ్గకుండా 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' పరుగు తీస్తోందని ప్రధాని తెలిపారు. దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారాలను వెతకడమే ప్రస్తుత ప్రభుత్వ శైలి అని, ఇది అడ్డంకులను సృష్టించే సమయం కాదు, కేవలం పరిష్కారాలను చూపే సమయమని ఆయన స్పష్టం చేశారు. దేశీయ తయారీదారులు నాణ్యతపై రాజీ పడకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో పోటీ పడాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే పార్లమెంటు సభ్యులందరూ రాజకీయాలకు అతీతంగా దేశ ప్రయోజనాల కోసం ఏకమవ్వాలని ప్రధాని కోరారు. సభలో చర్చలు అర్థవంతంగా, సానుకూలంగా సాగాలని, ప్రజల ఆశయాలను గౌరవించే విధంగా ప్రతి సభ్యుడు తన బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ బడ్జెట్ సమావేశాలు దేశ భవిష్యత్తును నిర్ణయించేవి కాబట్టి, భారత్‌ను కొత్త శిఖరాలకు తీసుకెళ్లడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని ఆయన గుర్తు చేశారు:

**అడ్డంకులు కాదు– పరిష్కారాలే ప్రధానం :** ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు సహజమని, అయినప్పటికీ దేశ హితమే అందరి లక్ష్యంగా ఉండాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు ఫైళ్లకే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లోకి వెళ్లాలన్నదే తమ ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. ఈ దిశగా రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్ వేగంగా దూసుకెళ్తోందని పేర్కొన్నారు. బడ్జెట్‌పై దేశం మొత్తం దృష్టి సారించిందని ప్రధాని అన్నారు. అయితే ఈ ప్రభుత్వ అసలు గుర్తింపు రిఫార్మ్, పెర్ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ అని తెలిపారు. వేగవంతమైన సంస్కరణలతో దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ఎంపీల సహకారంతో రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్ మరింత వేగం పుంజుకుందని వ్యాఖ్యానించారు. త్రైమాసికం చాలా పాజిటివ్‌గా ప్రారంభమైందని ప్రధాని మోదీ తెలిపారు. భారత్ ఇప్పుడు ప్రపంచ దృష్టిని ఆకర్షించే కేంద్రంగా మారిందన్నారు. ఈ త్రైమాసికం ప్రారంభంలోనే భారత్‌ఈయూ మధ్య ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కుదరడం, భారత యువత భవిష్యత్తు ఎంత ఉజ్వలంగా ఉందో చూపిస్తోందని చెప్పారు.

**మానవ కేంద్రిత నిర్ణయాలే లక్ష్యం :** ప్రభుత్వ నిర్ణయాలన్నీ మానవ కేంద్రితంగా ఉంటాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. సాంకేతికతను స్వీకరిస్తూనే మానవ విలువలను విస్మరించబోమన్నారు. టెక్నాలజీతో కలిసి, సున్నితత్వాన్ని కాపాడుకుంటూ ముందుకు సాగుతామని తెలిపారు. 21వ శతాబ్దంలో ఒక పావు కాలం పూర్తయిందని, ఇక వచ్చే 25 ఏళ్లు వికసిత్ భారత్2047 లక్ష్య సాధనకు అత్యంత కీలకమని ప్రధాని అన్నారు. ఈ రెండో పావు శతాబ్దానికి ఇది తొలి బడ్జెట్ అని పేర్కొన్నారు. వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెడుతున్న తొలి మహిళా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ప్రశంసించారు. ఇది దేశ పార్లమెంటరీ చరిత్రలో గర్వించదగ్గ ఘట్టమని తెలిపారు.

**భారత్‌ఈయూ మధ్య కీలక ఒప్పందాలు :** ఇటీవల ప్రధాని మోదీ, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డర్ లేయెన్, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా సమక్షంలో భారత్‌ఈయూ మధ్య పలు కీలక ఒప్పందాలు, అవగాహన ఒప్పందాలు కుదిరాయి. టువార్డ్స్ 2030 జాయింట్ ఇండియాఈయూ కాంప్రెహెన్సివ్ స్ట్రాటజిక్ అజెండా పేరుతో వ్యూహాత్మక దస్త్రం విడుదలైంది. ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చర్చల ముగింపుపై రాజకీయ ప్రకటనను వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్, ఈయూ ట్రేడ్ కమిషనర్ మారోస్ షెఫ్కోవిచ్ సంతకం చేశారు. భద్రత, రక్షణ భాగస్వామ్యం, మొబిలిటీ ఫ్రేమ్‌వర్క్ వంటి కీలక ఒప్పందాలు కూడా కుదిరాయి. ఇవన్నీ భారత్‌ఈయూ సంబంధాలు మరింత బలపడుతున్నాయని సూచిస్తున్నాయి.

# దాదాకు కన్నీటి వీడ్కోలు

■ అశ్రునయనాల మధ్య అజిత్ పవార్ అంత్యక్రియలు ■ ప్రభుత్వ లాంఛనాలతో అజిత్‌కు అంతిమ సంస్కారాలు
■ వేలాది మంది మధ్య అంత్యక్రియలకు హాజరైన కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కారీ
■ ఏపీ నుంచి విద్య, ఐటి మంత్రి నారాలోకేష్ హాజరు ■ ప్రజలతో కిక్కిరిసి పోయిన విద్యా ప్రతిష్టాన్ పరిసరాలు



ముంబై : విమాన ప్రమాదంలో దుర్మరణం చెందిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య జరిగాయి. గురువారం బారామతిలోని విద్యా ప్రతిష్టాన్ మైదానంలో ప్రభుత్వ లాంఛనాలతో అజిత్‌కు అంతిమ సంస్కారాలు నిర్వహించారు కుటుంబసభ్యులు కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే, ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్, తదితర రాజకీయ ప్రముఖులు అంతక్రియల్లో పాల్గొన్నారు.

గురువారం ఉదయం అజిత్ పవార్ పార్థివదేహాన్ని బారామతిలోని అహల్యాదేవి ఆసుపత్రి నుంచి ఆయన స్వగ్రామం కాటేవాడికి తరలించారు. ఆ తర్వాత అంబులెన్స్‌లో జేడీ మాడ్గుల్కర్ ఆడిటోరియానికి అజిత్‌పవార్ భౌతికకాయాన్ని తరలించారు. అక్కడి నుంచి విద్యా ప్రతిష్ఠాన్ మైదానం వరకు అజిత్ పవార్ అంతిమయాత్ర సాగింది. తమ అభిమాన నేత దాదాకు తుది వీడ్కోలు పలికేందుకు వేలాది మంది అంత్యక్రియలు జరిగే ప్రాంతానికి తరలివచ్చారు. మరఠ్వాడా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలతో విద్యా ప్రతిష్టాన్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి.



**ప్రమాదం ఎలా జరిగిందంటే? :** బుధవారం ఉదయం బారామతి విమానాశ్రయం సమీపంలో జరిగిన ప్రమాదంలో అజిత్ పవార్ దుర్మరణం చెందారు. విమానం రన్‌వేపై దిగేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో కుప్పకూలి మంటల్లో చిక్కుకుంది. బుధవారం ఉదయం వీఎస్‌ఆర్ వెంచర్స్ ప్రైవేటు లిమిటెడ్‌కు చెందిన లీర్‌జెట్ 45 విమానం అజిత్ పవార్‌ను తీసుకుని ముంబయి నుంచి బయలుదేరింది. అది బారామతికి చేరుకున్నాక ల్యాండింగ్‌కు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) నుంచి అనుమతి లభించింది. అయితే దృశ్య స్పష్టత లేని కారణంగా రన్‌వే దగ్గరకు వచ్చిన విమానాన్ని పైలట్ మళ్లీ గాల్లోకి లేపారు. విమానాశ్రయం చుట్టూ కొంతసేపు తిరిగాక మరోసారి దిగేందుకు ఏటీసీ అనుమతించింది. దీనికి పైలట్ నుంచి ఎటువంటి తిరుగు సమాధానం (రీడ్ బ్యాక్) రాలేదు. ఆ వెంటనే రన్‌వే చివరన కూలిన విమానం మం టల్లో చిక్కుకుంది. దీంతో అజిత్ పవార్‌తో పాటు మరో నలుగురు ప్రాణా లు కోల్పోయారు. జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారం నిమిత్తం బారామతికి వస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. పవార్‌కు భార్య సునేత్ర పవార్ (రాజ్యసభ సభ్యురాలు), ఇద్దరు కుమారులు పార్థ్, జే ఉన్నారు.

**శరద్ పవార్‌కు సరైన రాజకీయ వారసుడు అజితే :** 1959, జులై 22న ఆశా, అనంత్‌రావ్ పవార్ దంపతులకు అజిత్ పవార్ జన్మించారు. మరాఠ్వాడా రాజకీయ దిగ్గజం శరద్‌పవార్ ఆయనకు స్వయానా చిన్నాన్న. బాబాయి అడుగుజాడల్లో నడుస్తూ అజిత్ రాజకీయ రంగ ప్రవేశం చేశారు. 1982లో ఒక చక్కెర కర్మాగారం పరిపాలనా బోర్డు సభ్యునిగా ఎన్నికయ్యారు. 1991లో బారామతి నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికైనప్పటికీ తదనంతరం ఆ స్థానాన్ని తన బాబాయి కోసం త్యజించారు. నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) వ్యవస్థాపకుడైన శరద్ పవార్‌కు సరైన రాజకీయ వారసుడు అజితే అని భావించేంతగా పార్టీ క్షేత్రస్థాయి కార్యకర్తలతో గట్టి అనుబంధాన్ని ఏర్పరచుకున్నారు. కాలక్రమంలో సొంత బలం కలిగిన నేతగా, వ్యూహకర్తగా ఎదిగారు. నిర్విరామంగా శ్రమించే వ్యక్తిగా గుర్తింపుపొందారు. ఎన్ని వివాదాలు చుట్టుముట్టినా ప్రతి సంక్షోభం నుంచి విజేతగా బయటికి వచ్చారు. రూ.70 వేల కోట్ల నీటిపారుదల కుంభకోణం కానీ, తన కుమారుడు పార్థ్‌తో సంబంధం ఉన్న పుణె భూ వివాదం కానీ అజిత్‌ను ఏమీ చేయలేకపోయాయి. కాంగ్రెస్, శివసేన, బీజేపీ ప్రభుత్వాల్లో ఆయన ఉపముఖ్యమంత్రిగా పనిచేయడం విశేషం.

**: పోటీ చేయనని మళ్లీ చేసి విజయం** పవార్ కుటుంబానికి కంచుకోటగా ఉన్న బారామతిలో కొన్నేళ్లుగా అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో అజిత్ పవార్ తన సతీమణి సునేత్రను అభ్యర్థిగా నిలబెట్టగా, శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే పోటీకి దిగి విజయం సాధించారు. దీంతో బారామతి ప్రజలపై అలక వహించిన అజిత్, ఇంకోసారి ఇక్కడి నుంచి పోటీ చేయనని ప్రకటించారు. ఆ తర్వాత మనసు మార్చుకుని 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు.



## చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో ఆప్‌కు బిగ్ షాక్

**బీజేపీ అభ్యర్థి ఘన విజయం -18 ఓట్లతో సౌరభ్ జోషి గెలుపు**



చండీగర్ : చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్‌లకు బిగ్ షాక్ తగిలింది. ఈ రెండు పార్టీలను ఓడించి బీజేపీ ఘన విజయం సాధించింది. గురువారం జరిగిన చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించింది. బీజేపీ అభ్యర్థి సౌరభ్ జోషికి మొత్తం 18 ఓట్లు రాగా.. ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి యోగేష్ ధింగ్రాకు కేవలం 11 ఓట్లు మాత్రమే వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి గురుప్రీత్ గబీకి ఆరుగురు కాంగ్రెస్ కౌన్సిలర్లు, చండీగఢ్ ఎంపీ మనీష్ తివారీ ఓట్లు కలిపి 7 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో ఆమ్ ఆద్మీ, కాంగ్రెస్ పార్టీలను గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కాంగ్రెస్–ఆమ్ ఆద్మీ మధ్య సఖ్యత చెడిపోవడంతో కమలం పార్టీకి విజయం సునాయాసం అయింది. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో త్రిముఖ పోటీ జరిగింది. గతంలో ఆప్–కాంగ్రెస్ కలిసి ఉన్నప్పుడు ఈజీగా మేయర్ పదవిని దక్కించుకుంది. అయితే విభేదాలు రావడంతో విడివిడిగా పోటీ చేశాయి. దీంతో బీజేపీ మేయర్ పదవిని దక్కించుకుంది. మొదటిసారిగా మేయర్, సీనియర్ డిప్యూటీ మేయర్, డిప్యూటీ మేయర్ స్థానాలకు చేతులెత్తే పద్ధతిలో ఎన్నికలు జరిగాయి. కౌన్సిలర్లు చేతులెత్తి మేయర్ ఎన్నుకున్నారు. దీంతో బీజేపీ అభ్యర్థి సౌరభ్ జోషికి ఎక్కువ ఓట్లు వచ్చాయి.

## ఇరాన్‌లో ఖమేనీని తప్పిస్తే పరిస్థితేంటి?

**అక్కడి ప్రభుత్వంలోనే పెద్ద విభజన ఉంది - ఎవరు అధికారం చేపడతారో ఎవరికీ తెలియదు**

**అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రూబియో సంచలన వ్యాఖ్యలు**



ఇరాన్ : పశ్చిమాసియాలో అమెరికా యుద్ధనౌకల మోహరింపు నేపథ్యంలో ఇరాన్‌పై ఏ క్షణాన దాడి చేస్తుందోనన్న భయాందోళనలు నెలకొన్నాయి. ఈ క్రమంలో అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రూబియో కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సుప్రీంలీడర్ అయతుల్లా అలీ ఖమేనీని తొలగిస్తే.. అధికారం ఎవరి చేతుల్లోకి వెళ్తుందో ఎవరికీ తెలియదన్నారు. సెనెట్ ఫారిన్ రిలేషన్స్ కమిటీ ముందు ఇచ్చిన వాంగ్మూలంలో రూబియో ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ లో పాలన మార్పు తర్వాత ఏం జరుగుతుందనే ప్రశ్నలకు రూబియో బదులిస్తూ.. 'అది ఒక బహిరంగ ప్రశ్న. ఎవరు అధికారం చేపడతారో ఎవరికీ తెలియదు. ఇరాన్‌లో పాలన ఖమేనీ, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి)తో పాటు ఎన్నికైన వ్యక్తుల మధ్య విభజించి ఉంది. వారంతా చివరికి ఖమేనీ ఆదేశాల మేరకే నడుచుకుంటారు. సుప్రీం లీడర్, పాలన పడిపోతే.. అక్కడ తర్వాత ఏం జరుగుతుం దనే ప్రశ్నకు బదులివ్వడం కష్టం. ఇది వెనెజువెలా కంటే చాలా సంక్లిష్టంగా ఉంటుంది. ప్రస్తుతం అక్కడ ఉన్న ప్రభుత్వం ఎన్నోఏళ్ల నుంచి పాతుకుపోయి ఉంది. అలాంటి పరిస్థితులు ఎదురైతే దానిపై చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది' అని అన్నారు.

చర్చలకు వస్తారా.. నాశనం అవుతారా

పశ్చిమాసియా అంతటా అమెరికా సైన్యాన్ని బలోపేతం చేయాలనే ట్రంప్ నిర్ణయంపై రూబియో స్పందించారు. ఈ ప్రాంతంలో మోహరించిన అమెరికన్ సైనికులను కాపాడటమే ఈ చర్య లక్ష్యమన్నారు. సైనిక చర్య అవసరం ఉండకూడదని తాను ఆశిస్తున్నానన్నారు. అమెరికన్ బలగాలు, భాగస్వాములపై దాడి చేసేందుకు ఇరాన్ సామర్థ్యాన్ని కూడగట్టుకుంటుందన్నారు

## మా పార్టీని నిషేధించి ఎన్నికలా?-

**బంగ్లాదేశ్‌లో పోల్స్‌పై షేక్ హసీనా కీలక వ్యాఖ్యలు - యూనస్ తాత్కాలిక ప్రభుత్వంపై మాజీ ప్రధాని మండిపాటు - రానున్న ఎన్నికల్లో తమ పార్టీని బహిష్కరించడంపై ఫైర్**



న్యూఢిల్లీ : బంగ్లాదేశ్‌లో ఫిబ్రవరి 12న జరగనున్న ఎన్నికలపై మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా కీలక వ్యాఖ్యలు చేశారు. లక్షలాది మంది కార్యకర్తలను కలిగిన తన రాజకీయ పార్టీ అవామీ లీగ్‌ను బహిష్కరించి ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తుండటాన్ని ఆమె తప్పుపట్టారు. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహ్మద్ యూనస్ సారథ్యంలోని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే తన పార్టీని ఎన్నికల్లో పాల్గొనకుండా బ్యాన్ చేసిందని ఆరోపించారు.

అన్ని పార్టీలకు పోటీచేసే అవకాశాన్ని ఇవ్వకుండా నిరంకుశంగా నిర్వహించే ఎన్నికల వల్ల బంగ్లాదేశ్ దీర్ఘకాలం పాటు అస్థిరతను ఎదుర్కోవాల్సి వస్తుందని హసీనా హెచ్చరించారు. ఇలాంటి చర్యల వల్ల బంగ్లాదేశ్‌లో ప్రజాగ్రహం పెరుగుతుందన్నారు. ప్రభుత్వ సంస్థలు, వ్యవస్థలే ఈవిధంగా చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తే దేశంలో అస్థిర పరిస్థితులు ఏర్పడుతాయన్నారు. అసంపూర్ణ ప్రజామద్దతుతో, అక్రమంగా బంగ్లాదేశ్‌లో ఏర్పడబోయే ప్రభుత్వం దేశంలోని అన్ని వర్గాల ప్రజలను ఏకం చేయలేదని హసీనా అభిప్రాయపడ్డారు. ఈమేరకు ఓ అంతర్జాతీయ వార్తాసంస్థకు ఆమె ఈమెయిల్ సందేశాన్ని పంపారు. :

**నా హయాంలో అన్ని పార్టీలకూ అవకాశమిచ్చా:** నా పాలనా కాలంలో ప్రజాస్వామ్య ప్రక్రియలను పాటించాను. సజావుగా ఎన్నికలను నిర్వహించాను. అన్ని పార్టీలకూ ఎన్నికల్లో పోటీచేసే అవకా శాన్ని ఇచ్చాను. ఎందుకో అప్పట్లో చాలా ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్ని కలను బహిష్కరించేందుకే ప్రాధాన్యత ఇచ్చేవి. అవి ఎన్నికల్లో పాల్గొనేవి కావు. అలా చేయడం సరికాదు. ఎన్నికల ప్రక్రియలో రాజకీయ పార్టీలు భాగం కావాలి. అవామీ లీగ్ అనేది బంగ్లాదేశ్‌లో ప్రధాన రాజకీ య పార్టీ. దానిపై బ్యాన్‌ను విధించి, అతికొద్ది పార్టీలతో ఎన్నికలను నిర్వహించడం చట్ట వ్యతిరేకం. ఇలాంటి ఎన్నిక వల్ల సమగ్ర ఫలితం రాదు. అన్ని వర్గాల మద్దతు కలిగిన ప్రజా ప్రభుత్వం ఏర్పడదు. బంగ్లాదేశ్‌లో అస్థిరత తొలగాలంటే, పురోగతి సాకారం కావాలంటే చట్టబద్ధమైన, ప్రజామోదం కలిగిన ప్రభుత్వం ఏర్పడాలి. ఇందుకోసం అన్ని పార్టీలకు ఎన్నికల్లో పోటీచేసే అవకాశాన్ని ఇవ్వాలి అని షేక్ హసీనా తెలిపారు.

**తప్పుడు అభియోగాలతో నాకు మరణశిక్ష :** నేను నిరంకుశంగా బంగ్లాదేశ్‌ను పాలించాననే విమర్శల్లో వాస్తవికత లేదు. ప్రభుత్వ భద్రతా సంస్థలతో రాజకీయ ప్రత్యర్థులను కిడ్నాప్ చేయించి, చంపించాననే ఆరోపణలన్నీ అబద్ధాలు. నా ప్రభుత్వంపై తిరుగుబాటు చేసిన వారిని మర్డర్ చేయించాను అనేది కూడా అబద్ధం. ఈ తప్పుడు ఆరోపణల ప్రాతిపదికన బంగ్లాదేశ్‌లోని ఒక కోర్టు నాకు మరణశిక్షను విధిస్తూ ఆదేశాలు ఇచ్చింది. అది కొంతమంది వ్యక్తుల చేతుల్లో నడుస్తున్న కోర్టు. దాని నుంచి ఇప్పుడు అలాంటి ఆదేశాలే వస్తాయి. ఈ ఆదేశాల న్యాయబద్ధతపై పలు అంతర్జాతీయ హక్కుల సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఏవిధమైన విచారణ, సాక్ష్యాధారాల ప్రాతిపదికన ఈ ఆదేశాలను ఇచ్చారని అవి ప్రశ్నించాయి అని షేక్ హసీనా పేర్కొన్నారు.

**బంగ్లాదేశ్‌లో ఎన్నికలకు సర్వం సిద్ధం :** ఎట్టకేలకు 2026 ఫిబ్రవరి 12న బంగ్లాదేశ్‌లో ఎన్నికలు జరగనున్నాయి. 'జులై ఛార్టర్' ప్రాతిపదికన బంగ్లాదేశ్ రాజ్యాంగంలో మార్పులు చేయడంపై అదే రోజున ప్రజాభిప్రాయ సేకరణను కూడా నిర్వహించనున్నారు. జనవరి 22న మొదలైన ఎన్నికల ప్రచారం ఫిబ్రవరి 10 వరకు కొనసాగనుంది. విదేశాల్లో ఉండే బంగ్లాదేశ్ పౌరులకు తొలిసారిగా పోస్టల్ ఓటింగ్ హక్కును కల్పించారు. వారంతా జనవరి 22 నుంచి ఫిబ్రవరి 12 వరకు తమ ఓట్లను ఎన్నికల సంఘానికి పంపొచ్చు. దేశంలోని రిజర్వుడ్ స్థానాల్లో ఫిబ్రవరి 13న పోలింగ్ జరుగుతుంది.

**బీఎన్‌పీ జమాతే ఇస్లామీ :** ఈసారి బంగ్లాదేశ్ ఎన్నికల్లో ప్రధాన పోటీ రెండు పార్టీల మధ్యే నెలకొంది. జియా కుటుంబానికి చెందిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ), 11 పార్టీలతో కూడిన జమాతే ఇస్లామీ మధ్య టఫ్ ఫైట్ జరగబోతోంది. షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీకి భారీ ప్రజా మద్దతు ఉంది. కానీ దానికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని యూనస్ సర్కారు ఇవ్వడం లేదు. 60 ఏళ్ల తారీఖ్ రహ్మాన్ అన్నీ తానై బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ)ని ప్రచారంలో ముందుకు తీసుకెళు న్నారు. గత నెలలో చనిపోయిన మాజీ ప్రధానమంత్రి ఖలీదా జియా కుమారుడే ఈ తారీఖ్ రహ్మాన్. షేక్ హసీనా పాలనా కాలంలో దాదాపు 17 ఏళ్ల పాటు విదేశాల్లో ఖలీదా ఉండిపోయారు.

# సమాజాన్ని చీల్చే ప్రమాదం-

**యుజిసి కొత్త నిబంధనలపై సుప్రీంకోర్టు స్టే**

**కొత్త నిబంధనలపై సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ : ఉన్నత విద్యా సంస్థల్లో సమానత్వ భావనను పెంపొందించేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఇటీవల తీసుకొచ్చిన నూతన నిబంధనలు వివాదాస్పదంగా ఉన్నాయని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. కొత్త నిబంధనలపై అత్యున్నత ధర్మాసనం స్టే విధించింది. నిబంధనల్లో స్పష్టత లేకపోవడం, దుర్వినియోగానికి అవకాశం ఉండటంపై ఆందోళన వ్యక్తం చేసిన అత్యున్నత న్యాయస్థానం, కేంద్ర ప్రభుత్వం, యూజీసీలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ నిబంధనలు అమల్లో ఉండవని స్పష్టం చేసింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు కొత్త నిబంధనలను నిలిపివేయాలని యూజీసీ, కేంద్రాన్ని ఆదేశించింది.

చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. యూజీసీ నోటిఫై చేసిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (ఉన్నత విద్యాసంస్థల్లో సమానత్వ ప్రోత్సాహం) నిబంధనలు2026 సమాజాన్ని విభజించేలా ఉన్నాయని కోర్టు వ్యాఖ్యానించింది. మేము జోక్యం చేసుకోకపోతే ఇది ప్రమాదకర పరిణామాలకు దారి తీస్తుంది. సమాజాన్ని చీల్చే ప్రభావం చూపిస్తుంది అని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ నెల 13న యూజీసీ ఈ కొత్త నిబంధనలను ప్రకటించింది. వీటి ప్రకారం దేశవ్యాప్తంగా అన్ని ఉన్నత విద్యాసంస్థల్లో ఈక్విటీ కమిటీలు, ఈక్వల్ అపార్చునిటీ సెంటర్లు ఏర్పాటు చేయడం తప్పనిసరి. వివక్షపై ఫిర్యాదులను పరిశీలించడం, వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం ఈ కమిటీల ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నాయి. ఈ కమిటీల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, దివ్యాంగులు, మహిళలకు ప్రాతినిధ్యం ఉండాలని నిబంధనలు పేర్కొన్నాయి.

**దుర్వినియోగం జరిగే ప్రమాదం ఉంది:** అయితే, ఈ నిబంధనల్లోని కొన్ని అంశాలు తీవ్ర వివాదానికి దారి తీశాయి. ముఖ్యంగా సాధారణ వర్గాల (జనరల్ కేటగిరీ) విద్యార్థులకు ఫిర్యాదు చేసే హక్కు లేకపోవడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ కారణంగానే దేశంలోని పలు రాష్ట్రాల్లో విద్యార్థులు నిరసనలు చేపట్టారు. ఈ నిబంధనలు ఏకపక్షంగా ఉన్నాయని, దుర్వినియోగానికి అవకాశం ఉందని విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో దాఖలైన పిటిషన్లను విచారించిన సుప్రీంకోర్టు, నిబంధనలు అస్పష్టంగా ఉన్నాయని పేర్కొంది. నిపుణులు వీటిని పునఃపరిశీలించి మార్పులు చేయాల్సిన అవసరం ఉందని, లేకపోతే దుర్వినియోగం జరిగే ప్రమాదం ఉందని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. కోర్టు మరో కీలక అంశాన్ని కూడా ప్రస్తావించింది. నిబంధనల్లోని సెక్షన్ 3(సి) ప్రకారం కుల వివక్షను కేవలం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలపై జరిగే వివక్షగానే నిర్వచించడంపై కోర్టు అభ్యంతరం తెలిపింది. అదే సమయంలో సెక్షన్ 3(ఈ)లో వివక్షను మతం, జాతి, లింగం, పుట్టిన ప్రదేశం, కులం వంటి అన్ని అంశాల ఆధారంగా నిర్వచించారని గుర్తించింది. పిటిషనర్ల తరఫున వాదించిన న్యాయవాదులు, నిబంధనలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కు విరుద్ధమని పేర్కొన్నారు. అన్ని పౌరులకు సమాన రక్షణ కల్పించాల్సిన బాధ్యత రాష్ట్రానిదని, కానీ ఈ నిబంధనలు సాధారణ వర్గాలను పూర్తిగా పక్కనపెట్టాయని వాదించారు. ఇది సమానత్వం కంటే విభజనకు దారి తీస్తుందని తెలిపారు.

**నిబంధనలు వెనుకడుగు వేసినట్లుగా!** విచారణ సందర్భంగా జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. విశ్వవిద్యాలయాల్లో స్వేచ్ఛాయుత, సమాన వాతావరణం ఉండాలి. కానీ ఈ నిబంధనలు వెనుకడుగు వేసినట్లుగా కనిపిస్తున్నాయి అన్నారు. అలాగే 2026 నిబంధనల్లో రాగింగ్ అంశాన్ని ఎందుకు పొందుపరచలేదని ప్రశ్నించారు. మరోవైపు, 2019లో రోహిత్ వేముల, పాయల్ తడ్వి తల్లులు దాఖలు చేసిన పిల్ ఆధారంగానే నిబంధనలు రూపొందాయని సీనియర్ అడ్వకేట్ ఇందిరా జైసింగ్ కోర్టుకు తెలిపారు. కుల వివక్షను పూర్తిగా నిర్మూలించాలన్న రాజ్యాంగ లక్ష్యంతోనే ఈ నిబంధనలు వచ్చాయని ఆమె వాదించారు. అయితే, అన్ని వాదనలు విన్న తర్వాత సుప్రీంకోర్టు 2026 యూజీసీ నిబంధనలను తాత్కాలికంగా నిలిపివేస్తూ, అంతవరకు 2012లో ఉన్న పాత నిబంధనలు అమల్లో కొనసాగుతాయని ఆదేశించింది. ఈ అంశంపై తదుపరి విచారణ మార్చి 19న జరగనుంది.

# మేమంతా ఒక్కటే

**రాహుల్, ఖర్గేలతో శశి థరూర్ భేటీ సక్సెస్- గంటకు పైగా సాగిన సమావేశం- సీఎం రేసులో లేనని థరూర్ స్పష్టీకరణ- కొచ్చి సభలో అవమానం, కేరళ పాలిటిక్స్‌పై చర్చ**



న్యూఢిల్లీ : గత కొద్ది రోజులుగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై, ముఖ్యంగా అగ్రనేత రాహుల్ గాంధీ తీరుపై అసంతృప్తితో ఉన్నారనే వార్తల మధ్య సీనియర్ నేత, ఎంపీ శశి థరూర్ ఎట్టకేలకు స్పందించారు. గురు వారం ఆయన దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీలతో అత్యంత కీలకమైన సమావేశం నిర్వహించారు. భేటీ అనంతరం బయటకు వచ్చిన థరూర్, అంతా బాగుంది. పార్టీ నాయకత్వంతో నాకు ఎలాంటి విభేదాలు లేవు. మేమంతా ఒకే మాటపై ఉన్నాం. కలిసి ముందుకు సాగుతాం అని ప్రకటించారు.

**పార్లమెంట్ సముదాయంలో గంటపాటు చర్చలు :** ఈ కీలక సమావేశం పార్లమెంట్ భవన సముదాయంలోని మల్లికార్జున ఖర్గే ఛాంబర్‌లో జరిగింది. సుమారు గంటకు పైగా ఈ భేటీ కొనసాగింది. ఇందులో రాహుల్, ఖర్గేలతో పాటు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా పాల్గొన్నారు. తమ మధ్య ఉన్న మనస్పర్ధలు, కేరళ రాజకీయాలు, పార్టీ వ్యూహాలపై వారు కూలంకషంగా చర్చించారు. మా ఇద్దరు అగ్రనేతలతో (ఖర్గే, రాహుల్) చర్చలు జరిపాను. సమావేశం చాలా నిర్మాణాత్మకంగా, సానుకూలంగా జరిగింది అని థరూర్ మీడియాకు వెల్లడించారు.

**సీఎం రేసులో లేను :** త్వరలో జరగనున్న కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిత్వంపై చర్చ జరిగిందా? అని విలేకరులు ప్రశ్నించగా, థరూర్ స్పష్టమైన సమాధానం ఇచ్చారు. ఆ విషయం అసలు చర్చకు రాలేదు. సీఎం రేసులో ఉండటానికి, అభ్యర్థిగా ఉండటానికి నాకు ఆసక్తి లేదు. ప్రస్తుతం నేను తిరువనంతపురం ఎంపీగా ఉన్నాను. అక్కడి ఓటర్ల విశ్వాసం నాపై ఉంది. పార్లమెంటులో వారి ప్రయోజనాలను కాపాడటమే నా బాధ్యత. నా పని నేను చేసుకుంటాను అని ఆయన క్లారిటీ ఇచ్చారు. అధిష్టానంతో జరిగిన భేటీ పట్ల తాను పూర్తి సంతృప్తితో ఉన్నట్లు తెలిపారు.

**అసలు గొడవ ఎందుకు? :** గత వారం పార్టీ కీలక వ్యూహరచన సమావేశానికి థరూర్ వెళ్లకపోవడంతో వివాదం బయటపడింది. ఆయన పార్టీపై కోపంతో ఉన్నారని వార్తలు వచ్చాయి. జనవరి 19న కొచ్చిలో జరిగిన మహా పంచాయత్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ వ్యవహరించిన తీరు థరూర్‌ను నొప్పించింది. స్థానిక సంస్థల విజేతలను సత్కరించే ఆ సభలో, రాహుల్ గాంధీ వేదికపై ఉన్న ఇతర నేతల పేర్లను ప్రస్తావించారు. కానీ నాలుగు సార్లు ఎంపీగా గెలిచిన, సీడబ్ల్యూసీ సభ్యుడైన థరూర్ పేరును మాత్రం రాహుల్ ప్రస్తావించలేదు. పక్కనే ఉన్నా తనను పట్టించుకోకపోవడం, కేరళ రాష్ట్ర నేతలు తనను పదే పదే పక్కన పెట్టడం వంటి చర్యలతో థరూర్ తీవ్ర ఆవేదనకు గురయ్యారని వార్తలు చెక్కర్లు కొట్టాయి.

**విదేశాంగ విధానంపై రగడ :** ఇది మాత్రమే కాదు, గతంలో భారత్–పాక్ సంబంధాలు, పహల్గాం దాడి విషయంలో థరూర్ చేసిన వ్యాఖ్యలు కూడా వివాదానికి కారణమయ్యాయి. ఆయన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ లైన్‌కు భిన్నంగా ఉన్నాయంటూ సొంత పార్టీ నేతలే విమర్శించారు. ఆయన ఉద్దేశాలను ప్రశ్నించారు. అయితే విదేశాంగ విధానం విషయంలో పక్షపాతం ఉండకూడదని, దేశ ప్రయోజనాలే ముఖ్యమని థరూర్ తన వాదనకు కట్టుబడి ఉన్నారు. థరూర్‌ను బుజ్జగించిన తర్వాత కాంగ్రెస్ హైకమాండ్ ఇప్పుడు కేరళ ఎన్నికలపై దృష్టి సారించింది. శుక్రవారం మల్లికార్జున ఖర్గే కేరళ నేతలతో మరో కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఎన్నికల వ్యూహాలను ఖరారు చేయనున్నారు. కాగా 4 సార్లు ఎంపీగా గెలిచిన థరూర్, ఇటీవల పలు సందర్భాల్లో ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపించిన సంగతి తెలిసిందే. దీనిపై సొంత పార్టీ నేతల నుంచే విమర్శలు ఎదుర్కొన్న విషయం తెలిసిందే.

# హెచ్-1బీ వీసాల దుర్వినియోగం..

**టెక్సాస్ సంస్థలపై దర్యాప్తు**

వాషింగ్టన్ : హెచ్–1బీ వీసాల దుర్వినియోగం ఆరోపణలపై టెక్సాస్ చర్యలు చేపట్టింది. స్థానికంగా ఉన్న కొన్ని సంస్థలను లక్ష్యంగా చేసుకొని దర్యాప్తు మొదలుపెట్టింది. ఈ మేరకు టెక్సాస్ ఆఫీస్ ఆఫ్ అటార్నీ జనరల్ తాజాగా ఓ ప్రకటనను విడుదల చేసింది.

ఉత్తర టెక్సాస్‌కు చెందిన మూడు సంస్థలకు సివిల్ ఇన్వెస్టిగేషన్ డిమాండ్స్ జారీ చేసినట్లు అటార్నీ జనరల్ కెన్ పాక్స్‌టన్ ఆ ప్రకటనలో వెల్లడించారు. దీంతో ఆ కంపెనీలు తమ వ్యాపార కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు, నియామక విధానాలకు సంబంధించిన పత్రాలను తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది. ఈ కంపెనీలు 'ఘోస్ట్' సంస్థలను సృష్టించి హెచ్–1బీ వీసాలను పొందేందుకు మోసపూరిత విధానాలను అనుసరించి ఉంటారని దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు.




సిగాచి పేలుడు కేసు పరిహారం చెల్లింపుపై

# హైకోర్టు తీవ్ర అసహనం

● పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలోని సిగాచి ఇండస్ట్రీస్ పేలుడు ఘటన ● తెలంగాణ హైకోర్టులో జరిగిన తాజా విచారణకు సంబంధించిన సమగ్ర నివేదిక



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పాశ మైలారంలోని సిగాచి ఇండస్ట్రీస్ ఫ్యాక్టరీలో జూన్ 30, 2025న జరిగిన ఘోర పేలుడుపై దాఖలైన పిల్ విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. విచారణలో రాష్ట్ర అడ్వకేట్ జనరల్ స్పందిస్తూ, మృతుల కుటుంబాలకు ఇప్పటివరకు 23 కోట్ల రూపాయల పరిహారం చెల్లించామని, ఇందులో 6.7 కోట్లు పోస్ట్ డేటెడ్ చెక్కుల రూపంలో ఉన్నాయని కోర్టుకు వివరించారు. అయితే, కంపెనీ యాజమాన్యం తీరుపై అమికస్ క్యూరీ పిటిషనర్ తరపు న్యాయవాదులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో బీఎస్ఈ, ఎన్ఎస్ఈ స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన సమాచారంలో మృతులకు 1 కోటి రూపాయల చొప్పున పరిహారం ఇస్తామని ప్రకటించి, ఇప్పుడు కేవలం 25 లక్షలకు పరిమితం చేస్తామని చెప్పడంపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ ప్రమాదంలో మొత్తం 54 మంది మరణించినట్లు (46 మృతదేహాలు లభ్యం కాగా, 8 మంది గల్లంతై మరణించినట్లు ప్రకటించబడ్డారు) దర్యాప్తులో తేలింది.

**కార్మికుల గుర్తింపు:** ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో 143 మంది ఉన్నట్లు సీసీటీవీ విజువల్స్ ద్వారా గుర్తించారు. వీరిలో అత్యధికులు వలస కార్మికులు మరియు తాత్కాలిక సిబ్బంది కావడంతో, వారి పీఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన ప్రయోజనాలపై గందరగోళం నెలకొంది. ప్రమాదం జరగడానికి ముందే ఫ్యాక్టరీలో పాత యంత్రాలను వాడుతున్నారని, తనిఖీలు సక్రమంగా నిర్వహించలేదని అమికస్ క్యూరీ కోర్టుకు నివేదించారు. కంపెనీ దర్యాప్తుకు సహకరించడం లేదని కూడా నివేదికలో పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే ఏడుగురిపై చార్జిషీట్ దాఖలైంది. కంపెనీ సీఈఓ అమిత్ రాజ్ సిన్హాను ఏ2 నిందితుడిగా చేర్చి అరెస్టు చేసినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ కేసులో పీఎఫ్ మరియు ఈఎస్ఐ సంబంధిత అంశాలను తేల్చడానికి ప్రాంతీయ ఈపీఎఫ్ఓ కమిషనర్, ఈఎస్ఐ ప్రాంతీయ డైరెక్టర్ మరియు తెలంగాణ డ్రగ్స్ కంట్రోలర్‌లను కొత్త ప్రతివాదులుగా చేర్చాలని కోర్టు ఆదేశించింది. మృతుల కుటుంబాలకు న్యాయపరమైన సాయం అందించే బాధ్యతను తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సంగారెడ్డి డీఎల్ఎస్ఏ లకు అప్పగించింది. పరిహారం చెల్లింపుల్లో ఉన్న వ్యత్యాసాలపై కంపెనీ తదుపరి విచారణ నాటికి పూర్తి వివరణ ఇవ్వాలని చీఫ్ జస్టిస్ ఆదేశించారు. తదుపరి విచారణను మార్చి 12, 2026కి వాయిదా వేస్తూ అప్పటిలోగా కొత్త ప్రతివాదులందరూ తమ కౌంటర్లను దాఖలు చేయాలని హైకోర్టు స్పష్టం చేసింది.

## ఏప్రిల్ 1 నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్

● నేతన్నల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
● నాలుగు లక్షల కుటుంబాలకు లబ్ధి
● పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



సూర్యప్రతినిధి, ఒంగోలు : రాష్ట్రంలో చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న నేతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. నేతన్నలకు ఆర్థిక ఊరట కల్పించే దిశగా ఏప్రిల్ 1 నుంచి మగ్గాలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ పథకం కింద హ్యాండ్లూమ్ (చేనేత మగ్గాలు)కు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్ (మర మగ్గాలు)కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను ప్రభుత్వం అందించనుంది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల నేతన్నల కుటుంబాలకు ప్రత్యక్ష లబ్ధి చేకూరనుందని ఎమ్మెల్యే తెలిపారు. విద్యుత్ చార్జీలు భారంగా మారడంతో గత కొన్నేళ్లుగా చేనేత రంగం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొందని ఆయన అన్నారు. ఆ పరిస్థితిని మార్చి నేతన్నలకు భరోసా కల్పించేందుకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఈ పథకం అమలుతో ప్రభుత్వంపై ఏడాదికి సుమారు రూ.85 కోట్ల ఆర్థిక భారం పడుతున్నప్పటికీ, నేతన్నల భవిష్యత్తు దృష్ట్యా ఆ భారాన్ని భరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఏలూరి స్పష్టం చేశారు. అలాగే నేతన్నలకు సామాజిక భద్రత కల్పించే లక్ష్యంతో 50 ఏళ్ల వయస్సు నుంచే నెలకు రూ.4 వేల పెన్షన్ అందిస్తున్నామని గుర్తు చేశారు. చేనేత కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి కృతజ్ఞతలు తెలిపారు. నేతన్నల జీవితాల్లో ఆశాభావం నింపే ఈ నిర్ణయం చేనేత రంగానికి నూతన ఉత్సాహాన్ని తీసుకువస్తుందని, రానున్న రోజుల్లో కూడా ఈ రంగ అభివృద్ధికి ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.

ఫిబ్రవరి 2 నుంచి నిరుద్యోగ

## యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో సీడ్ ఏపీ ( సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ప్రైజ్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్) ద్వారా నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణను ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు శిక్షణా కేంద్రం ఇంచార్జి చింకా నారాయణ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. డీడీయూ – జీకేవై కార్యక్రమంలో భాగంగా ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 18 నుంచి 25 సంవత్సరాల వయసు కలిగి ఉండాలన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, బీటెక్ విద్యార్హత కలిగి ఉండాలన్నారు. వీరికి 4 నెలల పాటు కంప్యూటర్,స్పోకెన్ ఇంగ్లీష్, ఎలెక్ట్రానిక్ తదితర విభాగాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు నారాయణ పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత ప్రభుత్వం చేత సర్టిఫికెట్ అందించడంతో పాటు ప్రైవేటు కంపెనీలలో రూ 14 నుంచి రూ 20000 జీత భత్యం కలిగిన ఉద్యోగాలు ఇప్పించనున్నట్లు తెలిపారు. శిక్షణా కాలంలో ఉచిత వసతి, భోజనం, యూనిఫాం, కోర్సు మెటీరియల్ ఇస్తామని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు 2 వ తేదీన నేరుగా విజయవాడ సమీపంలోని కానూరు నవతా ట్రాన్స్ పోర్ట్ రోడ్డులో ఉన్న సీడ్ ఏపీ శిక్షణా కేంద్రానికి చేరుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 9581148566 ఫోన్ నంబర్ను సంప్రదించాలని ఇంచార్జి నారాయణ పేర్కొన్నారు.

# లక్ష్మీనారసింహుడికే నామం

● యాదాద్రి ఆలయంలో బంగారు, వెండి డాలర్ల మాయం..! ● ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న యాదాద్రి ● శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఇంటి దొంగలు ● యాదగిరిగుట్ట క్షేత్రంలో రోజురోజుకూ అవినీతి పెరుగుతోంది ● చింతపండు చోరీ ఘటన మరువకముందే వెలుగు చూసిన మరో భాగోతం ● దేవస్థాన ఆదాయానికి గండికొడుతున్న కొంతమంది అధికారులు, సిబ్బంది



హైదరాబాద్: ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఇంటి దొంగలు ఎక్కువయ్యారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో రోజురోజుకూ అవినీతి పెరుగుతోంది. చింతపండు చోరీ ఘటన మరువకముందే మరో బాగోతం వెలుగు చూసింది. భక్తుల నుంచి వస్తున్న విరాళాలతోపాటు ఇతర రూపాలలో వస్తున్న ఆదాయానికి కొంతమంది అధికారులు, సిబ్బంది గండికొడుతున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని పునర్నిర్మించారు. ఆలయ పునరుద్ధరణ తర్వాత యాదగిరిగుట్టకు భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. రాష్ట్రంతోపాటు దేశ, విదేశాల నుంచి భక్తులు విచ్చేసి స్వామివారి సేవలో తరిస్తున్నారు. కొందరు ఏడాదిలో నాలుగైదు సార్లు దర్శించి స్వామివారి కృపకు పాత్రులు అవుతున్నారు. ఆలయ పునరుద్ధరణ తర్వాత భక్తుల తాకిడి ఎక్కువైంది. సాధారణ రోజుల్లో సగటున 30 నుంచి 50 వేల మంది వరకు వస్తున్నారు. ఇక పండుగలు, సెలవు రోజుల్లో భక్తుల సంఖ్య లక్ష దాటుతోంది. భక్తుల తాకిడితోపాటు స్వామి వారి ఖజానాకు కూడా ఆదాయం భారీగానే వస్తోంది.

**అధికారుల నిర్లక్ష్యం..**

అధికారుల అవినీతి, సిబ్బంది నిర్లక్ష్యంతో ఆలయంలో ఇంటి దొంగలు ఎక్కువయ్యారు. ఆరు నెలల క్రితం ఆలయంలో స్వామివారి లడ్డూ ప్రసాదంలో వినియోగించే చింతపండు చోరీ ఘటన మరువకముందే మరో బాగోతం వెలుగు చూసింది. తిరుమల తరహాలో యాదగిరిగుట్ట క్షేత్రంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ప్రతిమతో కూడిన బంగారు, వెండి డాలర్లను 20 ఏళ్లుగా భక్తులకు దేవస్థానం విక్రయిస్తోంది. కొన్ని కారణాలతో మధ్యలో కొన్నేళ్లు బంగారు వెండి డాలర్ల విక్రయాలు నిలిపివేశారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ప్రధాన ఆలయాన్ని పునరుద్ధరించడం తోపాటు స్వామివారి ప్రతిమతో కూడిన బంగారు, వెండి డాలర్ల విక్రయాలను తిరిగి ప్రారంభించింది.

**బంగారు, వెండి డాలర్ల మాయం..**

స్వామివారి ప్రతిమతో కూడిన బంగారు, వెండి డాలర్లను ప్రచార శాఖ ద్వారా దేవస్థానం విక్రయిస్తోంది. ఈవో పర్యవేక్షణలో దేవస్థాన ఏఈవో ఆధీనంలో కొనసాగే ప్రచార శాఖలో భద్రపరిచి విక్రయాలు సాగిస్తున్నారు. స్వామివారికి వివిధ రూపాల్లో వచ్చిన బంగారు, వెండిని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని మింట్ కంపెనీకి ఆలయ ఈవో అందజేస్తారు. ఇందులో 200 బంగారం డాలర్లు, 1000 వెండి డాలర్లు సిద్ధం చేసిన తర్వాత ఈవో పర్యవేక్షణలో ఉంటాయి. ఇలా కొన్నేళ్లుగా తయారు చేయించి భక్తులకు బంగారు, వెండి డాలర్లను విక్రయిస్తున్నారు.

**అస్తవ్యస్తంగా మారిన పాలన**

గతకొన్నేళ్లుగా యాదాద్రి ఆలయ పాలన అస్తవ్యస్తంగా మారింది. ఆలయ ఈవోలు పూర్తి స్థాయిలో ఉండకపోవడంతో పాలన గాడి తప్పింది. ఆరు నెలల క్రితం స్వామివారి ప్రసాదంలో వినియోగించే చింతపండును కొందరు ఇంటి దొంగలు చోరీ చేశారు. ఈ ఘటన మర్చిపోకముందే భక్తులకు విక్రయించే బంగారు, వెండి డాలర్లు మాయమయ్యాయి. వీటి ఖరీదు సుమారు రూ.10లక్షలని అంచనా. ఇవి ఏడాది క్రితమే మాయం కాగా ఇటీవల ఆడిట్ అధికారులు తనిఖీలు నిర్వహించి బంగారం, వెండి డాలర్లు మాయమైనట్లు ధ్రువీకరించారు.

**ఆలయంలో ఇంటి దొంగలు**

యాదాద్రి ఆలయంలో ఇంటి దొంగల తో పాటు స్వామివారి ప్రతిమ కలిగిన బంగారు వెండి డాలర్లు మాయం కావడం పట్ల భక్తులు మండిపడుతున్నారు. తమ కోరికలు తీరిన తర్వాత స్వామివారికి బంగారు వెండి రూపంలో కానుకలుగా ఇస్తున్నామని భక్తులు చెబుతున్నారు. అలాంటి కానుకలతో తయారుచేసిన డాలర్లు మాయం కావడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆలయాన్ని అభివృద్ధి చేసినప్పటికీ, ఆలయ అధికారులు, సిబ్బందికి ఆధ్యాత్మిక భావన లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని హిందూ సంఘాలు విమర్శిస్తున్నాయి. గతంలో చింతపండు దొంగతనం పై అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడంవల్లే ఇంటి దొంగలు ఎక్కువ అవుతున్నారని ఆరోపిస్తున్నారు. డాలర్ల మాయంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# అవినీతిలో కాంగ్రెస్, టీఆర్ఎస్ దొందు దొందే

● గత 10 సంవత్సరాలలో టిఆర్ఎస్ 10 లక్షల కోట్ల అప్పు చేసింది ● ఫోన్ టాపింగ్ విషయంలో సరైన విచారణ జరగడం లేదు ● కాళేశ్వరం, గొర్రెల స్కాం, జీఎస్టీ, ప్రాజెక్టులు అవినీతిపై సరైన పద్ధతిలో విచారణలు ఎక్కడ ● తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అవినీతి, స్కాంల విషయంలో కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీల మధ్య తీసుకుంటున్న నిర్ణయాలు, వ్యవహార శైలి ఒకే విధంగా కొనసాగుతున్నాయన్న విషయం స్పష్టంగా కనిపిస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు అన్నారు. గురువారం.బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మాట్లాడారు. గత బీఆర్ఎస్ పాలనలో గొర్రెల పంపిణీ స్కాం జరిగిందని ఆరోపణలు వచ్చాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా, ఆ స్కాంపై ఇప్పటివరకు ఎలాంటి సమగ్ర విచారణ జరగడం లేదు.నైని కోల్ బ్లాక్ విషయంలో కూడా బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొనసాగిన అదే కాంట్రాక్టును కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోంది. కేవలం కాంట్రాక్టర్లు, మంత్రివర్గం మారాయి తప్ప కమిషన్ల విధానం మాత్రం అలాగే కొనసాగుతోందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విషయంలో కూడా నిజమైన విచారణ జరగడం లేదు. జరుగుతున్నది అంతా యాక్టింగ్ మాత్రమే. యాక్షన్ తీసుకోవడం లేదు. నోటీసులు ఇచ్చి పబ్లిసిటీ చేసుకోవడానికే పరిమితమవుతున్నారు. లిక్కర్ పాలసీ విషయంలోనూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలసీలనే కొనసాగిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం స్వయంగా అంగీకరిస్తోందన్నారు. మొత్తం మీద గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం స్కాంల విషయంలో ఒకే ధోరణితో వ్యవహరిస్తున్నాయన్న విషయాన్ని తెలంగాణ ప్రజలు గమనించాలన్నారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన స్కాంలపై 100 రోజుల్లోనే విచారణ పూర్తి చేసి, కేసీఆర్ గారిని జైలుకు పంపిస్తామని, అక్కడే డబుల్ బెడ్రూమ్ ఇల్లు కట్టిస్తామని మాటలు చెప్పారు. కానీ ఇప్పుడు కేవలం సిట్ విచారణ పేరుతో కాలయాపన చేస్తూ, ప్రధాన నిందితులను కాపాడుతున్నారు తప్ప ఏ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు.తెలంగాణ ప్రజలను మభ్యపెట్టడమే కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీల ప్రధాన పని అయిపోయిందన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసిందని, కేవలం రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల కోట్ల అప్పులు చేసిందని ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. కానీ అవినీతి కేసుల్లో మాత్రం సిట్ విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి కేసులో రాష్ట్ర ప్రభుత్వం నామమాత్రంగా కొన్ని బ్యారేజీల వరకే సీబీఐ విచారణ అప్పగించింది. అయితే మొత్తం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలు, అవినీతిపై సమగ్ర విచారణ జరగాల్సిందే. ఫోన్ ట్యాపింగ్ కేసులో జరుగుతున్నది యాక్టింగ్ మాత్రమే.. యాక్షన్ తీసుకున్నదేమీ లేదన్నారు.

హెచ్ఎండీఏ స్కాం, గొర్రెల స్కాం, జీఎస్టీ స్కాం, ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలు, ధరణి భూదందా, ఫార్ములా ఈ రేస్ అక్రమాలు... ఇవన్నీ బీఆర్ఎస్ పాలనలో వెలుగులోకి వచ్చిన అతిపెద్ద కుంభకోణాలు అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా, కేసీఆర్ కుటుంబానికి చెందిన ఒక్కరినీ, ఒక్క కీలక బీఆర్ఎస్ నాయకుడినీ జైలుకు పంపలేదన్నారు.పీసీసీ చీఫ్‌గా ఉన్నప్పుడు "తెలంగాణను దోచిన కేసీఆర్ కుటుంబాన్ని చర్లపల్లి జైలుకు పంపుతాం" అని రేవంత్ రెడ్డి ప్రకటించారు. కాళేశ్వరం స్కాం సహా అన్ని అవినీతి కేసులపై తన వద్ద ఆధారాలున్నాయని చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక చేసిందేమీ లేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడుతూ, తప్పుడు కేసులు బనాయిస్తోందన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ఏ కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూరింది, ఎన్ని కమిషన్లు వచ్చాయి అనే అంశాలపై పూర్తిస్థాయి జ్యుడిషియల్ ఎంక్వైరీ జరగాల్సిందే అని అన్నారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, గొర్రెల స్కాం వంటి అన్ని అవినీతి కేసులపై సిట్టింగ్ జడ్జితో జ్యుడిషియల్ ఎంక్వైరీ జరగాలని బిజెపి డిమాండ్ చేస్తోందన్నారు.

త్వరలో రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ సందర్భంగా బిజెపి లేదని కొందరు, బిజెపి మత పార్టీ అని మరికొందరు దుష్ప్రచారం చేస్తున్నారు.బిజెపికి పెరుగుతున్న ప్రజాధరణను అడ్డుకోవడానికే కాంగ్రెస్ – బీఆర్ఎస్ పార్టీలు ఇలాంటి నాటకాలు చేస్తున్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికల్లో గతంలో 163 సర్పంచ్ స్థానాలు మాత్రమే గెలిచిన బిజెపి, ఇటీవలి ఎన్నికల్లో సుమారు వెయ్యి సర్పంచ్‌లు, పదివేల వార్డు మెంబర్లు, 1200 ఉపసర్పంచ్ స్థానాలను గెలుచుకుంది. ఇది తెలంగాణలో బిజెపి క్రమేణా బలపడుతోందని స్పష్టంగా సూచిస్తోందన్నారు. కాంగ్రెస్ – బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే. కాంగ్రెస్ పార్టీకి అవినీతి అనేది అలవాటుగా మారింది. యూపీఏ ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక స్కాంలే దీనికి నిదర్శనం. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో అవినీతికి ఆస్కారం లేకుండా సుపరిపాలన అందిస్తోందన్నారు. ఈ మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మాధవి, బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్, పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, విఠల్, కప్పర ప్రసాద్, సునీత తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాదయాత్ర అధికారం కోసమేనా?

● వైఎస్ఆర్ జలయజ్ఞం పూర్తి చేయలేకపోయాడు ● నవరత్నాల హామీలకు దిక్కులేదు : వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి, సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. జగన్ చేపట్టిన పాదయాత్రను ప్రజల కోసం కాదని, కేవలం అధికారాన్ని నిలుపుకునేందుకు, అధికారం కోసమే అని షర్మిలా ఆరోపించారు. వైఎస్ షర్మిలా తెలిపారు, "అధికారం ఇస్తే జగన్ ఏం చేశాడో మనం చూశాం. వైఎస్ఆర్ జలయజ్ఞం పూర్తి చేయలేకపోయాడు, నవరత్నాల హామీలకు దిక్కులేదు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అన్ని హామీలు పూర్తి చేస్తానని చెప్పిన ఆయన, ఎందుకు చేయలేదు?" అని ఆమె ప్రశ్నించారు. మద్యనిషేధం అంశం కూడా ఆమె విమర్శకు కేంద్రబిందువైంది. "అధికారం ఇస్తే కల్తీ మద్యం ప్రవేశపెట్టి, క్యాష్ పద్ధతిలో మద్య మాఫియాను ప్రోత్సహించాడు. ప్రజల హక్కులు, రక్షణ ఎక్కడ?" అని షర్మిలా అన్నారు. రుషికొండపై సీఎం వైఎస్ జగన్ చర్యలను కూడా షర్మిలా గుప్పించారు. "వేల ఏళ్లుగా నిలిచిన రుషికొండను బోడి గుండు చేసి, ప్రకృతి నాశనానికి పాల్పడ్డాడు. అధికారంలో ఉన్నప్పుడు ఒక్క రోజు కూడా ప్రజల కోసం బయటకు రాలేదు. తన పార్టీ నాయకులకు కూడా అందుబాటులోలేదు" అని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల కోసం మాత్రమే ఆయన ఆరు నెలల ముందే ప్రజల ముందుకు వచ్చారని, అధికారంలో ఉన్నప్పుడు చిత్తశుద్ధి లేకుండా ఉండు పాదయాత్రలు జరుపుతున్నారని షర్మిలా విమర్శించారు. ఆమె అభిప్రాయం ప్రకారం, "అబ్రహాం లింకన్ చెప్పిన మాట నిజమే: ఒక మనిషి నిజమైన నైజం తెలుసుకోవాలంటే అధికారం ఇస్తే చూసేలా చూడాలి. జగన్ అధికారంలో చూసినప్పుడు, ఆయనకు అధికారాన్ని నిలబెట్టుకోగల సామర్థ్యం లేదని స్పష్టం అవుతుంది."వైఎస్ షర్మిలా ఎత్తిచెప్పింది, జగన్ లో మార్పు రావాలి, స్వార్థం తగ్గి మంచితనం పెరగాలి, అప్పుడు మాత్రమే దేవుడు, ప్రజలు అధికారాన్ని ఆయనకు ఇచ్చే అవకాశం ఉండాలి. లేకపోతే ఆయన పాదయాత్రలు, ప్రకటనలు ప్రజల కోసం కాకుండా, కేవలం రాజకీయ ప్రయోజనాలకే పరిమితం అవుతాయని ఆమె హెచ్చరించారు.అయితే, అడిగిన ప్రశ్న చివరిగా: ఏడాది తర్వాత చేసే ఈ పాదయాత్రకు ఇప్పుడు ఎందుకు అనౌన్స్ చేస్తారో, చిత్తశుద్ధి లేకుండా చేస్తున్న యాత్రలు ప్రజలకు ఏమి ఉపయోగపడతాయో అని షర్మిలా ప్రశ్నించారు.



# ఐక్యతే ఆయుధం !

● పార్టీ అంటే కమిట్‌మెంట్ ప్రకాశం అంటే టీడీపీ కంచుకోట ● నాయకులంతా కలిసికట్టుగా ఉండడం ప్రకాశం ప్రత్యేకత ● అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా అందరిదీ ఒక్కటే తీరూ ● సీనియర్- జూనియర్ తేడా లేకుండా కలిసికట్టుగా పోరాటం ● నేతల సమన్వయానికి చంద్రబాబు ముద్ర ● వైసీపీకి అడ్రస్ లేకుండా మారిన నియోజకవర్గాలు ● ప్రకాశం జిల్లాను కంచుకోటగా మార్చిన నాయకుల వ్యూహం

రాజకీయాల్లో పార్టీ బలంగా ఉండాలంటే మాటలు కాదుపార్టీ అంటే పదవులు కాదుఅధికారమే లక్ష్యం కాదుబాధ్యత, క్రమశిక్షణ, కమిట్‌మెంట్‌లే అసలైన రాజకీయ పునాది అని మరోసారి నిరూపించింది ప్రకాశం జిల్లా టీడీపీ. అధికారం ఉన్నప్పుడు గెలుపు పండుగలాలేనప్పుడు పోరాట వేదికలా పార్టీని ముందుకు నడిపించిన నాయకత్వం, నాయకుల ఐక్యతే ఈ జిల్లాను తెలుగుదేశం పార్టీకి అజేయ కంచుకోటగా మార్చింది. అందుకేరాష్ట్రంలో టీడీపీ బలంగా ఉన్న జిల్లాల జాబితాలో ప్రకాశం జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. అందుకే ఈ జిల్లా రాజకీయాలు పూర్తిగా టీడీపీ గుప్పిట్లోకి వెళ్లాయి. అధికారంలో ఉన్నా, లేకపోయినా వెనకడుగు వేయని నాయకుల తీరే ప్రకాశాన్ని తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా మార్చింది.

**సూర్యప్రతినిధి, ఒంగోలు :** రాష్ట్ర రాజకీయాల్లో జిల్లాల పాత్ర కీలకం. కానీ అన్ని జిల్లాలు ఒకేలా ఉండవు. కొన్ని జిల్లాలు ఎన్నికల వేళ మాత్రమే గుర్తుకొస్తాయి. ప్రకాశం జిల్లా మాత్రం ప్రతి రాజకీయ దశలో టీడీపీకి వెన్నెముకలా నిలుస్తోంది. పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనూ నాయకులు చెదరలేదు. కేడర్ నిరాశకు లోనుకాలేదు. సీనియర్ నాయకులు మార్గనిర్దేశం చేస్తేజూనియర్ నాయకులు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్లి పార్టీని సజీవంగా ఉంచారు. ఈ సమన్వయమే జిల్లాలో టీడీపీ రాజకీయ శక్తిని పెంచింది. ప్రకాశం జిల్లా నాయకుల పనితీరును పలుమార్లు పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బహిరంగంగానే ప్రశంసించారు. "ప్రకాశం జిల్లా నాయకత్వం పార్టీకి అండగా నిలుస్తోంది" అనే సంకేతం ఆయన మాటల్లో స్పష్టంగా కనిపించింది. ఇది కేవలం అభినందన కాదుజిల్లా రాజకీయాలపై అధినేతకు ఉన్న నమ్మకానికి నిదర్శనం. ప్రకాశం జిల్లాలో టీడీపీ నాయకుల మధ్య ఉన్న ఈ ఐక్యత ప్రభావం ప్రత్యర్థి వైసీపీపై తీవ్రంగా పడింది.జిల్లాలో వైసీపీ రాజకీయంగా పూర్తిగా వెనుకబడింది. కొన్ని నియోజకవర్గాల్లో పార్టీ కార్యాలయాలు ఉన్నాయా లేదా అన్న స్థాయికి వైసీపీ ఉనికి చేరింది. ప్రజా సమస్యలపై గళమెత్తే నాయకత్వం లేకపోవడం, కేడర్‌లో ఆత్మవిశ్వాసం కోల్పోవడం వల్ల వైసీపీ పాత్ర నామమాత్రంగా మారింది. దానికి భిన్నంగా టీడీపీ మాత్రం ప్రజల మధ్యే రాజకీయాన్ని నడుపుతోంది. గ్రామం నుంచి మండలం, నియోజకవర్గం నుంచి జిల్లా వరకు పార్టీ యంత్రాంగం నిరంతరం యాక్టివ్‌గా ఉంది. కార్యకర్తలకు అండగా నిలిచే నాయకత్వం ఇవే ప్రకాశం జిల్లా టీడీపీకి ప్లస్ పాయింట్లుగా మారాయి. ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది నాయకుల మధ్య సమన్వయం. పదవుల కోసం పోటీ లేదుక్రెడిట్ కోసం గందరగోళం లేదుపార్టీ గెలుపే లక్ష్యంగా అందరూ ఒకే దిశగా నడుస్తున్నారు.ఈ రాజకీయ పరిపక్వతే గత సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలో టీడీపీ ఆధిపత్యాన్ని మరింత బలపరిచింది. అందుకే నేడు ప్రకాశం జిల్లా రాజకీయాల్లో టీడీపీకి ఒక స్పష్టమైన వాస్తవం కనిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రకాశం జిల్లా టీడీపీకి కేవలం ఓ జిల్లా మాత్రమే కాదు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో దిశానిర్దేశం చేసే మోడల్ జిల్లాగా మారుతోంది. అందుకే ఈ జిల్లాను చూసి మిగతా జిల్లాలు రాజకీయ పాఠాలు నేర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పార్టీకి క్లిష్టకాలం వచ్చినప్పుడు ఎవరు నిలబడతారుఎవరు వెనక్కి తగ్గుతారు అన్నదే రాజకీయ బలం కొలమానం. అలాంటి పరీక్షల్లో ప్రకాశం జిల్లా టీడీపీ ఎప్పుడూ వెనకడుగు వేయలేదు. జిల్లా నేతల సమన్వయం, కార్యకర్తల అంకితభావం, ప్రజలతో మమేకమై చేసే రాజకీయ శైలి ఇవన్నీ ప్రకాశం జిల్లాను ప్రత్యేకంగా నిలబెట్టాయని చెప్పవచ్చు. జిల్లా అధ్యక్షులుగా దామచర్ల జనార్ధన్ పని చేసిన నాటి నుంచే నాయకులని ఏకతాటి పై తీసుకురావడంలో ఆయన తీసుకునే చొరవే..జిల్లాలో టీడీపీ బలంగా ఉండడానికి కారణమని చేపవచ్చు. 2019 ఎన్నికల్లో రాష్ట్రం మొత్తం వైఎస్సార్‌సీపీ ప్రభంజనం కొనసాగగా.. ప్రకాశం జిల్లాలో మాత్రం నాలుగు స్థానాలను తెలుగు దేశం పార్టీ గెలుచుకోవడం ఇక్కడి నాయకుల ఐక్యతే అని చెప్పాలి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మొత్తం 12 అసెంబ్లీ నియోజకవర్గాలు, 1 లోక్ సభ నియోజకవరం ఉంటే.. 2014 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఆరు స్థానాల్లో గెలిచింది.. టీడీపీ ఐదు స్థానాల్లో విజయం సాధించింది.. ఒక స్థానంలో స్వతంత్ర అభ్యర్థి గెలిచారు. చీరాల నుంచి ఇండిపెండెంట్‌గా పోటీచేసిన ఆమంచి కృష్ణమోహన్ గెలుపొందారు. 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభంజనంలో.. వైఎస్సార్‌సీపీ 8 స్థానాల్లో గెలవగా.. టీడీపీ అద్దంకి, పర్చూరు, చీరాల, కొండెపి నాలుగు స్థానాల్లో గెలిచింది. 2019 ఎన్నికల్లో ఒంగోలు ఎంపీగా వైఎస్సార్‌సీపీ నుంచి మాగుంట శ్రీనివాసులు రెడ్డి విజయం సాధించారు. 2024 ఎన్నికల్లో విచిత్రంగా 2019లో వైఎస్సార్‌సీపీ నుంచి పోటీచేసి గెలిచిన మాగుంట శ్రీనివాసులురెడ్డి టీడీపీ కూటమి తరఫున టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించారు.ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మొత్తం చీరాల, పర్చూరు, ఒంగోలు, సంతనూతలపాడు, అద్దంకి, దర్శి, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, యర్రగొండపాలెం, కందుకూరు, కొండేపి నియోజకవర్గాలు ఉండగా.. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో 10 స్థానాలను కైవసం చేసుకుంది. 2019 ఎన్నికల్లో నాలుగు స్థానాలు ఉన్న టీడీపీ 2024 ఎన్నికల్లో ఆ సంఖ్య 10 కి పెరడం కేవలం ఈ జిల్లాలోని టీడీపీ నాయకుల ఐక్యత, పట్టుదల, కలిసి పని చేయడం ద్వారానే సాధ్యమైంది.నియోజక వర్గాలలో ఏ కార్యక్రమం జరిగినా.. నాయకులు దామచర్ల జనార్థన రావు, గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు, డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి,ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, బీఎన్ విజయ్ కుమార్, మద్దులూరి మాల కొండయ్య,ముత్తముల అశోక్ రెడ్డి,కందుల నారాయణరెడ్డి,ఇంటూరి నాగేశ్వరరావు,గూడూరి ఎరిక్షన్ బాబు, గొట్టిపాటి లక్ష్మి, దామచర్ల సత్య, నూకసాని బాలాజీ లు కలిసి కట్టుగా వెళ్ళడం.. కార్యక్రమాన్ని విజయ వంతం చేయడం జరుగుతుంది.

**ప్రకాశం జిల్లాను కంచుకోటగా మార్చిన టీడీపీ నాయకుల వ్యూహం :** ప్రకాశం జిల్లా రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ తిరుగులేని ఆధిపత్యాన్ని కొనసాగించడానికి ప్రధాన కారణం జిల్లా నాయకుల సమిష్టి వ్యూహమే. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా పార్టీని నిలబెట్టే లక్ష్యంతో నాయకులు, కార్యకర్తలు ఒకే తాటిపై నిలబడి పనిచేయడం జిల్లాను టీడీపీకి కంచుకోటగా మార్చింది. సీనియర్ నాయకుల అనుభవం, జూనియర్ నాయకుల చురుకుదనం కలసి జిల్లాలో బలమైన రాజకీయ సమన్వయాన్ని ఏర్పరిచాయి. పదవుల కోసం పోటీ కాకుండా, పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగడం టీడీపీకి పెద్ద బలంగా మారింది. నియోజకవర్గాల వారీగా పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయడం, కార్యకర్తలకు నిరంతరం అండగా నిలవడం ద్వారా కేడర్‌లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు, ప్రభుత్వ వైఫల్యాలపై స్పష్టమైన వైఖరి, ప్రజల మధ్య ఉండే రాజకీయ శైలి జిల్లాలో టీడీపీకి అనుకూల వాతావరణాన్ని తీసుకొచ్చాయి. ఇదే సమయంలో ఇప్పుడు ప్రతిపక్ష వైసీపీ జిల్లా రాజకీయాల్లో బలహీనపడటానికి ఈ ఐక్యత ప్రధాన కారణంగా మారింది. అనేక నియోజకవర్గాల్లో వైసీపీ కార్యకలాపాలు నామమాత్రంగా మారడం రాజకీయంగా స్పష్టంగా కనిపిస్తోంది.

జిల్లా నాయకుల పనితీరును పలుమార్లు పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రశంసించడం కూడా టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని పెంచింది. ఇది నాయకత్వంపై అధినేతకు ఉన్న నమ్మకానికి నిదర్శనంగా భావిస్తున్నారు. మొత్తంగా పార్టీ క్రమశిక్షణ, నాయకుల మధ్య సమన్వయం, కేడర్ బలం ఈ మూడు అంశాలే ప్రకాశం జిల్లాను తెలుగుదేశం పార్టీకి అజేయమైన రాజకీయ కంచుకోటగా నిలబెట్టిన వ్యూహంగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.



# అత్యంత వైభవంగా మేడారం

# మహా జాతర

**గద్దెలపైకి సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు**

**భక్తుల జయజయధ్వానాల మధ్య గద్దెలపైకి వనదేవతలు**

**వనదేవతలను తీసుకువస్తుండగా అడుగడుగునా శివసత్తుల పూనకాలు**

**తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లా మేడారంలో రెండేళ్లకోసారి జరిగే సమ్మక్క-సారక్క జాతర, కేవలం ఒక పండుగ మాత్రమే కాదు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగగా.. భారతదేశంలో కుంభమేళా తర్వాత కోట్ల సంఖ్యలో భక్తులను ఆకర్షించే అతిపెద్ద ఉత్సవంగా నిలిచింది. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుంచి, అలాగే విదేశాల నుంచి కూడా ఈ నాలుగు రోజుల జాతరలో పాల్గొనేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు . జ 31వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగనునున్నాయి. అయితే జాతరకు ఒక నెల ముందు నుంచే లక్షలాది మంది మేడారానికి పోటెత్తడం విశేషం. ఈ అద్భుతమైన జాతరకు మూలమైన సమ్మక్క-సారక్కలు ఎవరు, వారి చరిత్ర ఏమిటి, ఈ పండుగ ఎలా ప్రారంభమైంది అనే వివరాలను తెలుసుకుందాం.**



ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గిరిజన కుంభమేళా మేడారం సమ్మక్క సారలమ్మ జాతర. ఈసారి మేడారం జాతర మంత్రి సీతక్క పూర్తిగా తన భుజస్కంధాలపై వేసుకుని నడిపిస్తున్నారు. కోట్లాదిమంది భక్తులు తరలివచ్చే ఈ జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పక్కా ప్రణాళికతో మంత్రి సీతక్క ఆదేశాలతో అధికారులు పనిచేస్తున్నారు. మేడారం జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. మేడారం గద్దెలపైకి సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు చేరుకున్నారు. దీంతో మహాజాతరలో తొలి ఘట్టం పూ-ర్తయింది. బుధవారం అర్ధరాత్రి భక్తుల జయజయధ్వానాల మధ్య డోలు, వాయిద్యాల నడుమ గద్దెలపైకి వనదేవతలు చేరుకున్నారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం పూజారులు వన దేవతలను తీసుకువచ్చారు. వన దేవతలను తీసుకువస్తుండగా శివసత్తులు అడుగడుగునా పూనకాలు వేశారు. సారలమ్మ రాక సందర్భంగా ఎదురుకోళ్లతో భక్తులు స్వాగతం పలికారు. మూడంచెల భద్రత నడుమ వన దేవతలు గద్దెలపైకి చేరుకున్నారు. గద్దెలపై కొలువుదీరిన వన దేవతలను దర్శించకుని మొక్కులు చెల్లించుకున్నారు.

**సమ్మక్క-సారక్క నేపథ్యం:** సమ్మక్క, సారక్కలు తల్లి-కూతుర్లు. సుమారు 700 సంవత్సరాల క్రితం, కాకతీయ రాజులు ఈ ప్రాంతాన్ని పరిపాలిస్తున్న కాలంలో, వీరు తెలం గాణలోని జగిత్యాల జిల్లా ప్రాంతానికి చెందిన గిరిజన జాతికి చెందినవారు. గిరిజనుల దొర అయిన మేడరాజు అడవిలో వేటాడుతుండగా.. ఒక పుట్టపై పులులు, సింహాలు కాపలాగా ఉన్న పసిపాప సమ్మక్కను కనుగొని.. ఆమెను పెంచుకున్నాడు. సమ్మక్క రాకతో వారి ప్రాంతంలో కరువులు, సమస్యలు తగ్గిపోయాయి. ఆమె చేతి పసరుతో రోగాలు నయమయ్యేవని ప్రతీతి. యుక్తవయస్సు వచ్చిన తర్వాత సమ్మక్కను మేడారం పాలకుడు, తన మేనల్లుడు అయిన పగిడిద్ద రాజుకు ఇచ్చి వివాహం చేశారు. వీరికి సారలమ్మ, నాగులమ్మ అనే ఇద్దరు కుమార్తెలు, జంపన్న అనే కుమారుడు కలిగారు. మేడరాజు పొలవాస ప్రాంతానికి కోయ రాజు కాగా, పగిడిద్ద రాజు మేడారం పాలకుడు.



**కాకతీయులతో యుద్ధం, త్యాగాలు :** కాకతీయ సామ్రాజ్యం విస్తరణలో భాగంగా, కాకతీయ మొదటి ప్రభువు మేడరాజు పాలించిన ప్రాంతాన్ని ఆక్రమించేందుకు దండెత్తాడు. ఈ దాడిని తట్టుకోలేక మేడరాజు తన కుమార్తె సమ్మక్క వద్ద మేడారంలో ఆశ్రయం పొందుతాడు. పగిడిద్ద రాజు కాకతీయుల సామంతుడిగా ఉంటూ, వారికి ప్రతి నెలా కప్పం కట్టేవాడు. అయితే, మూడు సంవత్సరాలుగా ఏర్పడిన కరువుల వల్ల కప్పం కట్టలేకపోవడం, మేడరాజుకు ఆశ్రయం ఇవ్వడం వంటి కారణాలతో కాకతీయులు ఆగ్రహించి మేడారంపై దండెత్తారు. కాకతీయ సైన్యాన్ని ఎదుర్కొనేంత బలం లేకపోయినా.. పగిడిద్ద రాజు, సమ్మక్క, సారక్క, వారి పిల్లలు సారలమ్మ, నాగులమ్మ, జంపన్నతో సహా కోయ ప్రజలంతా యుద్ధానికి సిద్ధమయ్యారు. వేల సంఖ్యలో, బలమైన ఆయుధాలు, గుర్రాలు, ఏనుగులతో వచ్చిన కాకతీయ సైన్యంతో వందల సంఖ్యలో ఉన్న కోయ ప్రజలు బాణాలు, మొండి కత్తులతో భీకరంగా పోరాడారు. ఈ యుద్ధంలో పగిడిద్ద రాజు, సారలమ్మ, నాగులమ్మ వీరమరణం పొందారు. కుటుంబ సభ్యుల మరణాలను చూసిన జంపన్న.. అవమానాన్ని భరించలేక పక్కనే ఉన్న సంపెంగ వాగులోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటి నుంచి ఆ వాగును జంపన్న వాగుగా పిలుస్తున్నారు. తన కుటుంబ సభ్యులందరూ మరణించారని తెలిసిన సమ్మక్క, ఏమాత్రం వెనుకాడకుండా కాళీమాతలా విజృంభించి శత్రువులను ఎదుర్కొంది. అయితే, వెనుక నుంచి ఒక సైనికుడు దొంగచాటున పొడిచి సమ్మక్కను తీవ్రంగా గాయపరిచాడు. రక్తం కారుతుండగానే ఆమె చిలుకల గుట్ట వైపు వెళ్లి, నెమలినార చెట్టు కింద ఉన్న పుట్ట దగ్గర కుంకుమ భరిణెగా మారి అదృశ్యమైంది.

**మేడారం జాతర ఆవిర్భావం,**

సమ్మక్క అదృశ్యమైన తర్వాత, గిరిజన ప్రజలకు ఆకాశం నుంచి కొన్ని మాటలు వినిపించాయి. 'ఈ గడ్డమీద పుట్టిన ప్రతి ఒక్కరూ వీరుడిలా రాజ్యాన్ని పాలించాలని, ఇక్కడ రెండు గద్దెలు కట్టి రెండేళ్లకొకసారి ఉత్సవం జరిపిస్తే వారి కోరికలు నెరవేరుస్తాను' అని ఆ మాటల సారాంశం. ఈ మాటలను అమ్మ ఆదేశంగా భావించిన గిరిజనులు.. ఈ విషయం తెలిసిన కాకతీయ రాజైన ప్రతాపరుద్రుడు సైతం సమ్మక్క భక్తునిగా మారిపోయాడు. ఆయన గిరిజనుల కప్పాన్ని రద్దు చేసి, సమ్మక్క వెలిసిన చోట రెండు గద్దెలను కట్టించి, ప్రతి రెండేళ్లకోసారి జాతర నిర్వహణకు ప్రతాపరుద్రుడు ఆదేశించాడు.

**లక్ష్మీపురం నుండి బయల్దేరి**

బుధవారం ఉదయం 11 గంటలకు లక్ష్మీపురం నుండి బయల్దేరి మేడారంలోని సమ్మక్క ఆలయానికి చేరుకున్నారు పగిడిద్దరాజు, గోవిందరాజు. సమ్మక్క ఆలయంలో పూజల అనంతరం గద్దెల ప్రాంగణానికి పగిడిద్దరాజు గోవిందరాజు చేరుకున్నారు. సారలమ్మను జంపన్న వాగు మీదుగా మేడారం చేరుస్తుండగా భక్తుల పూనకాలతో తన్మయత్వానికి లోనయ్యారు. దారి పొడవునా అమ్మవారికి ఘన స్వాగతం పలుకుతూ భక్తి పారవశ్యంలో మునిగితేలారు లక్షలాది ప్రజలు.

**తొలి ఘట్టం పూర్తి : :** గద్దెలపైకి వన దేవతల ఆగమనంతో మేడారం జాతరలో తొలి ఘట్టం పూర్తైంది. కుంకుమ భరిణ రూపంలో గద్దెలపైకి సారలమ్మ చేరుకుంది. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి మేడారానికి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాల్లో మేడారం చేరుకుంటున్నారు. దీంతో మేడారం, జంపన్నవాగు పరిసర ప్రాంతాలు భక్తజన సంద్రంగా మారాయి. జంపన్న వాగులో భక్తులు పుణ్యస్నానాలను ఆచరిస్తున్నారు. అనంతరం గద్దెల వద్దకు చేరుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. అమ్మవార్లకు నిలువెత్తు బంగారం సమర్పిస్తున్నారు. ఈ నెల 31 వరకు మేడారం మహా జాతర జరగనుంది.



**నాలుగవ రోజు :** నాలుగవ రోజు సాయంత్రం వారికి ఆవాహన పలికి తిరిగి వనప్రవేశం చేయిస్తారు. ఈ పూజలను వంశపారంపర్యంగా గిరిజన పూజారులే నిర్వహిస్తారు. అమ్మవార్లకు బంగారంగా బెల్లాన్ని సమర్పించుకోవడం ఇక్కడి ప్రత్యేక ఆచారం. ఈ జాతర తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల నుంచి కులమతాలకు అతీతంగా కోట్లాది మంది భక్తులను ఆకర్షిస్తూ.. సమ్మక్క-సారక్కల త్యాగాలను, గిరిజన సంస్కృతిని సజీవంగా నిలబెడుతోంది. కాకతీయుల కాలం నుంచి ఇప్పటి వరకు మేడారం జాతరకు వచ్చే భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతూనే ఉండటం విశేషం.

**జాతీయ పండుగగా ప్రకటించాలని కోరుతూ :** ఇదిలా ఉండగా.. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి ఉల్ ఓరం, కేంద్ర బొగ్గు మరియు గనుల మంత్రి జి. కిషన్ రెడ్డి గురువారం మేడారం అమ్మవార్లను దర్శించుకున్నారు. తెలంగాణ మంత్రులు దానసరి అనసూయ (సీతక్క), అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శ్రీనివాస రెడ్డి వారిని స్వాగతించారు. మేడారం జాతరను జాతీయ పండుగగా ప్రకటించాలని కోరుతూ వారు కిషన్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ద్వైవార్షిక జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించి శుక్రవారం ములుగు జిల్లాలో సెలవు ప్రకటించింది.

**మేడారం జాతర కోసం సీతక్క శ్రమ :** జాతరకు నెల రోజుల ముందు నుండి మేడారం లోనే ఉండి పనులను పరిశీలించిన, పర్యవేక్షించిన సీతక్క ఈ జాతరను సక్సెస్ చేయడం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. ప్రపంచ దేశాలను దృష్టిని ఆకర్షించడం కోసం కూడా సీతక్క తన వంతుగా శ్రమిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల న్యూజిలాండ్ దేశ మావోరి తెగకు చెందిన గిరిజనులను మేడారం జాతరకు ఆహ్వానించారు. వారు తమ ట్రైబల్ డాన్సులతో సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్నారు.

**సారలమ్మ గుడి వద్ద సీతక్క డ్యాన్స్ :** ఈ సమయంలో వారితో కలిసి డాన్స్ చేసిన సీతక్క, నిన్న రాత్రి సారలమ్మను గద్దెకు తీసుకొస్తున్న క్రమంలో కూడా సీతక్క పోలీస్ అధికారులతో కలిసి డాన్స్ చేశారు. సారలమ్మను గద్దెపైకి స్వాగతించటానికి కన్నెపల్లిలోని సారలమ్మ గుడికి వెళ్ళిన మంత్రి సీతక్క అమ్మవారి పవిత్ర సన్నిధిలో పోలీసులు, ఆదివాసి గిరిజనులతో కలిసి డాన్స్ చేసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

**సమ్మక్క, సారలమ్మలపై సీతక్క భక్తి :** సమ్మక్క సారలమ్మల జాతర గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక అని, ఒక ఆదివాసి స్త్రీగా తను సమ్మక్క సారలమ్మల జాతరను ఇంత ప్రత్యేకంగా నిర్వహించుకునే అదృష్టం దక్కించుకున్నారని సీతక్క సంతోషం వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి. సమ్మక్క సారలమ్మ జాతరను ఒక పండుగగా కాకుండా గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనంగా ప్రభుత్వం చూస్తోందని అనేకమార్లు స్పష్టం చేశారు.

**విద్య వెంకట్, - తెలంగాణ బ్యూరో ప్రతినిధి**
**- 93916 18181**

## సారలమ్మ ఆగమన ప్రక్రియ



ఆదివాసీ నృత్యాలు, డప్పు చప్పుళ్ళ మధ్య సారలమ్మ ఆగమన ప్రక్రియ మొదలైంది. దారి పొడవునా భక్తుల నీరాజనాలు, శివసత్తుల పూనకాలు, సారలమ్మ నినాదాలతో మేడారం మురిసిపోయింది. సారాలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య సారలమ్మను తీసుకొస్తుండగా, కాక కిరణ్, కాక వెంకటేశ్వర్లు సంరక్షకులుగా ఉన్నారు. హనుమాన్ జెండాతో సోలెం వెంకన్న ముందు నడవగా.. గొంది లక్ష్మయ్య జలకంతో, కాక రంజిత్ దూప దీపంతో కలిసి వచ్చారు. కాక కనకమ్మ, కాక భుజంగరావు, కాక లక్ష్మీబాయి బృందం సారలమ్మను మేడారం తీసుకొచ్చారు. సారలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజల తర్వాత అధికారులు ఆదివాసీలతో కలిసి నృత్యాలు చేశారు. వారితో మంత్రి సీతక్క సైతం కలిసి నృత్యం చేశారు. వెదురు కర్ర రూపంలో ఉన్న సారలమ్మను తీసుకొస్తుండగా భక్తులు తల్లిని తాకేందుకు ఎగబడ్డారు. పడిగే రూపంలో పూనుగొండ్ల నుండి బయల్దేరిన పగిడిద్దరాజు, కొండాయి నుండి బయల్దేరిన గోవిందరాజును గోవిందరావు పేట మండలం లక్ష్మీపురం వద్ద ఎదుర్కొని విడిదింట్లో బస చేశారు.

## సేవలో 40 వేల మంది సిబ్బంది



మేడారం జాతర దృష్ట్యా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఐజీ చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలోని పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర మంత్రులే కాకుండా కేంద్ర మంత్రులు కూడా అమ్మవార్లను దర్శించుకునే సందర్భం ఉన్నందున భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఆలయ ప్రాంగణం తో పాటు జాతర పరిసర ప్రాంతాల్లో నిశితంగా పరిశీలిస్తున్నారు. గురువారం సాయంకాలం సమ్మక్క తల్లి రానున్న కీలక ఘట్టాన్ని దృష్టిలో పెట్టుకొని బత్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం చుట్టుపక్కల పోలీస్, బాంబు డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ బృందాలు విచిత్ర సోదరులు నిర్వహించారు. 42 హెక్టార్లలో 21 శాఖలకు చెందిన 40 వేల మంది సిబ్బంది జాతర విధుల్లో భాగస్వాములయ్యారు. మరోవైపు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ బుధవారం హైదరాబాద్‌లోని సెక్రటేరియట్ నుంచి హై ఫ్రీక్వెన్సీ వాకీటాకీతో మేడారంలో ట్రాఫిక్ విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పని చేయాలని అధికారులకు పొంగులేటి సూచించారు.

# సూర్య స్పోర్ట్స్

## రవిశాస్త్రి రీఎంట్రీ..
# కానీ ఓ కండిషన్?



● భారత క్రికెట్ వర్గాల్లో ఓ ఆసక్తికర చర్చ ● రవిశాస్త్రి రీఎంట్రీ అసాధ్యమేనా

భారత క్రికెట్ వర్గాల్లో ఓ ఆసక్తికర చర్చ మొదలైంది. మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి మళ్లీ టీమిండియాకు సేవలందించేందుకు రాబోతున్నాడా? అంటే.. అవును అనే సమాధానం వినిపిస్తోంది. ఇప్పుడు రవిశాస్త్రి రీఎంట్రీ సోషల్ మీడియా, క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. 2029 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (ఔజ) వరకు రవిశాస్త్రిని టెస్ట్ జట్టు కోచ్‌గా తిరిగి తీసుకురావాలని బీసీసీఐ గట్టిగా ప్రయత్నాలు చేస్తోందని సమాచారం.



రవిశాస్త్రి కోచింగ్‌లో భారత్ టెస్ట్ క్రికెట్‌లో అద్భుత విజయాలు అందుకుంది. ఆస్ట్రేలియాలో వరుసగా టెస్ట్ సిరీస్ విజయాలు, విదేశీ గడ్డపై దూకుడైన ఆటతీరుతో రవిశాస్త్రి--విరాట్ కోహ్లీ కాంబినేషన్ ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది. ఈ నేపథ్యంలోనే మరోసారి ఆ జోడీని తీసుకురావాలన్న ఆలోచన బీసీసీఐలో ఉందన్న ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయంలో రవిశాస్త్రి ఓ షరతు పెట్టాడని సమాచారం. విరాట్ కోహ్లీని మళ్లీ టెస్ట్ జట్టులోకి తీసుకురావాలని, అతడిని కెప్టెన్‌గా నియమిస్తేనే.. తాను కోచ్‌గా బాధ్యతలు స్వీకరిస్తానని బీసీసీఐకి చెప్పాడట. కోహ్లీ కెప్టెన్సీ లేకుండా తాను ఈ బాధ్యత చేపట్టబోనని స్పష్టంగా చెప్పినట్లు ప్రచారం సాగుతోంది.

విరాట్ కోహ్లీ విషయానికి వస్తే.. ప్రస్తుతం వన్డే జట్టులో సీనియర్ బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. టీ20, టెస్టులకు అతడు వీడ్కోలు చెప్పిన విషయం తెలిసిందే. విరాట్ నాయకత్వంలో టీమిండియా చూపిన దూకుడు, ఫిట్‌నెస్ సంస్కృతి, విదేశీ విజయాలు ఇప్పటికీ అభిమానుల మనసుల్లో చెరగని ముద్రగా ఉన్నాయి. అందుకే మళ్లీ కోహ్లీని టెస్టుల్లో చూడాలనే డిమాండ్ సోషల్ మీడియాలో బలంగా వినిపిస్తోంది. అయితే ఒకసారి రిటైర్ అయ్యాక రీఎంట్రీ ఇచ్చేది లేదని కోహ్లీ ఇప్పటికే స్పష్టం చేశాడు. సో రవిశాస్త్రి రీఎంట్రీ కూడా అసాధ్యమనే చెప్పాలి. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ హయాంలో భారత్ టెస్టుల్లో వరుస పరాజయాలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే.

## ఎందుకు రిటైర్మెంట్ ప్రకటించానంటే..



టీమ్ఇండియా మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ 2019లో అంతర్జాతీయ క్రికెట్‌కు తన రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ సంవత్సరం వన్డే ప్రపంచ కప్ కోసం ప్రకటించిన భారత జట్టులో చోటు దక్కకపోవడంతో యువరాజ్ అంతర్జాతీయ క్రికెట్, ఇండియన్ ప్రీమియర్ లీగ్ నుంచి తప్పుకున్నాడు. అప్పట్లో తాను క్రికెట్‌కు ఎందుకు వీడ్కోలు పలకాల్సి వచ్చిందో ఇటీవల అతడు వెల్లడించాడు. ఆటను ఆస్వాదించలేకపోవడం వల్లే తాను ఆ నిర్ణయాన్ని తీసుకోవాల్సి వచ్చిందన్నాడు.

'నా ఆటను నేను ఆస్వాదించలేకపోయాను. అలాగే నాకు మద్దతు, గౌరవం లభించలేదని భావించాను. అలాంటప్పుడు నేను ఇంకా ఎందుకు క్రికెట్ ఆడాలి అని అనిపించింది. ఇంకా నేను ఏం నిరూపించుకోవాలి. మానసికంగా, శారీరకంగా ఇంతకుమించి చేయలేన నిపించింది. అందుకే క్రికెట్ నుంచి రిటైరయ్యాను' అని యువరాజ్ సింగ్.. ఓ పాడ్‌కాస్ట్‌లో భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జాతో అన్నాడు. యువరాజ్ సింగ్ తన కెరీర్‌లో 40 టెస్టు మ్యాచుల్లో 1,900 పరుగులు చేశాడు. అందులో 3 సెంచరీలు, 11 హాఫ్ సెంచరీలున్నాయి. 304 వన్డేల్లో 8,701 పరుగులు సాధించాడు. అందులో 14 సెంచరీలు, 52 హాఫ్ సెంచరీలున్నాయి. 58 టీ20ల్లో 1,177 రన్స్ చేశాడు. ఈ ఫార్మాట్లో 8 హాఫ్‌సెంచరీలు చేశాడు. ఐపీఎల్‌లో 132 మ్యాచుల్లో 2,750 పరుగులు సాధించాడు. 13 అర్ధశతకాలు బాదాడు.

## విశాఖ టీ20లో శివాలెత్తిన శివమ్ దూబే



విశాఖపట్నంలో న్యూజిలాండ్‌తో జరిగిన జరిగిన నాలుగో టీ20లో టీమిండియా ఆల్‌రౌండర్ శివమ్ దూబే శివాలెత్తాడు. 23 బంతుల్లోనే 65 పరుగులు చేశాడు. అతడి ఇన్నింగ్స్‌లో ఏడు సిక్సర్లు, మూడు ఫోర్లు ఉన్నాయి. న్యూజిలాండ్ స్పిన్నర్ ఇష్ సోధీ వేసిన ఓవర్‌లో ఏకంగా 28 రన్స్ పిండుకున్నాడు. కేవలం 15 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తిచేసి.. అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో వేగవంతమైన అర్ధ సెంచరీ చేసిన మూడో భారత బ్యాట్స్‌మన్‌గా రికార్డుల్లో నిలిచాడు. ప్రస్తుతం దూబే పేరు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఇక మ్యాచ్ అనంతరం దూబే తన ఇన్నింగ్స్‌పై మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాను ఇప్పుడు స్మార్ట్ ప్లేయర్ అని పేర్కొన్నాడు. తాను కేవలం పవర్ హిట్టింగ్‌తోనే కాకుండా.. మెరుగైన ఆలోచనా విధానంతో కూడా ఆడుతున్నానని స్పష్టం చేశాడు. మ్యాచ్ అనంతరం శివమ్ దూబే మాట్లాడుతూ... 'ఈరోజు చాలా సంతోషంగా ఉంది. ఇదంతా నా కఠిన శ్రమకు దక్కిన ఫలితం. వరుసగా మ్యాచ్‌లు ఆడుతుండటంతో నా మైండ్‌సెట్ పూర్తిగా మారింది. బౌలర్ ఎలాంటి బంతులు వేస్తాడో ముందే అర్థం చేసుకోగలుగుతున్నాను. కఠిన పరిస్థితుల్లో బ్యాటింగ్ చేయడంతో నా ఆట మరింత మెరుగైంది. బౌలింగ్ కూడా నా ఎదుగుదలలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ మ్యాచ్‌లో బౌలింగ్ చేయకపోయినా.. ఇంతకుముందు కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నాకు బౌలింగ్ చేసే అవకాశాలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు. బౌలింగ్ చేస్తే ఆటపై అవగాహన పెరుగుతుంది. మరింత స్మార్ట్ ప్లేయర్ అవుతారు' అని చెప్పాడు.



## ఫిబ్రవరి 7 నుంచి
# టీ20 వరల్డ్ కప్ ఆరంభం

● డిపెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగుతున్న టీమిండియా

● భారత్‌కు సవాళ్లు ఎదురుకానున్నాయని అంటున్న రోహిత్

టీ20 వరల్డ్ కప్ 2026 ప్రారంభానికి ఇంకా వారం రోజుల సమయం మాత్రమే ఉంది. భారత్, శ్రీలంక వేదికగా ఫిబ్రవరి 7 నుంచి మెగా టోర్నీ ఆరంభం కానుంది. ప్రస్తుతం న్యూజిలాండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌ను భారత్ సన్నాహంగా ఉపయోగించుకుంటోంది. ఇటీవలి కాలంలో వరుస విజయాలు, డిపెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగుతున్న టీమిండియా.. సునాయాసంగా సెమీ ఫైనల్‌కు దూసుకెళుతుందని మాజీలు అభిప్రాయపడుతున్నారు. అయితే మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ మాత్రం భారత్‌కు కొన్ని సవాళ్లు ఎదురుకానున్నాయని అంటున్నాడు. స్పెషలిస్ట్ స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తిలను తుది జట్టులోకి తీసుకునే విషయంలో ఇబ్బంది ఉంటుందని హిట్‌మ్యాన్ చెప్పాడు.

'గత ఏడాది కాలంగా భారత్ ఎక్కువగా స్పిన్నర్లపై ఆధారపడింది. వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ త్రయం ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌పై ఆధిపత్యం చెలాయించింది. స్పిన్నర్ల విషయంలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు పెద్ద సవాలు ఎదురుకానుంది. వరుణ్, కుల్దీప్ ఇద్దరూ తుది జట్టులో ఉంటే.. భారత్ ఇద్దరు సీమర్లతోనే ఆడాల్సి ఉంటుంది. ఇద్దరిలో ఒకరిని ఎంచుకోవడం పెద్ద తలనొప్పి. అయితే కోచ్, కెప్టెన్ జట్టు కూర్పుపై నిర్ణయం తీసుకుంటారు. ముగ్గురు స్పిన్నర్లతో ఆడాలా లేదా ఓ సీమర్‌ను డ్రాప్ చేయాలా అనేది కోచ్, కెప్టెన్ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది' అని రోహిత్ శర్మ వివరించాడు.

టీ20 వరల్డ్‌కప్ 2026 మ్యాచ్‌లను మంచు ప్రభావితం చేసే అవకాశముందని రోహిత్ శర్మ చెప్పాడు. 'వరల్డ్‌కప్ మ్యాచ్‌లపై మంచు ప్రభావం ఉంటుంది. ప్రస్తుత న్యూజిలాండ్ సిరీస్‌ను చూస్తే.. చాలా డ్యూ కనిపిస్తోంది. ఫిబ్రవరి, మార్చిల్లోనూ మంచు ప్రభావం ఎక్కువగా ఉంటోంది. ముంబైలో పెద్దగా చలి లేకున్నా మంచు మాత్రం ఎక్కువగా ఉంటుంది. భారత్‌లోని దాదాపు అన్ని మైదానాల్లో డ్యూ ప్రభావం ఉంటుంది. ఆటగాళ్లకు ఇది ఒక ఛాలెంజ్' అని హిట్‌మ్యాన్ చెప్పుకొచ్చాడు.

# డబ్ల్యూపీఎల్ ప్లే ఆఫ్స్..



డబ్ల్యూపీఎల్-2026 (ఔౌా) సీజన్ ఆసక్తికరంగా సాగుతోంది. లీగ్ దశలో ఇంకా మూడు మ్యాచ్‌లే మిగిలి ఉండగా.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ) మాత్రమే ప్లే ఆఫ్స్ బెర్తును ఖరారు చేసుకుంది. మిగతా రెండు స్థానాల కోసం నాలుగు జట్లు ( 2026 ) పోటీపడుతున్నాయి. లీగ్ దశ ముగిసేసరికి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన జట్టు.. నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. రెండు, మూడు స్థానాల్లో నిలిచిన జట్లు ఎలిమినేటర్ మ్యాచ్ ఆడాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఆర్సీబీ (10), గుజరాత్ జెయింట్స్ (8), ముంబయి ఇండియన్స్ (6), దిల్లీ క్యాపిటల్స్ (6), యూపీ వారియర్స్ (4) పాయింట్లతో ఉన్నాయి. మరి ప్లే ఆఫ్స్ చేరడానికి ఏ జట్టుకు ఎంత మేర అవకాశాలు ఉన్నాయో ఓ లుక్కేద్దాం.

ఇప్పటివరకు ఏడు మ్యాచ్‌ల్లో ఐదు విజయాలు సాధించిన ఆర్సీబీ పాయింట్స్ టేబుల్‌లో ప్రస్తుతం అగ్రస్థానంలో ఉంది. జనవరి 29న యూపీ వారియర్స్‌తో జరగనున్న మ్యాచ్‌లో గెలిస్తే బెంగళూరు ఇతర సమీకరణాలతో సంబంధం లేకుండా ఫైనల్ బెర్తు ఖరారు చేసుకుంటుంది.

ప్రస్తుతం ప్లే ఆఫ్స్ రేసులో ఉన్న జట్లలో గుజరాత్ జెయింట్స్‌కు మాత్రమే పాయింట్ల పట్టికలో టాప్‌లో నిలిచే ఛాన్స్ ఉంది. అలా జరగాలంటే ముందుగా యూపీ చేతిలో ఆర్సీబీ భారీ తేడాతో ఓడిపోవాలి. అప్పుడు గుజరాత్ తమ చివరి మ్యాచ్‌లో ముంబయిపై భారీ తేడాతో విజయం సాధించాలి.

డిఫెండింగ్ ఛాంపియన్ అయిన ముంబయి ఇండియన్స్ ఇప్పటివరకు ఏడు మ్యాచ్‌ల్లో 3 విజయాలు, 4 ఓటములతో మూడో స్థానంలో ఉంది. జనవరి 30న గుజరాత్‌తో జరిగే మ్యాచ్‌లో ముంబయి గెలిస్తే ఇతర సమీకరణాలతో సంబంధం లేకుండా ఎలిమినేటర్ మ్యాచ్‌కు బెర్తును దక్కించుకుంటుంది.

ముంబయి తమ చివరి మ్యాచ్‌లో ఓడినా ఆ జట్టు ప్లే ఆఫ్స్ చేరేందుకు అవకాశం ఉంది. అది జరగాలంటే యూపీ వారియర్స్‌ను ఆర్సీబీ.. దిల్లీని యూపీ ఓడించాల్సి ఉంటుంది.

ఆదివారం యూపీపై దిల్లీ నెగ్గితే నేరుగా ప్లే ఆఫ్స్ చేరుతుంది. ఈ మ్యాచ్‌లో ఓడినా దిల్లీకి ఛాన్స్ ఉంది. అలా జరగాలంటే గురువారం యూపీని ఆర్సీబీ ఓడించి.. ముంబయిపై గుజరాత్ భారీ తేడాతో గెలవాలి. అప్పుడు దిల్లీ, యూపీ, ముంబయి ఆరేసి పాయింట్లతో ఉంటాయి. మెరుగైన నెట్‌రన్‌రేట్ ఉన్న జట్టు ముందంజ వేస్తుంది. నాలుగు పాయింట్లతో ఉన్న యూపీ.. గురువారం ఆర్సీబీ చేతిలో ఓడినా ప్లే ఆఫ్స్‌కు వెళ్లేందుకు అవకాశాలున్నాయి. అది జరగాలంటే శుక్రవారం ముంబయిని గుజరాత్ ఓడించాలి. అంతేకాకుండా యూపీ తమ చివరి మ్యాచ్‌లో దిల్లీపై భారీ విజయం సాధించాలి.

## సంజు పాదాల్లో కదలికే లేదు!



సంజుశాంసన్‌కు ఏమైందో ఏమో కానీ.. న్యూజిలాండ్ టీ20 సిరీస్‌లో అతడు వరుసగా నాలుగు మ్యాచుల్లోనూ విఫలమయ్యాడు. బుధవారం విశాఖపట్నం వేదికగా జరిగిన నాలుగో టీ20లోనూ అతడు బ్యాట్‌తో పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. కేవలం 24 పరుగులు మాత్రమే చేసి శాంట్నర్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. అయితే అతడు ఔటైన తీరు విమర్శలకు దారితీస్తోంది. ఆ సమయంలో అతడి పాదాల్లో ఏ మాత్రం కదలిక లేదు. బ్యాక్‌ఫుట్‌లో.. జీరో ఫుట్‌వర్క్‌తో ఆ షాట్‌ను పేలవంగా ఆడాడు. సూటిగా వచ్చిన బంతి.. వికెట్లను నేరుగా తాకింది. దీంతో సంజుశాంసన్ పెవిలియన్ బాట పట్టాల్సి వచ్చింది.

సంజూ ఔటైన విధానంపై టీమ్ఇండియా మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ స్పందించాడు. 'నేను మొదట గమనించింది ఏంటంటే.. సంజుశాంసన్ ఆడిన షాట్‌లో అసలు ఫుట్‌వర్కే లేదు. బంతి అనూహ్యంగా టర్న్ కూడా కాలేదు. అతడు వికెట్ల ముందు నిల్చొని రూమ్ చేసుకొని ఆఫ్‌సైడ్ షాట్ ఆడాలని చూశాడు. అతడి పాదాల్లో అప్పుడు అసలు కదలికే లేదు. ఉన్నచోట ఉండే షాట్ కొట్టాలనుకున్నాడు. లెగ్‌స్టంప్ అవతల.. మూడు స్టంప్‌లూ.. బౌలర్‌కు కనిపించేలా నిలబడ్డాడు. అలాంటి సమయాల్లో బ్యాట్ బంతిని మిస్ అయితే.. బాల్ నేరుగా వెళ్లి వికెట్లనే గిరాటేస్తుంది. సంజు శాంసన్ విషయంలో ఇలా రెండోసారి జరిగింది' అని సునీల్ గావస్కర్ విశ్లేషించాడు. మరికొన్ని రోజుల్లోనే టీ20 వరల్డ్‌కప్ ప్రారంభం కానున్న నేపథ్యంలో సంజు బ్యాటింగ్ వైఫల్యాలు టీమ్ఇండియాను ఇబ్బంది పెడుతున్నాయి. ఒకవేళ తిలక్ వర్మ తిరిగి జట్టులోకి వస్తే.. సంజుశాంసన్ స్థానానికి ప్రమాదం వాటిల్లే అవకాశముంది. దేశవాళీల్లో వీరవిహారం చేసి జాతీయజట్టులోకి వచ్చిన ఇషాన్ కిషన్ సంజుశాంసన్‌కు గట్టి పోటీ ఇస్తున్నాడు. సంజూ ఈ సిరీస్‌లో ఇప్పటివరకు వరుసగా 10, 6, 0, 24 పరుగులు మాత్రమే చేశాడు. నాలుగు మ్యాచుల్లో కలిపి కనీసం 50 రన్స్ కూడా పూర్తి చేసుకోలేకపోయాడు.

# టీ20 మ్యాచ్‌లో ఫస్ట్ బాల్ కే ఔటైన 5 మంది భారత బ్యాట్స్‌మెన్స్



భారత్ న్యూజిలాండ్ మధ్యన 5 టీ20ల సిరీస్ జరుగుతున్న విషయం తెలిసందే. ఈ సిరీస్ లో వరుసగా మూడు మ్యాచ్ లను గెలిచిన టీమిండియా సిరీస్ ను కైవసం చేసుకుంది. నాలుగో టీ20లో భారత్ పరాజయంపాలైంది. కాగా న్యూజిలాండ్‌తో జరిగిన నాల్గవ టీ20లో తొలి బంతికే టీమిండియా స్టార్ ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ ఖాతా తెరవకుండానే ఔటయ్యాడు. ఇదే సిరీస్‌లో సంజు సామ్సన్ విషయంలో కూడా ఇలాంటి సంఘటనే జరిగింది. క్రికెట్ చరిత్రలో, మ్యాచ్‌లో తొలి బంతికే ఔటైన భారతీయ బ్యాట్స్‌మెన్‌లు ఐదుగురు మాత్రమే ఉన్నారు.

**కేఎల్ రాహుల్ జింబాబ్వే -- 2016**

2016లో హరారేలో జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో కేఎల్ రాహుల్‌కు ఇదే జరిగింది. తన టీ20 అరంగేట్రంలోనే తొలి బంతికే ఔటయ్యాడు. తొలి బంతికే వికెట్ కోల్పోయి టీ20 ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన భారత్ ఇదే తొలిసారి.

**పృథ్వీ షా శ్రీలంక -- 2021**

అదేవిధంగా, 2021లో కొలంబోలో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో పృథ్వీ షా విషయంలో కూడా ఇలాంటి పరిస్థితి ఎదురైంది. వన్డేల్లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత, టీ20ఐ జట్టులో ఇన్నింగ్స్‌ను ప్రారంభించే అవకాశాన్ని పొందాడు. అయితే, శ్రీలంకతో జరిగిన టీ20ఐ సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో, టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్న శ్రీలంక జట్టు తరపున ఆడుతున్న పృథ్వీ షా మొదటి బంతికే ఔటయ్యాడు.

**రోహిత్ శర్మ వెస్టిండీస్ -- 2022**

2022లో బస్సెటెర్రేలో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ శర్మ కూడా ఇలాంటి నిరాశనే ఎదుర్కొన్నాడు. సిరీస్‌లోని మొదటి ు20×లో అతను మ్యాచ్ విన్నింగ్ హాఫ్ సెంచరీ సాధించాడు, కెప్టెన్‌గా ఆశాజనకమైన ఆరంభాన్ని ఇచ్చాడు. అయితే, రెండవ మ్యాచ్‌లో, వెస్టిండీస్ ఫాస్ట్ బౌలర్ ఒబేద్ మెక్‌కాయ్ మొదటి బంతికే రోహిత్ శర్మను అవుట్ చేయడంతో భారత కెప్టెన్ గోల్డెన్ డక్‌గా నిలిచాడు.

**సంజు సామ్సన్‌ా న్యూజిలాండ్‌ా-- 2026**

2026లో గౌహతిలో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో సంజు సామ్సన్‌కు చేదు అనుభవం ఎదురైంది. 154 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, మాట్ హెన్రీ వేసిన బంతిని ఫ్లిక్ చేయడానికి సామ్సన్ ప్రయత్నించాడు,

కానీ బంతి లోపలికి వచ్చి వికెట్ కోల్పోయాడు. ఈ గోల్డెన్ డక్ సిరీస్‌లో అతని వరుసగా మూడవ పరాజయం, గత మ్యాచ్‌లలో 10, 6 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇది అతని అంతర్జాతీయ స్టెబిలిటీపై ప్రశ్నలను లేవనెత్తింది.

**అభిషేక్ శర్మ – న్యూజిలాండ్‌ా**

ఇదే సంవత్సరం (2026) విశాఖపట్నంలో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో అభిషేక్ శర్మ కూడా తొలి బంతికే ఔటయ్యాడు. 216 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ జట్టుకు మంచి ఆరంభం అవసరం.

అయితే, మాట్ హెన్రీ ఖచ్చితమైన బౌలింగ్‌తో అభిషేక్ శర్మ తొలి బంతికే ఔటయ్యాడు.

డెవాన్ కాన్వే డీప్ బ్యాక్‌వర్డ్ పాయింట్ నుండి పరిగెత్తుకుంటూ వచ్చి అద్భుతమైన క్యాచ్ అందుకున్నాడు.

## గుకేశ్ విజయం.. అర్జున్ ఓటమి



విజ్క్ ఆన్ జీ (నెదర్లాండ్స్): టాటా స్టీల్ చెస్ మాస్టర్స్ టోర్నీ టైటిల్ రేసులో భారత గ్రాండ్‌మాస్టర్లు తడబడుతున్నారు. అర్జున్ ఇరిగేశి మరో పరాజయం చవిచూశాడు. అతడు పదో రౌండ్లో విన్సెంట్ కెయ్‌మర్ (జర్మనీ) చేతిలో ఓడిపోయాడు. గత రౌండ్లో ఓడిన ప్రపంచ ఛాంపియన్ గుకేశ్ పదో రౌండ్లో యాగిజ్ ఖాన్ (తుర్కియే)పై విజయం సాధించాడు. గుకేశ్ అయిదు, అర్జున్ నాలుగు పాయింట్లతో కొనసాగుతున్నారు. ప్రజ్ఞానంద.. నీమన్ (అమెరికా)తో గేమ్‌ను డ్రా చేసుకున్నాడు. అతడి ఖాతాలో 4.5 పాయింట్లు ఉన్నాయి. అబ్దుసతారోవ్ (ఉజ్బెకిస్థాన్) 6.5 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

# దసరాకి గ్రాండ్‌గా ఫౌజీ



రెబెల్ స్టార్ ప్రభాస్, క్రియేటివ్ ఫిల్మ్ మేకర్ హను రాఘవపూడి దర్శకత్వంలో చేస్తున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ ఫౌజీ. సక్సెస్ ఫుల్ పాన్-ఇండియా బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో టి-సిరీస్ గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్ సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలై ఫస్ట్ లుక్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. దసరా పండుగ సంద ర్భంగా 'ఫౌజీ' గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. షూటింగ్ పూర్తయ్యే వరకు ఎలాంటి విరామం లేకుండా కంటి న్యూ షెడ్యూల్ కొనసాగనుంది. ఈ సినిమా అత్యంత గ్రాండ్‌గా రూపుది ద్దుకుంటోంది. 'ఫౌజీ' విజువల్ వం డర్‌గా ఉండబోతోంది. ఎమోషన్, గ్రాండ్యూర్‌కి పేరుపొందిన దర్శకుడు హను రాఘవపూడి, ప్రభాస్‌ని ఇంతకు ముందు ఎప్పుడూ చూడని పవర్ ఫుల్ అవతార్‌లో చూపించబో తున్నారు. ప్రభాస్ సరసన హీరో యిన్‌గా ఇమాన్వీ నటిస్తోంది. అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద, భాను చందర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

## 'సీతా పయనం' నుంచి 'పయనమే' అంటూ సాగే రొమాంటిక్ పాట

శ్రీరామ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై మల్టీ టాలెంటెడ్ నటుడు, దర్శకుడు యాక్షన్ కింగ్ అర్జున్ దర్శకత్వంలో రాబోతోన్న కొత్త చిత్రం సీతా పయనం. ఈ మూవీలో యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ హీరోయిన్‌గా తెరకు పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాలో నిరంజన్, సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ ఇతర ముఖ్య పాత్రల్ని పోషించారు. యాక్షన్ కింగ్ అర్జున్ కూడా ఓ ప్రత్యేకమైన పాత్రలో నటించారు. అతని మేనల్లుడు యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా మరో స్పెషల్ కామియో రోల్ పోషించారు. ఈ మూవీని ఫిబ్రవరి 14న రిలీజ్ చేయబోతోన్నారు. ఇక ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటి వరకు వదిలిన కంటెంట్, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక ఈ క్రమంలో 'పయనమే' పాటను చిత్రయూనిట్ రిలీజ్ చేసింది. ఈ పాటను కాసర్ల శ్యాం రచించారు. అనూప్ రూబెన్స్ అందించిన బాణీ ఎంతో క్యాచీగా ఉంది. ఈ మెలోడియస్, రొమాం టిక్ పాటను అనూప్ రూబెన్స్, సత్య ప్రకాష్ కలిసి ఆలపించారు. ఇక ఈ పాటలో అర్జున్, అనూప్ రూబెన్స్ కనిపించి అందరినీ సర్ ప్రైజ్ చేశారు. హీరో, హీరోయిన్ల కెమిస్ట్రీని కూడా ఈ లిరికల్ వీడియోలో చక్కగా చూపించారు. ప్రస్తుతం షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్ని పూర్తి చేశారు. ఈ సినిమాను ఫిబ్రవరి 14న రిలీజ్ చేస్తుండటంతో ప్రమోషనల్ కార్యక్రమాల్ని కూడా వినూత్నంగా చేపట్టారు. తెలుగు, కన్నడ, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో భారీ స్థాయిలో ఈ సినిమా రిలీజ్ కానుంది. ఈ చిత్రానికి జి బాలమురుగన్ సినిమాటోగ్రఫీ అందించారు. సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ రాశారు. చిత్రంలోని స్టంట్ సన్నివేశాలకు కిక్ యాస్ కాళీ కొరియోగ్రఫీ అందించారు.



## శ్రీరామ్ ది మేజ్ ఫస్ట్‌లుక్

ఆడవారి మాటలకు అర్థాలే వేరులే, ఒకరికి ఒకరు వంటి సూపర్‌హిట్ చిత్రాలతో తెలుగులో అందరికి సుపరిచితుడైన కథానాయ కుడు శ్రీరామ్. ఈయన తమిళంలో పలు విజయవంతమైన చిత్రాల్లో హీరోగా నటించిన సంగతి తెలిసిందే. తాజాగా శ్రీరామ్ హీరోగా తెలుగులో తెరకెక్కుతున్న చిత్రం ది మేజ్. ప్రియాంక శర్మ , హృతిక శ్రీనివాసన్ నాయికగా నటి స్తున్న ఈ చిత్రానికి డాక్టర్ రవికిరణ్ గడలే దర్శకుడు. కేఎస్ఆర్ సమర్పణలో ఉదయ్ రెడ్డి క్రియేషన్స్ పతాకంపై ఉదయ్ కె. రెడ్డి పల్వాయి, కె. శ్రీధర్‌రెడ్డి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గురువారం ఈ చిత్రం ఫస్ట్ లుక్‌తో పాటు టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు మేకర్స్. దర్శకుడు డాక్టర్ రవికిరణ్ గడలే చిత్ర విశేషాలను తెలియ జేస్తూ ఈ సినిమా ఒక మానసిక వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి జీవితాన్ని కేంద్రంగా తీసుకొని సాగుతుంది. అతని వాస్తవిక జీవి తం మరియు మానసిక స్థితి అంతగా కలిసి పోయి ఉంటాయి కాబట్టి, అతను ఒక కలల ప్రపం చంలో జీవిస్తు న్నట్టే అనిపిస్తుంది. ఈ సినిమా జ్ఞాపకాలు, గ్రహణ శక్తి, గుర్తింపు వంటి అంశాలను లోతుగా పరిశీ లిస్తూ, "నిజం అంటే ఏమిటి?" అనే ప్రశ్నను ప్రేక్షకుల ముందుంచుతుంది. మర్మమైన ఆ వ్యక్తి ఉనికి చివరి వరకు ఒక ప్రశ్నగానే మిగులు తుంది. అతను కథానాయ కుడి అవచేతన మనస్సుకు ప్రతీ కనా? భయం, అపరాధభావం లేదా గతంలోని గాయాల రూప మా? లేక నిజంగానే అతని జీవి తంతో ముడిపడి ఉన్న ఎవరైనా వ్యక్తినా? ఆ ప్రశ్నకు సమాధానం అతని మానసిక స్థితిని అర్థం చేసు కునేందుకు కీలకంగా మారుతుంది.



# మీర్జాపురం రాణి-కృష్ణవేణి

## పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

అలనాటి మేటినటి, నిర్మాత, కృష్ణవేణి జీవిత చరిత్రను 'మీర్జాపురం రాణి-కృష్ణవేణి' అనే పేరుతో సీనియర్ జర్నలిస్ట్ భగీరథ రాసిన పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో ఆవిష్కరించారు. ఆ తరం నటీమణి, గాయని స్టూడియో అధినేత అయిన కృష్ణవేణి జీవితం ఈ తరం వారికి మార్గదర్శ



కంగా ఉంటుందని, అందుకే ఈ పుస్తకాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా చెప్పారు. మహానటుడు ఎన్. టి. రామారావుని మనదేశం సినిమా ద్వారా తెలుగు సినిమా రంగానికి పరిచయం చేసిన కృష్ణవేణి గారంటే తనకు ఎంతో గౌరవమని చంద్రబాబు తెలిపారు. ఈ పుస్తకావిష్కరణలో కృష్ణవేణి కుమార్తె అనురాధా దేవి, నందమూరి రామకృష్ణ, టీడీపీ సీనియర్ నేత టీడీ జనార్ధన్, నిర్మాతలు డీవీకే రాజు, ఉమామహేశ్వరరావు, పర్వతనేని రాంబాబు, కాకాని బ్రహ్మం, క్రొత్తపల్లి శ్రీధర్ ప్రసాద్, శ్రీమతి ఝాన్సీ రాణి, యువహీరో అభిరామ్, గుమ్మడి గోపాలకృష్ణ పాల్గొన్నారు. తన పుస్తకం సీఎం చంద్రబాబు ఆవిష్కరించడం మర్చిపోలేని అనుభవమని రచయిత భగీరథ సంతోషం వ్యక్తం చేశారు.



## ఎన్‌టీఆర్ వ్యక్తిత్వ, ప్రచార హక్కులకు హైకోర్టు ఆదేశాలు

ప్రముఖ నటుడు నందమూరి తారక రామారావు (ఎన్.టి.ఆర్) వ్యక్తిత్వ, ప్రచార హక్కులను రక్షణ కల్పించేలా ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. వివిధ మాధ్యమాల్లో తన పేరు, ఫోటోలు, గుర్తింపును అనుమతి లేకుండా వాణిజ్య పరమైన ప్రయోజనాల కోసం వాడుతున్నారని ఎన్టీఆర్ కోర్టును ఆశ్రయిస్తూ పిటిషన్ వేశారు. ఈ విషయాన్ని పరిశీలించిన ఢిల్లీ హైకోర్టు ఆయన వ్యక్తిత్వ హక్కులకు రక్షణ కల్పిస్తూ ఆదేశాలను జారీ చేసింది. ఆదేశాల మేరకు ఎన్‌టీఆర్ పేరు గానీ, "ఎన్‌టీఆర్", "జూనియర్ ఎన్‌టీఆర్", "తారక్" లాంటి పేర్లు గానీ, "యంగ్ టైగర్", "మ్యాన్ ఆఫ్ మాసెస్" వంటి పేర్లు గానీ, అలాగే ఆయన ఫోటోలు, ఇమేజ్‌ను అనుమతి లేకుండా వాణిజ్య పరంగా వాడితే చట్ట విరుద్ధమని కోర్టు పేర్కొంది. ఎక్కడైనా ఇలా అనధికారంగా వాడినట్టు తెలిస్తే... చట్టం ప్రకారం వెంటనే తీసేయాలని ఆదేశాలను కోర్టు జారీ చేసింది. నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) ఇండియాలో పెద్ద సెలబ్రిటీ అని స్పష్టం చేసిన కోర్టు. ఎన్నో ఏళ్ల కెరీర్‌తో ఆయన ఈ మంచి పేరు సంపాదించుకున్నారని, ప్రజలకు ఆయన పేరు, ఫోటో, రూపం అంటే వెంటనే ఎన్‌టీఆర్ గుర్తొస్తారని చెప్పింది. అందుకే ఆయన పేరు, ఇమేజ్ మీద హక్కులు ఆయనకే ఉంటాయని కోర్టు అభిప్రాయపడింది. ఇవి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19, 21 కింద రక్షణ పొందుతా యని, అలాగే కాపీ రైట్ చట్టం 1957, ట్రేడ్‌మార్క్ చట్టం 1999 ద్వారా కూడా అమలు చేయవచ్చని స్పష్టం చేసింది.

## 'అసురగణ రుద్ర' నుంచి నీ మాయలో సాంగ్

యంగ్ హీరో నరేష్ అగస్త్య నటిస్తున్న థ్రిల్లర్ 'అసురగణ రుద్ర'. సంగీర్తన విపిన్, ఆర్యన్ రాజేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మురళీ కాట్రాగడ్డ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కమ్ముల ప్రొడక్షన్స్ పతాకంపై మురళి కమ్ముల, వంశీ కాంజుల నిర్మిస్తున్నారు. తాజాగా మేకర్స్ 'నీ మాయలో పడేట్టుగా' అనే సాంగ్‌ను రిలీజ్ చేశారు. శేఖర్ చంద్ర ఈ పాటను ఎంతో సున్నితంగా హృదయాన్ని తాకే బ్యూటీఫుల్ మెలోడీగా కంపోజ్ చేయగా, చైతు సత్సంగి అందించిన లిరిక్స్ పాటకు మరింత ప్రాణం పోశాయి. రమ్య బెహరా, సిద్ధార్థ్ మీనన్ వోకల్స్ మెలోడీని మరో స్థాయికి తీసుకెళ్లాయి. కొత్తగా పెళ్లయిన జంట ప్రేమను సెలబ్రేట్ చేసే ఈ సాంగ్‌లో లీడ్ పెయిర్ మధ్య కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. మొత్తం మీద ఈ పాట మ్యూజిక్ లవర్స్ మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంటోంది. ఈ చిత్రానికి అమర్‌నాథ్ బొమ్మిరెడ్డి డీవోపీ, శ్రీకాంత్ పట్నాయక్ ఆర్ ఎడిటర్, ప్రొడక్షన్ డిజైనర్ రఘు కులకర్ణి.



## శ్రీ చిదంబరం గారు ట్రైలర్ విడుదల

శ్రీమతి. చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీ చక్రాస్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ మీద చింతా వినీష రెడ్డి, చింతా గోపాల కృష్ణా రెడ్డి నిర్మాతలుగా చింతా రాజశేఖర్ రెడ్డి సహ నిర్మాతగా వినయ్ రత్నం తెరకెక్కించిన చిత్రం 'శ్రీ చిదంబరం'. వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ట జంటగా నటించిన ఈ చిత్రం నుంచి ఇటీవల టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌కు వచ్చిన అనూహ్య స్పందన గురించి తెలిసిందే. కాగా ఈ చిత్రంలో ప్రముఖ సంగీత దర్శకుడు ఎమ్ఎమ్ కీరవాణి గారు ఆలపించిన వెళ్లేదారిలో అనే ఓ పాట బ్యూటిఫుల్ పాటను ఇటీవల విడుదల చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రం ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు, ప్రస్తుతం మెగా పవర్‌స్టార్‌తో పెద్ది అనే పాన్ ఇండియా చిత్రాన్ని డెరెక్ట్ చేస్తున్న బచ్చిబాబు సానా విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన చిత్రయూనిట్‌కు శుభాకాంక్షలు అందజేశారు. ఫిబ్రవరి 6న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ట్రైలర్‌ను గమనిస్తే.. శ్రీచిదంబరంగారు ఓ ఫీల్‌గుడ్ ఎమోషనల్ లవ్‌స్టోరీలా అనిపిస్తుంది. ఈ కథలో కమర్షియల్ మేసేజ్‌తో పాటు ఓ బ్యూటిఫుల్ మేసేజ్ కూడా ఉన్నట్లు తెలుస్తుంది. ప్రతి సన్నివేశం ఎంతో నేచురా ల్‌గా ఉంది. తప్పకుండా ఈ సినిమా తెలుగు ప్రేక్షకులకు చక్క ని అనుభూతిని వంచేవిధంగా ఉంది. నిర్మాత మాట్లాడుతూ అంతా కొత్త వాళ్లతో తీసిన బ్యూటిఫుల్ సినిమా ఇది. చాలా మెచ్యూర్డ్ అండ్ ఇన్‌స్పిరేషన్ స్టోరీతో రాబోతున్న సినిమా ఇది. నేటి సమాజానికి ఎంతో అవసరమైన కథ ఇది. చాలా మంది యువత చిన్న చిన్న ప్రాబ్లమ్స్‌కే సూసైడ్ వరకు వెళ్లిపోతు న్నారు. అలాంటి వారందరికి ఎంతో ఇన్‌స్పయిర్ అయ్యే కథ ఇది. మీలో లోపం మీకు బలం అవ్వాలి అనే చెప్పే కథ ఇది. తప్పకుండా ఈ సినిమా అందర్ని అలరిస్తుందనే నమ్మకం ఉంది అన్నారు.





- నిర్మాత సృజన్ యరబోలు

## అందరికీ రిలేట్ అయ్యే కమర్షియల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఓం శాంతి శాంతి శాంతిః

మల్టీ ట్యాలెంటెడ్ తరుణ్ భాస్కర్ లీడ్ రోల్‌లో నటిస్తున్న హిలేరియస్ విలేజ్ కామెడీ ఎంటర్ టైనర్ ఓం శాంతి శాంతి శాంతిః. ఈషా రెబ్బా హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఎ.ఆర్. సజీవ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఎస్ ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ బ్యానర్స్ పై సృజన్ యరబోలు, ఆదిత్య పిట్టీ, వివేక్ కృష్ణని, అనుప్ చంద్రశేఖరన్, సాధిక్ షేక్, నవీన్ సనివరపు ఈ వెంచర్‌ను నిర్మిస్తుండగా, కిషోర్ జాలాది, బాల సౌమిత్రి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. జనవరి 30న వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నిర్మాత సృజన్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ కథతో మీ జర్నీ ఎప్పుడు మొదలైంది?**

నాకు యూఎస్‌లో ఫస్ట్ డే మార్నింగ్ షో సినిమా చూడటం అలవాటు. దాదాపు అన్ని భాషల సినిమాలు చూస్తుంటాను. ఈ సినిమా చూసిన మరుక్షణమే ఇది తెలుగులో బాగా వర్క్ అవుట్ అవుతుందని పించింది. అప్పటికి నేను మలయాళం లో ఒక సినిమా చేస్తున్నాను. ఆ సినిమా హీరో ద్వారా బాసిల్ జోసెఫ్ నెంబర్ తీసుకుని నిర్మాతలతో మాట్లాడాను. వెంటనే రీమేక్ రైట్స్ తీసుకున్నాను.

**మిమ్మల్ని అంతలా ఆకట్టుకున్న ఎలిమెంట్స్ ఏమిటి?**

చిన్నప్పుడు నుంచి ఊర్లో కనిపించిన పాత్రలు అనిపించాయి. అమ్మాయిలపై చేయి చేసుకోవడం చూస్తుంటాం. కానీ వాళ్లు రివర్స్ అయితే పరిస్థితి ఏమిటి అనే పాయింట్ నాకు చాలా నచ్చింది. ఆ సినిమా చూస్తున్నప్పుడు తెలుగు సెన్సిబిలిటీస్‌కి ఎలా మార్చుకోవచ్చు అన్నది ఆలోచించుకున్నాను. ఓటిటిలో తెలుగు డబ్బింగ్ ఉన్నప్పటికీ ఈ సినిమాని ఇంకా చాలా మంది ఆడియన్స్ చూడలేదు. అయితే చూసినవాళ్లు కూడా ఒక కొత్త అనుభూతి ఇవ్వాలి.. దాన్ని ఎలా చేయాలనే ప్రయత్నంతో ఈ సినిమా చేశాం. అది మీరు సినిమా చూస్తున్నప్పుడు అర్థమవుతుంది. కథపరంగా మార్పులు ఉండవు కానీ తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా చాలా మార్పులు చేశాం.

**ఈషా ఎంతవరకు తన పాత్రకు జస్టిఫికేషన్ చేశారు?**

దర్శనతో తనకి పోలికే ఉండదు. చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. తనదైన నటన కనబరిచింది. తన కెరీర్ లో గుర్తిండిపోతుంది.

**తరుణ్ భాస్కర్ ని కేవలం నటుడుగానే అడిగారా?**

నిజానికి తరుణ్‌ని డైరెక్షన్ కూడా అడిగాను. అయితే తను రీమేక్స్ చేయనని చెప్పారు. కేవలం నటుడుగానే కొనసాగుతానని మొదటి నుంచి చాలా క్లియర్‌గా చెప్పారు. తరుణ్ ఇందులో గోదారి యాస కోసం ప్రత్యేకంగా శిక్షణ తీసుకున్నారు. తన యాస అద్భుతంగా కుదిరింది.

**డైరెక్టర్ సజీవ్ గురించి?**

35 చిన్న కథ కాదు చేస్తున్నప్పుడు తను అసిస్టెంట్ డైరెక్టర్. అక్కడ తన వర్క్ చూశాను. నాకు కొత్త దర్శకులతో పని చేయడం ఇష్టం. తనకి ఫోన్ చెప్పిన వెంటనే చేస్తానని చెప్పాడు. తనదైన ఒక తనదైన వెర్షన్ లో ఒక కథ రాశాడు. అది నాకు చాలా నచ్చింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044